తానా పత్రిక

Telugu Association of North America
❖ Volume - 22 ❖ Issue - 7 ❖ April 2014



Special Report on

**TANA
INTERNATIONAL
WOMEN'S DAY**

"Creating Equity For The Future"
Since 1982

We invest in Real Estate.
We take pride in multiplying your assets.
We stand strong on our commitment.
Let us work for you!

My Heartiest Congratulations and Best Wishes to

TANA

in its efforts to serve the social, cultural and educational needs of the Telugu community in North America and across the world!

Chowdary 'Charlie' Yalamanchili
President

CNC INVESTMENTS LTD LLP

4420 FM 1960 West, Suite 224
Houston, TX 77068
(281) 444-1585 Phone
(281) 444-1538 Fax
www.cncinvestments.com
charliey@cncinvestments.com

తానా పత్రిక
Telugu Association of North America
Volume-22 Issue-7
April 2014

*

దేశమును ప్రేమించుమన్నా
మంచి యన్నది పెంచుమన్నా
వొట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టి మేల్ తలపెట్టవోయ్

*

ప్రధాన సంపాదకులు/*Chief Editor*
డా. చౌదరి జంపాల
Dr. Chowdary Jampala
నిర్వాహక సంపాదకులు/*Executive Editor*
నారాయణస్వామి శంకగిరి
Narayanaswamy Sankagiri
సహాయ సంపాదకులు/*Associate Editor*
నవీన్ వాసిరెడ్డి
Naveen Vasireddy (India)

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

Editor's contact information:
Narayanaswamy Sankagiri
1872 Squirrel Valley Drive
Bloomfield Hills MI 48304
Phone: (248) 495 7629
Email: editor@tana.org

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

తానా పత్రిక పాఠకులకు శ్రీ జయనామ సంవత్సర శుభాకాంక్షలు.

ఈ కొత్త సంవత్సరం మొదలవుతున్న శుభ సందర్భంగా ఈ సంచిక అచ్చుపత్రికని మీ ముందుకు తీసుకురావడం మాకు చాలా సంతోషంగా ఉంది.

కాలాన్ని సరళరేఖగా కాక వృత్తాకారంగా ఊహించారు మన ఋషులు. అది నిజమో కాదో నిర్ధారించడం మనవల్ల కాకపోవచ్చు కానీ, ఋతుచక్రం తిరగడం మాత్రం ప్రతి యేడూ మనకి అనుభవానికి వస్తూనే ఉన్నది. మంచు గడ్డకట్టేసి సర్వప్రాణికోటిని స్తంభింపజేసిన శిశిరం అంతమై, వెచ్చని సూర్యకాంతితో, పచ్చని చిగుళ్లతో, వేపపూతతో, మామిడి పిందెలతో, కోకిల రవాలతో వస్తున్న వసంతఋతువు నిరంతరం ఈ సృష్టిలో జరిగే మార్పుకీ, పునరుజ్జీవనానికీ సంకేతం. అలాగే సాంప్రదాయకంగా మనం పంచుకునే ఉగాది పచ్చడి ఆరు రుచులతో నిండిన పరిపూర్ణమైన జీవితానికి సంకేతం. మీ అందరికీ ఈ జయనామ సంవత్సరం దిగ్విజయంగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

తానా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పండుగ మార్చి 8న న్యూజెర్సీలో అద్భుతంగా జరిగింది. మన తెలుగు మహిళామణులతో బాటుగా, తెలుగువారి ప్రతిభాపాటవాలను నలుచెరగులా వ్యాపింపచేస్తున్న కొందరు యువ తేజాలను కూడ అదే వేదిక మీద సత్కరించుకున్నాము. వీరందరికీ పత్రికాముఖంగా జేజేలు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లక్ష్మి దేవినేని, రవి పొట్లూరి, వారి బృందానికి హార్దిక అభినందనలు. ఈ సభ విశేషాలన్నీ, ఫొటోలతో సహా ఈ సంచికలో మీకందిస్తున్నాము. యువతరాన్ని సమితి నిర్వహణలో భాగం చేస్తూ మరిన్ని కార్యక్రమాలు జరగాలని ఆశిస్తున్నాము.

మన మాతృభూమిలో నిరుపేద కుటుంబాలలో క్లెఫ్ట్ లిప్‌తో పుట్టిన బిడ్డలకు ఉచితంగా సర్జరీ జరిపించడానికి తానా ఫౌండేషన్ చాలా కాలంగా కృషిచేస్తున్నది. అతితక్కువ ఖర్చుతో నూటికి నూరుశాతం ఈ ప్రయత్నం సత్ఫలితాలను ఇస్తున్నది. గత సంవత్సరంలో దీనివల్ల బాగుపడిన ఒక చిన్నారి బాలుడి కథను ఈ సంచికలో మీకు అందిస్తున్నాము. తానా నిర్వహిస్తున్న ఈ ముఖ్యమైన సేవా కార్యక్రమంలో మీరు కూడా భాగం పంచుకోవాలని ఆహ్వానిస్తున్నాము.

యువత విభాగంలో కమల కన్నెగంటి టీవీ కార్యక్రమాలతో తనకు ఏర్పడిన అనుబంధాన్ని మీతో పంచుకుంటున్నారు. రాకరాక వస్తున్న వసంతానికి ఉమ యేలూరి పట్టిన భావుకమైన అక్షర నీరాజనం ఈ సంచిక ప్రత్యేకం. ప్రాచీన సాహిత్య విభాగంలో సుందర రామకృష్ణగారు ధూర్జటి కవి రచించిన శ్రీకాళహస్తీశ్వర శతకాన్ని పరిచయం చేస్తున్నారు. భైరవభట్లగారి కవిత, సత్యదేవ్, పూర్ణిమగార్ల కథానికలను ఈ సంచికలో పునర్ముద్రించడానికి అనుమతినిచ్చిన రచయితలకూ, ఆయా పత్రికల సంపాదకులకూ మా ధన్యవాదాలు. మూడు నెలల తరవాత వస్తున్న అచ్చు సంచిక కావడంతో గత సంచికల నుండి కొన్ని ముఖ్యమైన శీర్షికలను కూడా ఈ సంచికలో మళ్ళీ ప్రచురిస్తున్నాము.

ఇటీవల కొందరు తానా సభ్యులతో సంభాషించినప్పుడు తానాపత్రిక అచ్చు సంచిక అందలేదని చెప్పారు. మీకు గానీ, మీకు తెలిసిన ఇతర సభ్యులకు గానీ పత్రిక చేరకపోతే, secretary@tana.org ని సంప్రదించి మీ పోస్టలు ఎడ్రసు, ఈమెయిలు సరిగా ఉన్నవని నిర్ధారించుకోవలసిందిగా ప్రార్థన.

మీ
నారాయణస్వామి
సంపాదకులు

తానా పత్రిక

Cover
Miss America
Nina Davuluri at
TANA Women's Day
Celebrations.
Courtesy
Anand Arts Photo

పాఠకులకు, ప్రకటనకర్తలకు, దాతలకు, రచయితలకు శ్రీ జయనామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు...

సంపాదకీయం		...	3
తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని లేఖ		...	5
TANA Foundation Donation Form		...	6
A Smile So Beautiful		...	7
తానా ఆధ్వర్యంలో ఘనంగా మాతృభాషా దినోత్సవం		...	9
తానా నిర్వహణలో తెలుగు విశ్వవిద్యాలయం కోర్సులు		...	10
Permanency Planning		...	11
Recent Incidents of Service by TANA TEAM Square		...	13
వసంతం	– ఉమా ఏలూరి	...	14
ఉగాది పద్యాలు	– విశ్వనాథ సత్యనారాయణ		
	– దాశరథి కృష్ణమాచార్య	...	15
కథ – నువు నడు – నే వస్తా	– చిలుకూరి సత్యదేవ్	...	16
అక్కినేనితో తానా జ్ఞాపకాలు		...	21
కవిత– ఓ బాటసారి... నిను మరువమోయీ!	– శ్యామసుందర్ కాట్రపాటి	...	23
పెద్దకొడుకు వెళ్లిపోయాడు		...	24
మార్గదర్శికి నివాళి	– జంపాల చౌదరి	...	27
తెలుగువారి సీతమ్మ 'అంజలీదేవి'కి నివాళి		...	28
అత్యంత వైభవంగా... తానా మహిళాదినోత్సవం		...	31
TANA Stars		...	35
TANA Women's Day Sponsors		...	36
అంతర్యామి – బడి–గుడి–ముడి	– ఎర్రాప్రెగడ రామకృష్ణ	...	37
కవిత – స్నేహవాసంతిక	– భైరవభట్ల కామేశ్వరరావు	...	37
తానా గ్లోబల్ సైన్స్ ఫెయిర్ 2014	– రాజేష్ వీరపనేని	...	38
కథ – అనగనగా ఒక రాత్రి	– పూర్ణిమ తమ్మిరెడ్డి	...	40
Telugu Doc in Hollywood - Actress Sarayu Rao		...	43
Seasons of My Life	– *Kamala Kanneganti*	...	46
అమెరికాలో తెలుగు సాహితీసంస్థలు	– శ్రీనివాస్ బసాబత్తిన	...	48
మంచి పుస్తకం నీడన– అమరావతి కథలు సమీక్ష	– జంపాల చౌదరి	...	50
శ్రీ కాళహస్తీశ్వర మహాత్మ్యం	– డా. అక్కిరాజు సుందరరామకృష్ణ	...	52
గోదావరి పరిసరాల్లో	– దాసరి అమరేంద్ర	...	*54*
TANA Matrimonials		...	58
New Life Members		...	60
TANA Donation Form		...	62

President
Mohan Nannapaneni
(508) 612-6676; president@tana.org

Executive Vice President
Dr. V. Chowdary Jampala
(937) 475-7809; evp@tana.org

Secretary
Satish Vemana
(703) 731-8367; secretary@tana.org

Treasurer
Madhu Tata
(678) 755-6227; treasurer@tana.org

Joint Secretary
Subbarao Kolla
(703)728-1573

Joint Treasurer
Anjaiah Chowdary Lavu
(770) 235-2709

Chairperson, Board of Directors
Dr. Naren Kodali
(703) 371-5029

Chairperson, Foundation
Jay Talluri
(631) 523-1999

Immediate Past President
Prasad Thotakura
(817) 300-4747

Regional Representatives
Anil Lingamaneni - Canada
(647) 709-9999

Vijay Gudiseva - Capital
(703) 400-5047

Prasad Kolli - Great Plains
402-201-2276

Ravi Potluri - Mid-Atlantic
(267) 252-2496

Rajani Akurati - Midwest
(630) 674-4633

Rao Yalamanchili - New England
(203) 815-7627

Jogeswararao Peddiboyina - North
(248) 946-1520

Mahidhar Reddy - Northwest
(425) 802-0219

Sekhar Kolla - Rocky Mountains
(480) 252-0210

Goutham Kumar Gurram - Southeast
(404) 916-9899

Dr. Rajesh Adusumilli - Southwest
(732) 406-6980

Bhakta Balla - West
(408) 431-7849

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization, Established in 1977

Our Mission

"To identify and address social, cultural and educational NEEDS of North America Telugu Community in particular and Telugu people in general"

Web: www.tana.org email: info@tana.org

అధ్యక్షుని లేఖ

తెలుగు మిత్రులకు ఉగాది శుభాకాంక్షలు.

న్యూజెర్సీలో జరిగిన మహిళాదినోత్సవ వేడుకలను విజయవంతం చేసిన మహిళలకు, తానా కార్యవర్గ సభ్యులకు, దాతలకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. తల్లి కడుపులో ప్రాణి తొలిశ్వాస తీసుకున్నప్పటి నుండి తుదిశ్వాస విడిచే వరకు ఆ ప్రాణికి ముందూవెనకా చేదోడుగా ఎన్నో రూపాల్లో సేవలు అందిస్తున్న స్త్రీమూర్తికి నీరాజనాలు అర్పించే మహిళా దినోత్సవాన్ని తానా అత్యంత వైభవంగా జరుపుకోవటం పలువురి ప్రశంసలందుకొంది. ఈ సందర్భంగా పలురంగాలలో రాణిస్తున్న, సమాజసేవ చేస్తున్న మన తెలుగు మహిళలను సన్మానించుకోగలిగాము.

ఇదే వేదిక మీద వివిధ రకాల ప్రతిభాపాటవాలతో తెలుగుజాతికి ఖ్యాతి వెలుగు తెస్తున్న నీనా దావులూరి, శుభ వేదుల, శిరీష బండ్ల, స్వప్న కాకాని, కావ్య మన్యపు, రమ్య రమణ, ప్రణమ్య సూరి, ప్రఖ్యాతి సూరి, అరవింద్ మహంకాళిలాంటి మన యువతరాన్ని సన్మానించుకోవటం కూడా తానా కుటుంబానికి ఆనందదాయకం. అందంలో, చదువులో, క్రీడల్లో, రాజకీయాల్లో, విజ్ఞానంలో, మేధస్సులో ఒకటేమిటి-అన్ని రంగాలలో తారాజువ్వల్లా దూసుకుపోతున్న మన తెలుగు చిన్నారులను చూస్తుంటే గర్వంగా వుంది. అందం, తెలివితేటలతో పాటు మన భారతీయ నృత్యంతో కూడా మిస్ అమెరికాగా గెలవచ్చు అని చాటిన మన నీనా, మతిలేని విమర్శలకు కూడా కొండంత సహనంతో హుందాగా సమాధానం చెప్పటం మన తెలుగుజాతి ఔన్నత్యాన్ని మరింత పెంచింది.

అమెరికాలో మన తెలుగు యువతరం కోసం మరిన్ని కార్యక్రమాలను చేయాలని మా కార్యవర్గం నిర్ణయించింది. 2015లో తానా 20వ మహాసభలు జరుగబోతున్న డిట్రాయిట్ ప్రాంతంలో యువజనోత్సవాలు జరపటం ద్వారా మన తెలుగుపిల్లలను ఒకచోట కలపాలనే ఆలోచలో మా కార్యవర్గం ఉంది. త్వరలోనే ఆ వివరాలను మీకు అందిస్తాం.

ఉన్నతవిద్యనో, మంచి ఉద్యోగాన్నో, వ్యాపారాన్నో. భవిష్యత్తునో వెతుక్కుంటూ వచ్చి ఇక్కడ ప్రవాసంలో బ్రతుకుతున్నా అనుదినం మన ఆలోచనలన్నీ మన పురిటిగడ్డపైనే మెదులుతూ ఉంటాయి. అటుపక్క మన మాతృదేశంలో ఇటీవల జరుగుతున్న పరిణామాలు కొందరిలో ఆవేదనని మరికొందరిలో ఆనందాన్ని కలిగిస్తున్నాయి. రాజకీయ రావణకాష్టంలో ఒకవైపు దేశం మరోవైపు సామాన్యుడి బ్రతుకు తగలబడుతుంది.

కనీసం మనం మన పిల్లలకు రంగు, కులం, ప్రాంతం, భాషలో, యాసలో తేడాలు, విభేదాలు తెలియకుండా పెంచుకుంటున్నందుకు తృప్తిగా ఉంది. ఏదేమైనా తానా మాత్రం మన తెలుగువారందరిదీ. ఉత్తర అమెరికాలో తెలుగుభాషా సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని, మన తెలుగువారందరి అవసరాలను అర్ధం చేసుకుని మనవారికి అండగా నిలవాలని ఒక మహోన్నత లక్ష్యంతో స్థాపించబడిన సేవాసంస్థ తానా. నాటి నుండి నేటివరకు ఇకముందు కూడా మనలో ఏ అరమరికలూ లేకుండా తెలుగువారందరికీ, ముఖ్యంగా ఉత్తర అమెరికాలోని తెలుగువారికి అండగా, ఆత్మీయ నేస్తంగా నిరంతర సేవలు అందించటానికి కట్టుబడి ఉంది.

మీ
మోహన్..

TANA FOUNDATION

Division of Telugu Association of North America (TANA)
A not-for profit organisation, Tax ID 36-3060732

We make a living by what we get; we make a life by what we give.

TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________

Address: ______________________________

Email Address: ____________________ Phone: ____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($300 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Telugu On-line Projects: US$__________
- Other (Specify) ____________________: US$__________

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ______________________________

CV Code: ______________

Please mail the completed form to:

TANA Foundation

Manjulatha Kanneganti

TANA Foundation Treasurer

513 Boulder Dr

Southlake, TX 76092

For any questions or comments, please send an email to jaytalluri@gmail.com

A Smile So Beautiful

TANA Foundation sponsors cleft lip surgeries

గ్రహణం మొర్రి అని చెప్పబడే క్లెఫ్ట్ లిప్ శిశువు తల్లిగర్భంలో ఎదుగుతున్న స్థాయిలో ఏర్పడే ఒక ముఖవైకల్యం. తల్లి గర్భంతో ఉన్నప్పుడు గ్రహణాన్ని చూస్తే వచ్చే దుష్ఫలితమని మనవారు భావించేది మూఢనమ్మకం మాత్రమే. ప్రపంచ వ్యాప్తంగా జరిగే జననాలలో 700 మందిలో ఒక శిశువు ఇటువంటి వైకల్యంతో పుడుతున్నారని గణాంకాల ద్వారా తెలుస్తున్నది. ఈ వైకల్యంతో పుట్టిన బిడ్డలు పాలు తాగడం వంటి అతి సహజమైన పనికి కూడ చాలా కష్టపడతారు. అందువల్ల ఎదుగుదల లోపం, పోషణ లోపం, లేదా ఇంకా ప్రమాదకరమైన అనారోగ్యాల పాలపడతారు.

అసలు విషయమేమంటే, ఈ వైకల్యాన్ని ఒక చిన్న ఆపరేషన్‌తో అతి సులభంగా సరి చెయ్యవచ్చు. అందులోనూ చిన్న వయసులో, అంటే నెలల వయసులో, చేస్తే పిల్లలు ఆరోగ్యంగా ఎదగడం మీద ఇది మంచి ప్రభావం చూపిస్తుంది.

ఈ సత్యాన్ని గుర్తించి, తానా ఫౌండేషన్ క్లెఫ్ట్ లిప్ సర్జరీలను ఉద్యమ ప్రాతిపదికమీద నిర్వహించడానికి ముందడుగు వేసింది. ఎందరో దాతల వితరణ బలంతో తానా ఇప్పటికే అనేక సర్జరీలను స్పాన్సర్ చేసింది. గత సంవత్సరంలో జిసిసిఆర్ఐ అనే స్థానిక సంస్థ సహాయంతో పదిమంది శిశువులకు ఈ అత్యవసరమైన సహాయాన్ని అందించగలిగామని మీతో పంచుకోవడం మాకు గర్వకారణం. ఈ పదిమందిలో పండు అనే బాబు కథ బొమ్మల ద్వారా ఇక్కడ అందిస్తున్నాము.

$300 can Bring a Smile Forever to a child's face!
That's all it will cost you to sponsor a cleft lip surgery!
Many of these kids are in rural areas and do not have the financial means. Their parents are worried about the cost.
Our team seeks these families out and convinces them to have this free surgery.
Please use the donation form in this issue or go to www.tana.org/foundation/donate.
Click on Foundation in the Make my donation to box, and write Cleft Lip Surgery in the comments box.

The details of the beneficiary:

Name of the beneficiary: Pandu Padi, Age /Sex: 8 months , male child.
S/o Srinu,# Gangam Palem, Gokavaram Mandalam, East Godavari District, A.P.
Diagnosis: Right complete cleft Treatment Given: Cleft Lip Surgery on 22- June-2013

Before surgery (21.June.2013) After surgery (3.February.2014)

17th February 2014
After surgery, Pandu is healthy and playing as a normal child.

His mother, Aruna expressed her happiness at seeing her only child's face with normal features, without any trace of deformity.
She is happy that the boy now has a chance for healthy development and can lead his life fully, without any bad effects or awkwardness.

The baby's parents, Srinu and Aruna are landless agricultural laborers. They would not have been able to afford this surgery, which has such a positive impact on their child's life, but for the TANA Foundation initiative and the generosity of TANA donors.

Advantage One Tax Partners, Inc. [AO Tax]

Personal Taxes | Business Taxes | Payroll Taxes

Enjoy 9 Value Added Tax Services absolutely FREE

- FREE Advance Tax Planning Services (For Tax Year 2014)
- FREE Tax Return Evaluation Services (For Tax Years 2010, 2011 & 2012)
- FREE Tax Representation Services (For audits/notices)
- FREE ITIN Processing (Form W7 for Spouse/Kids)
- FREE FBAR & FATCA Processing (Mandatory per IRS)
- FREE Local Tax Return Preparation (For City/County)
- FREE Extension Filing (For Federal/State)
- FREE Managed Hosting Services (For any communication by IRS/State)
- FREE Consultation with Tax Expert (EA/CPA/CMA on any other tax matters)

File Your Tax Returns at Best Prices

- Federal Tax Return Filing **(Form 1040/1040NR)** at **$19.95 only**
- Each State Tax Return Filing at **$29.95 only**
- Client Referral Bonus - **$10** for Every Paid Client Referred by You
- No Additional Costs/ Hidden Charges apply – Except for Preparation of Schedule A/C/D/E

703-584-5533 Ext 201-205

clientsupport@aotax.com

Simplified Process - Just 5 Steps to Complete Your Tax Return Filing!

Register at www.aotax.com → Fill Client Tax Organizer & Upload Tax Documents → Review the PDF copy of tax return → Make Payment → Confirm for E-filing or Paper Filing

Advantage One Tax Consulting (AO Tax)
20610 Quarterpath Trace Circle, Sterling, VA 20165
Phone: **703-584-5533 Ext 201-205** | Fax: **703-991-0587**
Email: **clientsupport@aotax.com** | Web: **www.aotax.com** | Gtalk: aotaxhelp

తానా ఆధ్వర్యంలో ఘనంగా మాతృభాషా దినోత్సవం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మిస్సోరిలోని బాల్విన్‌లోని గాంధీ సెంటర్‌లో ఫిబ్రవరి 22వ తేదీన మాతృభాషా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సెయింట్ లూయిస్‌లోని తెలుగు భాషాభిమానుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. తొలిసారిగా గాంధీ సెంటర్‌లో నిర్వహించిన ఈ వేడుకలకు తానా నాయకులతోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. భవిష్యత్ తరాలకు తెలుగు గొప్పదనాన్ని తెలియజేయాలంటే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని తానా కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు డా. జంపాల చౌదరి అన్నారు. అమెరికాలో పుట్టి పెరిగిన చిన్నారులకు మాతృభాషపై మమకారాన్ని పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న ఉద్దేశ్యంతో తానా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిందని చెప్పారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ తెలుగు భాషావేత్త, ఆచార్యులు వెల్చేరు నారాయణరావు హాజరయ్యారు. అమెరికాలో పుట్టిన మన చిన్నారులకు తెలుగును నేర్పించే విధానంలో ప్రస్తుతం ఉన్న పద్ధతి కాకుండా మరో పద్ధతిని అనుసరించినప్పుడే వారు సులభంగా తెలుగును నేర్చుకోగలుగుతారని వెల్చేరు అన్నారు. ఇక్కడే పుట్టి పెరిగిన వారికి తెలుగును రెండో భాషగా నేర్పే విధంగా తగిన విధానాలు, పాఠ్య ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. కెనడాలో భారత సాంస్కృతిక కేంద్ర సంచాలకులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ, తెలుగుభాషను, తెలుగు సంస్కృతిని పరిరక్షించుకోవడంలో విదేశాల్లోని తెలుగువారు చేసే ప్రయత్నాలు అభినందనీయమన్నారు. తెలుగుభాష పరిరక్షణ కోసం వారు ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. తానా కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు జంపాల చౌదరి మాట్లాడుతూ, తెలుగు భాషకు తానా తొలి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. చికాగోలో జరిగిన రెండు తానా సభల సమన్వయకర్త యుగంధర్ యడ్లపాటి మాట్లాడుతూ, అన్ని సభల్లో తెలుగుభాషకు తాము ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. తానా తెలుగు భాషా వ్యాప్తి విభాగం అధ్యక్షుడు శివరాం యార్లగడ్డ మాట్లాడుతూ, ఉత్తర అమెరికా అంతటా తెలుగుభాషకు విస్తృత ప్రచారం కల్పించేందుకు సభ్యులు సలహాలు, సూచనలను అందిస్తే వాటిని పరిశీలించి తమ సంఘం తరపున అవసరమైన చర్యలను చేపడతామన్నారు.

సుధీర్ అట్లూరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని రమ అట్లూరి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గుళ్లపల్లి శ్రీనివాస్ నిర్వహణలో పి. రామ్మోహన్‌రెడ్డి, జి.వి. నాయుడు, మంచికలపూడి శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ', అన్నమాచార్య సంకీర్తనల ఆలాపన అందరినీ ఆహ్లాదపరిచాయి. స్థానిక తెలుగు ప్రముఖులు రాజా సూరపనేని, రాజేంద్రప్రసాద్ దండమూడి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

తానా నిర్వహణలో ఉత్తర అమెరికాలో

తెలుగు విశ్వవిద్యాలయ కోర్సులు

తానా సంస్థ - పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ సహకారంతో 2014 ఉగాది నుండి తెలుగుభాష, గాత్ర సంగీతం, వాద్య సంగీతం, కూచిపూడినృత్యం, భరతనాట్యం, ఆంధ్ర నాట్యాలలో నాల్గు సంవత్సరాల కోర్సులను ప్రారంభిస్తున్నట్లు తానా ఆధ్యక్షుడు మోహన్ నన్నపనేని మరియు తానా మాజీ అధ్యక్షుడు, తానా- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ కోర్సుల కమిటీ ఛైర్మన్ ప్రసాద్ తోటకూర ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అఫిలియేషన్ నియమ నిబంధనల మేరకు మరియు వారు నిర్దేశించిన కోర్సుల ప్రకారం అమెరికాలో వివిధ నగరాలలో వచ్చే ఉగాది నుండి కోర్సులను ప్రారంభిస్తున్నట్లు, మొదటి మూడు సంవత్సరాలు తానా సంస్థ స్వయంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు, నాల్గవ సంవత్సరంలో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయ అధికారులు అమెరికా వచ్చి పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన విద్యార్థులకు విశ్వవిద్యాలయ సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారని తెలిపారు. విదేశాలలో తెలుగుభాష, గాత్రసంగీతం, వాద్యసంగీతం, కూచిపూడినృత్యం, భరతనాట్యం, ఆంధ్రనాట్యం కోర్సులను భోదించడానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అనుమతి యివ్వడం ఇదే తొలిసారి అని, అందుకు విశ్వవిద్యాలయ అధికారులకు కృతజ్ఞతలను తెలియజేసారు.

అమెరికాలోని వివిధ నగరాలలో
తెలుగుభాష, గాత్రసంగీతం, వాద్యసంగీతం,
కూచిపూడినృత్యం, భరతనాట్యం, ఆంధ్రనాట్యాలలో కోర్సులను
బోధించడానికి ఆసక్తి, అర్హత ఉన్న అధ్యాపకులు వెంటనే
తమ అర్హతలతో కూడిన వివరాలను
prasadthotakura@gmailకు పంపండి.
మరిన్ని వివరాలకు ప్రసాద్ తోటకూరను
817-300-4747లో సంప్రదించండి.

BOARD OF DIRECTORS

Dr. Naren Kodali
Chairman
Sagar Malisetty
Treasurer
Dr. Hemaprasad Yadla
Jayaram Komati
Ram Yalamanchili
Brahmaji Valiveti
Mohan Nannapaneni
Dr. Chowdary Jampala
Satish Vemana
Madhu Tata
Prasad Thotakura
Jayasekhar Talluri
Srinivas Gogineni
Manjulatha Kanneganti
Dr. Prasad Nalluri

TANA FOUNDATION

Jayasekhar Talluri
Chairman
Srinivasa Gogineni
Secretary
Manjulata Kanneganti
Treasurer
Dr. Prasad Nalluri
Joint Treasurer
Trustees
Dilip Kuchipudi
Harish Koya
Dr. Ganga Chowdary
Vasudeva Reddy Chinna
Sreenivas Jarugula
Purna Veerapaneni
Niranjan Srungavarapu
Hema C Kanuru
Mohan Nannapaneni
Ex-Officio President

Permanency Planning

In line with the mission of serving the Telugu community in the North America, it is imperative for TANA to exhibit consistency and permanency in both action and perception. The primary indicators of effective existence and commitment to productive long service are strong endowment and perpetual funds and a willingness to invest in physical infrastructure.

In the past few years, the commitment of the TANA leadership has been intensified with strong emphasis on motivating the general population to willfully and proactively support the activities by exhibiting consistent measurable impact oriented service.In addition to the philanthropy and beneficence the surplus of the last two biennial conferences has helped the organization create new endowments or enhance current permanent perpetual reserves. As reported earlier, this BOD, after rigorous brainstorming with the Investment committee, has also resolved to invest in low risk growth funds to enhance the long term return on investment on the reserves.

I believe it is now the right time to look at the second aspect of permanency and facilitate the growth of the Building Fund. Article XII, Section 3 of the bylaws mandates that this fund shall be under the control of the BOD and the income and principal shall be used to build, maintain or pay for any TANA buildings or any space leased by TANA. The intent, however, should not be dampened by short term ad-hoc measures but should be geared towards a permanent, economically viable, self-sustaining and, if possible, revenue generating architecture. In the very near future, we intend to chart a goal-centric 5 year plan of action with milestones and we urge the members, well-wishers and the Telugu community at large to support our vision.

Dr. Naren Kodali
Chairman
TANA Board of Directors

3i Infotech

Innovation • Insight • Integrity

RECENT INCIDENTS OF SERVICE BY TANA TEAM SQUARE

TANA Emergency Assistance Management Team - TEAM Square

Some of the incidents in which TANA TEAM Square Volunteers rendered service during the months of January and February

Ruston, LA: On January 9, 2014, an apartment complex at Ruston, Louisiana, caught fire. It took more than 3 hrs for the fire department to put off the flames. The whole building was severely damaged, but fortunately there was no harm to the lives of tenants. Many Telugu students lost everything except their documents and passports. Affected students contacted TEAM Square for help. TEAM Square volunteers reacted immediately and provided comfort and solace to the students. TEAM Square provided much needed financial help to five affected students.

Denton, TX: Mr. N., a Masters student at University of North Texas, Denton, suffered from ill health for three months and was in ICU for 45 days. Physicians suggested that he should move to India to completely recover. Mr. N. approached TEAM Square for help. TEAM Square volunteers from Dallas were in continuous touch, monitoring his health condition, coordinating with doctors for second opinion and providing him all the support needed for recovery. TEAM Square also helped him financially for his airfare to India.

Charlotte, NC: Mr. S.A., a 33 years old software engineer, passed away on January 11 due to a road accident due to inclement weather. He hails from Guntur. TEAM Square volunteers rushed to the hospital and comforted his family, and coordinated with his employer in sending his mortal remains to India.

Cincinnatti, OH: Ms. J.A., a 25 years old female, passed away on January 14 due to health reasons. She hails from Prakasam District. Family and friends of J.A. contacted TEAM Square for help and we have completed the logistical help and the mortal remains are sent to India.

San Jose, CA: Mr. A., a student passed away on February 5 due to health reasons. He hails from Mahaboobnagar Dist. Friends of Mr. A. contacted TEAM Square for help and we have completed the logistical help and the mortal remains are sent to India.

Bentonville, AK: Mr. E.R., a 41 year old male died after battling in ICU. He hails from East Godavari Dist and is survived by wife and 2 kids. Friends of E.R. contacted TEAM Square for help and we have completed the logistical help and the mortal remains are sent to India.

New Jersey: Sri A.N., 71 years old male, passed away due to heart attack on Feb 20. He is a native of Chennai and was visiting his daughter in NJ. Friends and daughter of A.N. contacted TEAM Square for help and we have completed the logistical help and the mortal remains are sent to Chennai.

Columbus, GA: Mrs. K, 36 years old female, passed away due to health reasons on Feb 25. A family friend cantacted TEAM Square for help and we have coordinated the process and we have completed the logistical help and the mortal remains are sent to India.

To donate generously and be part of helping hand to our beloved Telugu community, please visit "https://www.tana.org/foundation/donate" and select 'TEAM Square' from the list.

To become a volunteer or for all other communication, contact:

TEAM Square Mentor	**Anjaiah Chowdary Lavu** lachowdary@yahoo.com, 770-235-2709
TEAM Square - East	**Suresh Babu Kakarla** (919) 370-0136
TEAM Square - South	**Srikanth Polavarapu** (248) 497-1029
TEAM Square - West	**Ashok Babu Kolla** (614) 218-1496
	Mohan Nannapaneni at president@tana.org, 508-612-6676

వసంతం

ఉమా ఏలూరి

వసంతమంటే ఒక మైమరపు... వసంతమంటే ప్రకృతి దరహాసం... నిన్నటి ఆకాశం ఉన్నట్టుండి రంగు మార్చుకుని బుగ్గల సిగ్గులను ఇంకాస్తగా మెరిపిస్తే తెలుస్తుంది కదా ఇక ఈ బూడిద రంగుల పూతకు రాలుకాలం ఆసన్నమయ్యిందనీ... నీలాల నీలమిక ముంగిట మరింతగా మెరియబోతోందనీ... చిన్నప్పుడు బాసింపట్టు వేసుకుని ముందుకు వెనుకకు ఊగుతూ ఉకారాలు కలుపుతూ, 'ఊ... చైత్ర వైశాఖ మాసము వసంత ఋతువు వూ... చెట్లు చిగురించి పూలు పూయును, ఊ... జ్యేష్ట ఆషాడ మాసములు గ్రీష్మ ఋతువు ఎండలు మెండుగా కాయును ఊ...' అని చదువుతున్నప్పుడు తెలియదుగా... ఇలా... వస్తుందని వసంతం.

ఈ రీతిగా మా పడమటి గూటికని... కురిసిన మంచుగుట్టల మీదుగా, కసిరి కరిచే చలిగాలుల మాటుగా... ఉన్న ట్టుండి ఒక ఉదయం బుజ్జి పిట్టలెన్నో జాగృత వినీలా కాశాన విహంగ రాగాల బారుల కట్టి చెప్పనే చెపుతాయి... చలిగాలుల బడలిన ఊరు తేరుకుని రంగుల శోభలను చిందించే దిశగా నడవాలని చిగురు కంకణం కట్టుకుని తోడుగా చురుక్కుమన్న సూరీడును తెచ్చుకుని చాలా హడావుడి చేయచూస్తుంది. వసంత మొచ్చిందని సూరీడు గుచ్చి చెప్పి, వేపపూతల సుగంధాన్ని కానుకివ్వాలని ఉన్నా ఇవ్వలేననీ... మిగిలిన కూసంత చలిదనంలో గోరువెచ్చని వేడితోడుతో అరమూసిన కళ్ళ మీద నిమిరి, మిగిలిన మేపుల్ ఆకులు నాలిగిటిని కమానులుగా చేసి లేతచిగురాకులతో... శుద్ద రిషభాలతో, వసంత గమకాలు తీయించుతాడు. చుట్టూ నిశ్శబ్దపు తెరలు వేలాడదీసుకొని, కురిసిన మంచు పొరలు కరగకముందే మళ్ళీ మళ్ళీ పొరల మందాన్ని పెంచుకొంటున్న తెల్లటి చల్లటి ప్రపంచంలో... ఎండిన కొమ్మల అంచున మిగిలిన ఒంటరి ఆకుల మానులన్నీ ఒక్కసారి మేన కప్పిన మంచు దుప్పటులను ఫెళ ఫెళమంటూ విసిరేసి కొత్త సోకులతో కరిగి జారుకోవాలని చూస్తున్న నదులతో కొమ్మ సయ్యాటలు మొదలెడతాయి... కొమ్మ కొమ్మకో కోటి రెక్కల తేటి రొదలు, ఆ పైన వెంటాడే తూనీగల సయ్యాటలు మా సొంతమనీ ఎంతగా వసంతశోభను తలచి తలలెగర వేస్తాయి... అబ్బో... నాలుగు కాలాలూ నాలుగు పాదాల అచ్చంగా నడిచే ఈ తూర్పు ఈశాన్య దేశంలో వసంతమంటే ఎంత కత, ఎంతగా చెప్పలేని ఆనందం... వసంతమంటే ఎక్కడెక్కడి కవులకు హృదయపుటలలో దాచుకున్న పదకోశాల నుంచి కవితలు వెల్లువలై ఉరికే ఒక శుభ సమయం. నిజమే కదా... వసంతమంటే ఇష్టం లేనిదెవరికి చెప్పండి.

వసంతమంటే వెంటనే తోడుగా... వేపపూత, మామిడిపిందలు ఆ వెంటనే వచ్చే కసరు మల్లెమొగ్గలూ, చిరుచెమటల ఉసురుసురులూ...

ఇంకా... ఇంకా... కొత్త చెరుకుముక్కలు, కొత్త బెల్లం, కొత్త చింతపండు... వీటన్నిటితో చేసే ఉగాది పచ్చడి, కొత్త పప్పుతో చేసే కరకరలాడే మినపగారెలు, కొబ్బరి పచ్చడి కోసం చిప్పలు ముక్కలుచేస్తూ వేళ్ళు నలక్కొట్టుకుని నూరుకునే పళ్ళు... ఇవన్నీ మనతో తోడుగా తెచ్చుకున్న జ్ఞాపకాలే కదా ఇక్కడ.

ఫ్రిజ్‌లో నిరుడు తెచ్చుకున్న వేపపూత, కొరియన్ వాడి కొట్లో పుల్లగా తగలడిందో లేదో మాయదారి వెధవ రుచి చూడనివ్వడు అని సణుక్కుంటూ తెచ్చుకున్న మామిడికాయ, ఎండి పోయిన నాలుగు మామిడికొమ్మలు, అయితేనేం వసంతం వొస్తుందన్న ఉత్సాహం, ఇక ముంగిట పుయ్యబోతున్న పూలతో రాబోయే పరవశం, మొన్నటి హిమ సమూహాలు బెదిరిస్తేనేమి... రేపటి చిగురు ఆశలు మనసు వేయక మానదు కదా. తూగే మది కొమ్మన పూచిన మధురమైన వూహల వూసుల... మది పూవుగ ఊగక మానగలదా... తెలియని ఆశేదో హృది మధువుగ దాయదా... ఎన్నాళ్ళదో పాట ఒకటి ఈ వసంతాన మది వసంతరాగాల చెలిమి బాసటగా పలకదా... దేశాలు మారినా వసంత స్ఫూర్తి అదేకదా... ఉగాది అనగానే గుండెలో దాచుకున్న ఎన్నో జ్ఞాపకాల సుగంధాలు చిరునవ్వుల సీతాకోకచిలుకలుగా ఇల్లంతా గంతులేస్తుంటే... సాయం చెయ్యనే చెయ్యవు తింటానికి తిమ్మరాజు పనికి మాత్రం పోతురాజువి అని ఇంటాయనను గదమాయిస్తూ, పిల్లలకు గత కీర్తులను పంచాంగ శ్రవణం మారుగా మోత మోగిస్తూ, ఆ పైన గబగబా కొత్త పంచాంగం తీసి అబ్బా ఈ ఆదాయం వ్యయం లెక్క ఎప్పుడూ మారదు అని నిన్నటి అంకెలే ఆశగా చూసి నిరాశగా మూసేస్తూ, ఆశ నిరాశల ఊయల, తీపి చేదుల కలబోతల ఉగాదులెన్నటికి మారవు కదా... ఉగాది ఎక్కడున్నా కొత్త పాతల కలయికే కాదా... నిన్నటి చల్లదనం శాశ్వతం కాదు... ఈనాటికి విచ్చే చిగురులే రేపటి మొగ్గల పులకరింతలవుతాయి...

కాలాలు మారినా ఉగాదుల రుచులు మారినా కొత్త సంవత్సరపు శుభ కామనలను అందరితో పంచుకునే మనసు మార నన్నాళ్లు ఎక్కడ ఉన్నా అందరం కలిసి పంచుకునే షడ్రుచుల అనుభవాల సమ్మేళనమే జీవితం, అందులోని నిత్య నూతన ఉగాది.

గత పద్ధెనిమిదేళ్లుగా బోస్టను నగరప్రాంత నివాసం. సాఫ్ట్‌వేరు నిపుణురాలుగా ఉద్యోగం. తెలుగు సాహిత్యమంటే ప్రేమ. అందులో చలం అంటే మరీ ప్రేమ. కౌముది జాలపత్రికలో ఏడాది పైగా కాలం నిర్వహించారు.

ఉగాది పద్యాలు

వసంతం వచ్చిన వేళ

కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ

పరిచయానుద్రిక్త పరిరంభ సమయాన ప్రియురాలి యెద చెమరించినంత
శీతోదకస్నానజాత సౌఖ్యము పైని ముకుపుటాన జెమర్పు పుట్టినంత
పేరంటమునకేగు పిన్నబాలిక వాలుజడ మల్లెమొగ్గ కన్పడినయంత
వంగిన వేపకొమ్మం గావిచిగురీన పజ్జ యీనెకు బూత పట్టినంత

ఒకదినాన హఠాత్తుగా జికిలి కూహుకుహువు
ప్రొద్దెక్కి దూరపు గోననుండి
సాగి వినవచ్చినంత వసంత మరుగుదెంచె
నను మధురోహ స్ఫురించె లోన

ఉగాది పద్యం

దాశరథి కృష్ణమాచార్య

చిరు వేప కొమ్మపై చేరి తీయని పాట పాడుచున్నది చిల్క పడతి యొకతె
మండి పోయెడి ఎండ మరచిపోవగ ప్రపాశాలలో చిరునవ్వే చాన యొకతె
ఒగరు మావి చిగుళ్ళు తెగ మెక్కి గళమేత్తే గాయని కోకిల కాంత యొకతె
ఎఱ్ఱగా పాలాశ మఱ్ఱు సాచిన చోట చల్లగా నిదురించి మల్లె యొకతె

శిశిర శుష్కా నిలమ్ములు చివికి యున్న
వనములో పూలు పూసెను వల్లి యొకతె
ప్రాతబడి పోయినట్టి సంవత్సరమున
కాలు మోపెను క్రొత్త ఉగాది యొకతె

నువు నడు - నే వస్తా

చిలుకూరి సత్యదేవ్

కథ

"ఏరా, 'నువు నడు - నే వస్తా' సినిమా చూశావా?" అడిగాడు సుబ్బారావ్.

"కొత్త సినిమా అని తెలుసుగానీ నేను చూళ్లేదు. ఏమిటి సంగతి?" విస్తుపోయి నేను ఎదురుప్రశ్న వేశాను.

డా॥ సుబ్బారావ్ తెలుగు సినిమాలు ఎక్కువ చూడడు.

అందుకు కారణం లేకపోలేదు. ముప్ఫై ఏళ్ల క్రితం తను ఈ దేశానికి వచ్చినప్పుడు తెలుగు సినిమాలు ఇక్కడ చూసే అవకాశాలు చాలా తక్కువ. ఒకవేళ ఎవరైనా తెలుగు సినిమా టేపులు తెచ్చినా సుబ్బారావ్ అభిరుచి సరిపడేవి అయితేనే చూసేవాడు. ఇప్పుడైతే, 'ఈ కాలపు చెత్త సినిమాలు నాకు నచ్చవు. వాటిల్లో ఎవరికీ సరిగ్గా తెలుగు పలకడం రాదు, నోరు తెరిస్తే అన్నీ బూతులే,' అంటాడు.

అలాంటి వ్యక్తి ప్రత్యేకంగా ఫోన్ చేసి ఒక కొత్త సినిమా గురించి అడగడం విశేషమే!

"ఆ సినిమా గురించి నీతో మాట్లాడాలి. నీకు ఆ డీవీడి దొరక్కపోతే నేను పంపుతాను. తప్పకుండా చూడు," అని ఎంతో గంభీరంగా చెప్పి ఫోను పెట్టేశాడు.

హైదరాబాద్‌లో జన్మించిన చిలుకూరి సత్యదేవ్ మిషిగన్, సిరక్యూస్, బోస్టన్, షికాగో పట్టణాలలో మజిలీల పిదప హ్యూస్టన్ నగరంలో గత 12 ఏళ్లుగా నివాసం. అడపాదడపా కథలు వ్రాస్తూ వంగూరి ఫౌండేషన్ వారి కథల పోటీలలో రెండుసార్లు బహుమతులు గెల్చుకున్నారు. అమ్మా నాన్నల వద్ద చిన్నప్పుడు కొద్దిగా నేర్చుకున్న తెలుగు చందస్సు సూత్రాల పునాదితో గత నాలుగేళ్లుగా పద్యాలు వ్రాయడంలో కూడా ఆసక్తి, కృషి కనబరుస్తున్నారు.

ఎట్టకేలకు ఆ సినిమా చూడగలిగాను. యథాప్రకారం నాయికల నాభీ దర్శనభాగ్యం కలిగించే పాటలు ఆరు, బాంబు పేలుళ్ల వల్ల గాల్లోకి ఎగిరే టాటా సుమోలు నూరు, వాటి వెనుక ఏదో కథలాంటిది దాగి ఉంది. తెలిసిన కథలా అనిపించింది. నేను ఎక్కడైనా చదివిన నవలను 'స్ఫూర్తి'గా తీసుకుని ఈ సినిమా తీసి ఉంటారు. అందులో నటులు అనదగ్గ వారెవరూ లేరు. సినిమారంగంలోని అగ్రతారలు కొందరు మాత్రం ఉండడం వల్ల సినిమా బాగా ఆడిందనుకుంటా. ఆంధ్రప్రదేశ్‌లో వృషభం, ఎద్దు వంటిదేదో పేరుగల బహుమతి కూడా ఇచ్చారట.

ఇంతకూ మావాడు ఈ సినిమా నన్నెందుకు చూడమన్నాడో నాకు అర్థం కాలేదు. ఫోన్ చేసి అడుగుదామనుకున్నా, గానీ వెంటనే కుదరలేదు.

★ ★ ★

తరువాత నెలరోజులు సెలవు పెట్టి హైదరాబాదు వెళ్లాను. బల్కంపేటలోని ఎల్లమ్మ గుడి నుండి యాదగిరిగుట్ట వరకు చేసిన తీర్థయాత్రలా, ఊళ్లో బంధుమిత్రుల సందర్శనాల హడావిడి వల్ల సుబ్బారావ్ గురించి, ఆ సినిమా గురించి పూర్తిగా మర్చిపోయాను.

ఒకరోజు మధ్యాహ్నం హైదరాబాదులోని మా ఇంటి తలుపు తట్టిన చప్పుడు. తలుపవతల కొరియర్ మనిషి. నాకు ఉత్తరం తెచ్చి సంతకం కావాలంటూ నుంచున్నాడు. ఇక్కడ నాకు కొరియర్ పంపేవారు ఎవరా అని ఆలోచిస్తూ ఉత్తరం తెరిచి చూసి అదిరిపోయాను.

నన్ను కోర్టుకు రమ్మంటూ ఉత్తర్వు (సమన్స్) అది. సుబ్బారావ్ 'నువు నడు - నే వస్తా' సినీ నిర్మాతపై వేసిన దావాలో సాక్ష్యం చెప్పమంటూ వచ్చిన న్యాయస్థాన ఆహ్వానపత్రిక అన్నమాట!

బుద్ధవిగ్రహంలా నుంచుని ప్రశ్నార్థకంగా పెట్టిన నా మొహాన్ని చూసి మా ఆవిడ గాభరాపడింది. ఆమె చేతికి ఉత్తరమిచ్చి సుబ్బారావ్ ఇంటికి గబగబా డయల్ చేశాను. అతను పనిమీద భారతదేశం వచ్చాడని అతని భార్య చెప్పింది. హైదరాబాదులో అతని సెల్ నెంబరు తీసుకుని పిలిచాను.

సుబ్బారావ్ రెణ్ణెల్ల క్రితం నా వద్ద ఆ సినిమా ప్రసక్తి ఎందుకు తెచ్చాడో కొంత అర్థమైనా, నాకూ ఆ కేసుకూ సంబంధం ఏమిటో తెలియలేదు. వాణ్ణి అప్పుడే మరింత గుచ్చి అడగవలసింది.

"నాకు తెలుసు, నువ్వు ఫోన్ చేస్తావని. కోర్టుకు రమ్మని పిలుపు వచ్చిందా?" ఫోన్ తీస్తూనే అడిగాడు.

"అవును. ఏమిటి ఈ కేసూ, కమామీషూ? అసలు నువ్విక్కడికి ఎప్పుడు వచ్చావు?"

"నిన్ననే. ఈ కేసు విషయమై వచ్చాను. అదిసరే, నేను చెప్పినట్టు ఆ సినిమా చూశావా?"

"చూశాను. అయితే దానికీ నాకొచ్చిన ఈ ఉత్తరానికీ లంకె కుదరడం లేదు. అసలు నువ్వు ఆ నిర్మాత మీద దావా ఎందుకు వేసినట్టు?" అడిగాను నేను.

"వాళ్లు నా కథను కొట్టేసి సినిమా తీసార్రా. కనీసం నాకు ధన్యవాదాలు చెబుతూ టైటిల్సులో నా పేరైనా వెయ్యకుండా," అని వాపోయాడు.

మరింత ఆశ్చర్యం. "అది నీ కథా? అయినా నేను నీ తరఫు సాక్షిననడం ఏమిటి? నాకేంటి సంబం..." అంటున్న నాకు బుర్రలో ఎక్కడో ఒకమూల తళుక్కున మెరుపు మెరిసినట్లయింది.

సగంలో ఆగిన నా వాక్యాన్ని పూర్తిచేస్తూ, "సంబంధం ఏమిటో తెలిసిందా? నువ్వు చెయ్యవలసిందల్లా ఒక్కటే- వాయిదా రోజున వచ్చి ఆ సినిమా కథ గురించి నీకు తెలిసింది న్యాయస్థానంలో చెప్పాలి," అని అర్థించాడు.

నేను గతాన్ని నెమరు వేసుకున్నాను.

మూడేళ్ల క్రితం తను వ్రాసిన ఆంగ్ల కథలు కొన్ని ఒక ఫైలులో పెట్టి నా అభిప్రాయాలు చెప్పమని ఇచ్చాడు సుబ్బారావ్. దాదాపు నలభైదాకా కథలున్నాయి అందులో. నాకు కొంత సాహిత్యపిచ్చి వుందనీ, అడపాదడపా ఇంట్లో పనులు కూడా మానుకుని సాహితీసభలంటూ తిరుగుతుంటాననీ వాడికి తెలుసు. ప్రతి వారం ఒకటో రెండో కథలు చదివి వాటి మీద నా విమర్శలు, సవరణలు వాడికి పంపసాగాను.

కొన్నాళ్లకు నేను ఆఫీసు పనిమీద ఫిలడెల్ఫియాకు బయల్దేరుతూ అతని కథల ఫైలును కూడా తీసుకుని వెళ్లాను. సామాన్యంగా ఇలాంటి ప్రయాణాల్లో నా ప్రక్కన కూర్చున్న వ్యక్తులతో కబుర్లు చెబుతుంటాను. ముఖ్యంగా ఎవరైనా దేశవాళీ, అందులోనూ తెలుగు మొహాలు కన్పిస్తే. ఆరోజున కూడా ఎవరో తెలుగతను తగిలినట్టు గుర్తు.

ఫిలడెల్ఫియాలో దిగినాక లాప్‌టాప్ సంచిలో చూసుకుంటే కథల ఫైలు కనబడలేదు. బహుశ విమానంలో వదిలేసి ఉంటాను. ఏర్‌లైన్ వాళ్ల ఆఫీసుకు ఫోను చేసి అడిగాను. ఫలానా విమానంలో నా ఫైలొకటి పోయింది, దొరికితే చెప్పమని. లాభం లేకపోయింది.

ఆ దుర్వార్త వెంటనే సుబ్బారావ్‌కి చెప్పగా, "ఫరవాలేదులే, అన్నీ నా కంప్యూటర్‌లో వున్నాయి. బొత్తిగా వీలు చిక్కక ఈమధ్య కథలు వ్రాయడం మానేశాను కూడా," అన్నాడు.

'హమ్మయ్య,' అనుకొని నేనా విషయాన్ని వదిలేశాను.

ఇప్పుడు కోర్టు కాగితాలు చూసి నాకు అర్థమయిన విషయం ఇది- సుబ్బారావ్ కథల్లో ఒకటి 'నువు నడు - నే వస్తా' సినిమా తీశారన్నమాట. అందువల్లనే కామోసు సినిమా చూసినప్పుడు తెలిసిన కథావస్తువులా అనిపించింది.

"సరే, తప్పకుండా కోర్టుకు వస్తాను," అని హామీ ఇచ్చాను.

"అయితే వాళ్ల నుండి డబ్బులు లాగుదామనా ఈ దావా?"

అమెరికా వెళ్లినాక మంచి వైద్యుడిగా పేరు, ప్రఖ్యాతులూ, డబ్బూ సంపాదించిన సుబ్బారావుకు ఈ కేసులో వచ్చే నాలుగురాళ్లూ సముద్రంలో కాకిరెట్టే అని నా నమ్మకం.

"అదేమీ లేదు. కేవలం వాళ్లు నా కథను దొంగిలించారనే నా బాధ. ఇంటలెక్చువల్ ప్రాపర్టీ చౌర్యం క్షమించరానిది బ్రదర్. ఊరికే వదలదల్చుకోలేదు," అన్నాడు కసిగా.

ఎవరి పిచ్చి వారికానందం! మధ్యలో నేను మాత్రం ఇరుక్కుపోయాను.

"ఇంకో రెండు వారాల్లో నేను తిరిగి హ్యూస్టన్ వెళ్లిపోతున్నాను. ఈ కేసు కోసం ఇక్కడ ఉండిపోవడం కుదరదు," అని హెచ్చరించాను.

"భయం లేదులే, చిన్న కోర్టులో విచారణ. అదే రోజు తీర్పు కూడా చెప్పేస్తారు," అని ధీమాగా చెప్పాడు.

★ ★ ★

అనుకున్న తేదీకి సికింద్రాబాదులోని న్యాయస్థానానికి వెళ్లాను. సాక్షీకానికి వెళ్తున్నాను కాబట్టి పెద్దగా తయారవలసింది లేదు- సత్యం పలకడానికి నోట్లో నాలుక తప్ప ఇంకేమీ అక్కర్లేదు కదా!

"ఆ సినీ నిర్మాత నా కథను చేజిక్కించుకుని, సినిమా తీసి ఎంతో డబ్బు, కీర్తి సంపాదించాడు. పోతే, అది నా కథ కాబట్టి ఆ విషయాన్ని ఒప్పుకుంటూ బహిరంగ ప్రకటన చెయ్యాలి. ఇకపై ఈ సినిమా టైటిల్సులో మూలకథ నాదని చూపిస్తూ సవరణ చెయ్యాలి," ఇది వాజ్యం వేసిన సుబ్బారావ్ న్యాయం చేయమంటూ కోర్టుకెక్కి జడ్జిగారి ముందు వెళ్లగక్కిన బాధ, విజ్ఞప్తి.

"మీ కథ ఎక్కడైనా ప్రచురించబడిందా?" అవతలి వైపు న్యాయవాది ప్రశ్న.

"లేదు," సుబ్బారావ్ సమాధానం.

"మరి అది మీరు రాసిన కథేననడానికి సాక్ష్యం ఏమిటి?"

"నా లాప్‌టాప్‌లో ఈ కథ ఉంది."

"అది మీరు సినిమా చూసి వ్రాసి ఉండవచ్చు కదా?"

"లాప్‌టాపులో కథ యొక్క సృష్టి తేదీ కూడా రికార్డయి ఉంది. చూపమంటారా?"

"కంప్యూటర్లో ఫైళ్ల క్రియేషన్ డేట్ ఎవరైనా మార్చవచ్చునేమో కదా?"

ఇలా సాగింది విచారణ. అది సుబ్బారావ్ వ్రాసిన కథేనని రుజువు చెయ్యడం కష్టమౌతున్నది.

★ ★ ★

ప్రతివాది తరపు నుండి కొంతమంది సాక్షులను ప్రవేశపెట్టారు.

వారిలో సినిమాకు కథ వ్రాశానని చెబుతున్న వ్యక్తిని ప్రశ్నలడుగుతున్నారు.

చూడ్డానికి యువకుడిలా ఉన్నాడు. అమెరికాలోనే పెన్సిల్వేనియాలో అతని నివాసమట. అంటే ఈ కేసు కోసం ప్రత్యేకంగా వచ్చి ఉంటాడు. అతన్ని ఎక్కడో చూసినట్టుందిగానీ జ్ఞాపకం రావడంలేదు.

తాను ఆ సినిమా నిర్మాతకు బామ్మర్దిననీ, తనకు తట్టిన ఆ కథాంశాన్ని క్లుప్తంగా ఆయనకు చెప్పగా అది నచ్చి పూర్తి కథను వ్రాసి ఇమ్మన్నాడనీ, ఇలా చెప్పుకొచ్చాడతను.

నేను ఆలోచిస్తూనే ఉన్నాను, ఇతగాడిని ఎక్కడ కలిశానా అని.

ప్లీడర్లు అడిగే ప్రశ్నలకు సమాధానం చెబుతున్న అతను కొద్దిసేపటికి తల తిప్పి నా వైపు చూసి గతుక్కుమన్నాడు. ముఖంలో గాభరా కనబర్చాడు. తాను చెబుతున్న మాటల్లో తడబడ్డాడు. సాక్షిగా వచ్చినవాడు ముద్దాయిలా మొహం పెట్టి దొంగచూపులు చూడసాగాడు.

అతను అలా నా కళ్లలోకి చూసిన మరుక్షణమే నా చిన్ని మెదడులో మరోసారి దీపం వెలిగింది. గుర్తొచ్చేసింది అతన్ని ఎక్కడ చూశానో.

నేను అప్పుడెప్పుడో ఫిలడెల్ఫియా వెళ్లినప్పుడు నా ప్రక్కసీటులో కూర్చున్నది ఈ ప్రబుద్ధుడే! నేను చదువుతున్న సుబ్బారావ్ కథల ఫైలూ, అందులో నేను రాసుకుంటున్న వ్యాఖ్యలూ చూసి అతనే నన్ను పలకరించాడు. ప్రక్కనున్న బ్లాండు కురుల పదహారణాల అమెరికా వనితను భార్యగా పరిచయం చేశాడు. ఫలానా ప్రఖ్యాత తెలుగు సినిమా నిర్మాత తనకు చుట్టమని గొప్పగా చెప్పాడు. ఆ పేరు నాకు తెలియదని చెబితే జాలిగా చూశాడు కూడా.

అయితే, నేను నా ఫైలును విమానంలో వదిలెయ్యగా వీడు దాన్ని తీసుకుని, చదివి, నాకు తిరిగి అప్పజెప్పకపోగా తన స్వంతానికి వాడుకున్నాడన్నమాట! ఔరా, ప్రయాణ-మిత్రద్రోహి!

★ ★ ★

నన్ను సాక్ష్యం చెప్పమని పిలవడంతో మళ్లీ వాస్తవంలోకి వచ్చాను.

'పూర్తి నిజమే చెబుతాను, నిజం తప్ప ఇంకేమీ చెప్పను,' వగైరా ప్రమాణాలు చెయ్యమన్నారు.

సుబ్బారావ్ నాకిచ్చిన ఫైలు గురించీ, అది విమానంలో పోగొట్టుకున్న వైనాన్ని వివరించాను. ఆ నిర్మాత చుట్టాన్ని కలిసిన విషయం కూడా చెప్పి, ఫైలు అతనికి దొరికి ఉండవచ్చునని అన్నాను.

"అతన్ని కలిసినట్టు సాక్ష్యం ఉందా?" అని వాళ్ల న్యాయవాది అడిగాడు.



ఆలోచించి, "ఆరోజున ఎక్కిన విమానం తాలూకు టికెట్టు యొక్క నకలు నా లాప్‌టాప్‌లో ఉంది. ఇప్పుడే చూపగలను. అతని ప్రయాణ వివరాలు కూడా అతని వద్ద ఉండవచ్చు. లేదా ఏర్‌లైన్ వద్ద నుండి కోర్టువారి ఆదేశం మేరకు సంపాదించవచ్చు," అని చెప్పాను.

"అతన్ని విమానంలో కలిసితివిబో, మీరిద్దరూ ప్రక్క సీట్లలో కూర్చున్నారని ఏమి నమ్మకం?"

"బోర్డింగు పాసులో సీటు నెంబర్ల ద్వారా, అతని వద్ద అది లేకపోతే ఏర్‌లైన్ నుండి ఆ వివరాలు కూడా సేకరించవచ్చు,"

నా సమాధానం.

"అతని ప్రక్కనే కూర్చుంటివిబో, ఆ విమానంలో నీ వద్ద కథల ఫైలున్నట్టూ, దాన్ని నువ్వు పారేసుకున్నట్టూ దాఖలాలేమైనా ఉన్నాయా?"

"విమానం దిగిన రోజే ఏర్‌లైన్ వారి ఆఫీసులో ఫైలు పోయినట్టు చెప్పాను. వాళ్లు తమ కంప్యూటర్లో ఎక్కించుకున్నారు.

"ఆ ఫైలును విమానంలో వదిలితివిబో, దాన్ని సదరు రచయితగారే తీసుకున్నారని ఎలా చెప్పగలవు?"

ఈ ప్రశ్నకు మాత్రం నా వద్ద సమాధానం లేదు. ఫైలు దొరికితేగానీ సమస్య తేలేట్టు లేదు. దాన్ని ఈపాటికి అతను ఎక్కడో దాచేసే ఉంటాడు. లేక నాశనం చేసి ఉంటాడు.

అంతలో కోర్టు బంట్రోతు జడ్జిగారి వద్దకు వచ్చి చెవిలో ఏది చెప్పి ఒక ఫోను ఇచ్చాడు. ఇంటి నుండి వాళ్లావిడే అయి ఉంటుంది. మాట్లాడినాక మొహం ఆముదం తాగినట్టు పెట్టి భోజనాల తరువాత విచారణ కొనసాగిద్దామని చెప్పేసి విసురుగా లేచారాయన.

★ ★ ★

సుబ్బారావు, నేనూ కోర్టుకు సమీపంలోనే ఉన్న బృందావన్ హోటలు కెళ్లాము. లోపల అడుగు పెడుతూనే పైన చెప్పిన 'రచయిత'గారు ఎవరితోనో కలిసి ఒక టేబిలు వద్ద భోజనం చేస్తూ కనిపించారు. నేనతన్ని సమీపించి పరిచయం చేసుకుని, "హలో ఎలా ఉన్నారు. గుర్తుపట్టారా?" అని అడిగాను.

అతను బెంబేలు పడిపోయి ఏమనాలో తెలియని పరిస్థితిలో, "కేసు నడుస్తోంది, నేను మీతో మాట్లాడ్డం సబబు కాదని మా లాయరుగారు చెప్పారు," అని నసిగాడు.

అప్పుడతని కెదురుగా కూర్చున్నావిడ, "ఎవరు హనీ ఇతను. ఆ సుబ్బారావ్ తరపు సాక్షి కదా? మీతో ప్రయాణం చేశానని అబద్ధపు సాక్ష్యం చెప్పి ఇరుక్కుపోయినట్టున్నాడు," అన్నది.

అమెరికాలో మొగుడుపెళ్లాలు సంబోధించుకున్నట్టు అతన్ని 'హనీ' అని పిలవడం విని, నేనావిడ వంక తిరిగి ఆ ముఖారవిందాన్ని చూసి తెల్లబోయాను. మునుపు విమానంలో చూసిన బ్లాండు సుందరి కాదీమె, తెలుగుదనం ఉట్టిపడే భారతనారి!

వెంటనే, 'ఏమిటోయ్ సంగతి? ఈవిడెవరు, విమానంలో ఆవిడెవరు?' అన్నట్టు కనుబొమలెగరేసి అతనివేపు చూశాను.

నా చూపులోని అంతరార్థం గ్రహించినట్లున్నాడు. "నేనీయనతో మాట్లాడాలి డార్లింగ్, నువ్వు బిల్లు కట్టేసి కోర్టుకు రా," అని ఆమెకు చెప్పి, నన్ను ప్రక్కకు రమ్మంటూ భోజనం పూర్తి చెయ్యకుండానే లేచాడు.

తన కళ్ల ముందు ఏమి జరుగుతున్నదో అర్థం కాని సుబ్బారావ్‌కు నేను కన్నుగొట్టి, "మిత్రమా, ఒక్కడివే భోంచేసి కోర్టుకు నువ్ నడు. ఇతనితో మాట్లాడినాక నే వస్తా," అని చెప్పి మన కుహనా రచయితగారితో హోటలు బయటకు వెళ్లాను.

ఇద్దరు పెళ్లాల ముద్దుల భర్తగా వెలుగుతున్న తన విషయం బయటపెట్టి తనను ముంచెయ్యద్దనీ, జైలుపాలవుతాననీ, ఈ కేసులో ఏమి కావాలంటే అది చేస్తాననీ బ్రతిమిలాడుతూ దాదాపు కాళ్ల మీద పడినంత పనిచేశాడా 'రచయిత.'

★ ★ ★

ఆ మధ్యాహ్నం కోర్టులో విచారణ పది నిమిషాల్లో ముగిసింది. భోజన విరామంలో సుబ్బారావూ, నిర్మాతా ఒప్పందానికి వచ్చినందువల్ల సుబ్బారావ్ తన ఆరోపణను వెనక్కు తీసుకున్నాడు. జడ్జిగారు ఆ ఒప్పందం ప్రకారం నడుచుకొమ్మని వారిద్దరికీ చెప్పి కేసును మూసేశారు.

మూడ్రోజుల తర్వాత హైదరాబాదులో ఒక తెలుగు దినపత్రికలోని పదమూడవ పేజీలో ఒక మూల అతి చిన్న అక్షరాలతో, 'నువు నడు - నే వస్తా' సినిమాకు కథామూలం సుబ్బారావ్‌గారిదని ఆ చిత్ర నిర్మాతగారి 'బహిరంగ ప్రకటన' వచ్చింది. ఆ వార్తను ఎంతమంది చదివారో తెలియదుగానీ నిర్మాత మాత్రం సుబ్బారావ్ మళ్ల తన మీద కేసు పెట్టకుండా చేసుకున్నాడు.

ఆరునెలల తరువాత అలనాటి ఫైలు- చోరుడి గురించి 'ఫిలడెల్ఫియాలో ఫలానా భారతీయుడిపై ద్వికళత్ర నేరం (బిగమీ లేక బైగమీ) మోపబడింది. అతను ఊచలు లెక్కబెట్టాల్సి వచ్చేట్టుందని,' మా ఊళ్లోని పటేల్ బ్రదర్స్ అనే కిరాణాకొట్టులో దేశీయ వారపత్రికలో చదివాను. అతని రహస్యం నేను బయటపెట్టినా పెట్టకపోయినా ఎంతకాలం దాగుతుంది?

మరో మూడు నెలలకు ఫోన్ చేసి, "ఏరా 'సారంగంలో మృదంగం' సినిమా చూశావా?" అని అడిగాడు మా సుబ్బారావ్.

"రాంగ్ నంబర్," అని ఫోను పెట్టేశాను.

కౌముది డాట్‌నెట్ సౌజన్యంతో

అక్కినేని వెళ్లిపోయారు! ఒక శకం ముగిసింది...

ఎవరెస్ట్ అలాగే ఉంది.
ఏఎన్నార్ కూడా అంతేననుకున్నాం!
నయాగరా అలాగే ఉంది.
ఆ నటనార్ఝురీ అంతేననుకున్నాం!
చుక్కలన్నీ అలాగే ఉన్నాయి.
చక్కనయ్యా... అంతేననుకున్నాం!
వటవృక్షాలు అలాగే ఉన్నాయి.
నటసామ్రాట్ కూడా అంతేననుకున్నాం!
అనుకున్నాం.
ఇప్పటికీ అలాగే అనుకుంటున్నాం.
ఎప్పటికీ అనుకుంటూనే ఉంటాం!
తెలుగుతెరపై చెరగని సంతకం చేసి,
'ఇక లేరు' అనే మాటను చెరిపేసి
జనవరి 22 తెల్లవారుఝామున
2 గంటలకు నిశ్శబ్దంగా నిష్క్రమించారు అక్కినేని.
ఆయనకిదే తానాపత్రిక అక్షర నివాళి...

అక్కినేనితో
తానా
జ్ఞాపకాలు

అక్కినేని దివంగతులైనారన్న వార్త విని సంస్థ మొత్తంగా తానా సంతాపభరితమైనదంటే అతిశయోక్తి కాదు. తానా తొలిరోజుల నుండీ ఈ సంస్థకి నాగేశ్వరరావుగారితో అనుబంధం ఉన్నది. తానా సభలకి ఆహ్వానించినప్పడల్లా అక్కినేని కాదనకుండా, స్వంత ఖర్చుల మీదనే హాజరవుతూ వచ్చారు. తొలితరం తానా నాయకులు పలువురు ఆయనకి ఆప్తమిత్రులైనారు. అలా పెనవేసుకున్న అనుబంధం ఈ తరంలో కూడా కొనసాగింది. 2012 లో జీవన సాఫల్య పురస్కారం ఇచ్చి తానా ఆయన్ని సత్కరించుకుంది. నాగేశ్వర్రావుగారితో తమ అనుబంధాన్ని పలువురు తానా ప్రముఖులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

భారత ప్రభుత్వ సాంస్కృతిక రాయబారిగా 1964లో ఆయన అమెరికా పర్యటించినప్పుడు, మొదటిసారిగా ఏఎన్నార్‌ని కలిశానని తానా తొలి అధ్యక్షులలో ఒకరైన తుమ్మల మాధవరావు గారు గుర్తు చేసుకున్నారు. అలా మొదలైన పరిచయం స్నేహంగా పరిణమించింది.

1974లో నాగేశ్వర్రావుకి గుండె ఆపరేషను అవసరమైనప్పుడు, ఒహాయోలోని క్లీవ్‌లాండ్ క్లినిక్‌లో అది ఏర్పాటయింది. తదుపరి తానా అధ్యక్షులుగా చేసిన కాకరాల చంద్రశేఖర్‌గారు క్లీవ్‌లాండ్ నగరంలో ఒక అపార్టుమెంటు అద్దెకి సమకూర్చి స్థానికంగా అవసరమైన సహాయాలెన్నో చేశారు. ఆపరేషన్నించి కొంత కోలుకున్న తరవాత మిషిగన్ వచ్చి, మాధవరావుగారింట్లో కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకున్నారు అక్కినేని.

1975లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించిన సందర్భంగా పలువురు ప్రవాసాంధ్రులను సన్మానించారు. ఆ సందర్భంలో కెనడా దేశాన్నించి వెలివోలు బసవయ్యగారు సభలకి హాజరై నాగేశ్వర్రావు చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు. అటుపైన, ఏఎన్నార్ అమెరికా పర్యటన సందర్భాల్లో కెనడాలో టొరాంటో నగరానికి వెళ్ళినప్పుడల్లా బసవయ్యగారింట్లోనే మకాం వేస్తుండేవారు. ఆ విధంగా వారి మైత్రి కూడా వృద్ధి చెందింది.

1977లో తానా సంస్థగా ఏర్పడ్డంలో మాధవరావుగారు, బసవయ్యగారు ముఖ్య భూమికలు పోషించారు. వారి స్నేహాన్ని పురస్కరించుకుని అక్కినేని 1979లో డెట్రాయిట్లో జరిగిన తానా మహాసభలకి అతిథిగా హాజరయ్యారు. అప్పటినించీ ఆయన కనీసం రెండేళ్ళకోసారైనా అమెరికా వస్తూనే ఉన్నారు, తానా సభలలో అడపాదడపా పాల్గొంటూనే వచ్చారు. నాగేశ్వర్రావుగారికి అమెరికా పర్యటనకి రావడం హాయిగా ఉండేదని మాధవరావుగారు అన్నారు. ఇంట్లో ఉన్నంతసేపూ ఏవో పనులు, ఫోన్‌కాల్స్. సినిమాలలో బిజీగా ఉన్నన్నాళ్ళూ ఆ సంబంధమైన పనులు. ఆ ఉధృతం తగ్గినా కూడా ఎవరో ఒకరు వచ్చి కలవడం, సభలకి పిలవడం. అంచేత, అమెరికా వచ్చినప్పుడు అటువంటి అలజడి ఏమీలేక ప్రశాంతంగా

ఉంటుందనీ, తనకి ఇష్టమైన పుస్తకాలు చదువుకోవచ్చనీ, ఆత్మీయులైన మిత్రులతో మనసారా మాట్లాడుకోవచ్చనీ ఆయన భావించేవారు. ఆయన ఎంత పెద్ద స్టారయినా, పరస్పర సంభాషణలో చాలా హాయిగా మనసిచ్చి మాట్లాడేవారని బసవయ్యగారు చెప్పారు. సభల్లో ఉపన్యాసా లివ్వడం ఆయనకి అలవాటైనదే అయినా, ఇద్దరు ముగ్గురు దగ్గరి మిత్రులతో వ్యక్తిగతంగా సంభాషించడమే ఆయనకు ప్రియమైన కాలక్షేపం. అలాగని ఎవరితోనూ వాదనకి దిగేవారు కాదెప్పుడూ. తన అభిప్రాయాలు సూటిగా చెబుతూనే, తనతో విభేదించినా, పరుల అభిప్రాయాల్ని గౌరవించేవారని బసవయ్యగారు గుర్తు చేసుకున్నారు.

1997లో లాస్ ఏంజిల్స్ సభలలో ముఖ్యఅతిథిగా అక్కినేని పాల్గొన్న సమయంలో తోటకూర ప్రసాద్‌గారు ఆయన్ని ముఖాముఖి తొలిసారి కలిశారు. డాలస్ నగరంలో TANTEX వారి ఉత్సవాలకి రమ్మని ఆహ్వానించగా అక్కినేని అంగీకరించి డాలస్ వెళ్ళారు. అప్పటినించీ తాను భారత్ వెళ్ళినప్పుడల్లా నాగేశ్వర్రావుగారిని తప్పకుండా కలుస్తూ వచ్చానని చెప్పారు. 2011లో ప్రసాద్‌గారు తానా అధ్యక్షునిగా పదవి చేపట్టిన తరువాత, తానా సంస్థకి నాగేశ్వర్రావుగారితో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని పురస్కరించుకుని, ఆయనకి ఘనసన్మానం చెయ్యాలని సంకల్పించారు. ఆ ప్రణాళిక 2012 సంవత్సరానికి రూపుదిద్దుకున్నది. అక్కినేని 89వ పుట్టినరోజు సందర్భంగా, అమెరికాలో ఆరు నగరాలలో సభలు జరిపి మొత్తం 89 మంది తెలుగు మహామహులను అక్కినేని చేతి మీదుగా సత్కరించారు. చివరిగా డాలస్ నగరంలో మేరియాట్ హోటల్లో అక్కినేని పుట్టినరోజు వేడుక జరిపి ఆ వేదికపై ఆయనకి జీవనసాఫల్య పురస్కారాన్ని అందజేశారు. ఆ సందర్భంగానే అక్కినేని ముఖంతో ముద్రాంకితమైన 89 నాణేలను విడుదల చేశారు. దేశ విదేశాల్లో ఎన్నో రకాల అవార్డులూ, సత్కారాలూ అందుకున్నా, డాలస్‌లో తానావారు జరిపిన సత్కారం వినూత్నంగానూ, విలక్షణంగానూ ఉన్నదని నాగేశ్వర్రావుగారు ప్రశంసించినట్టు ప్రసాద్‌గారు గుర్తు చేసుకున్నారు.

ఏఎన్నార్ మరణవార్త తెలిసిన వెంటనే, ప్రస్తుత తానా అధ్యక్షులు మోహన్ నన్నపనేని అక్కినేని కుటుంబానికీ, అభిమానుల బృందానికీ తానా సంస్థ తరపున సంతాప సందేశం పంపించారు. నాగేశ్వర్రావుగారు ఒక సినీ తార మాత్రమే కాదు, మంచి మనిషి, మంచి స్నేహితుడు, మంచి కుటుంబీకుడు అని మిత్రులు గుర్తు చేసుకున్నారు.

ఓ బాటసారీ...
నిను మరువమోయీ...

శ్యామసుందర్ కొట్రపాటి, *Sylvania, Ohio, USA*

ఆరడుగుల అందగాడు కాదు, అమెరికా చదువులు లేవు
చెప్పులు లేని కాళ్ళు తిరిగాయీ గుడివాడ వీధుల లోగిళ్ళు
రామాపురం నుంచి సాగిన ప్రయాణం – చేరింది హస్తినాపురం
'పద్మా 'లన్ని కోరి వచ్చి, చేసాయి నిన్ను నటనకు కలికితురాయి
ముక్కు సూటిగా మాటలాడే తత్వం,
నిండిన మానవీయతే నీ సొంతం
నిష్కర్షగా, నిక్కచ్చిగ మాట్లాడటమే నీకు తెలిసిన నిజం
అందుకే నీది మడతలు లేని మనసు, ముడతలు లేని సొగసు
నీ నటనా విశ్వరూపం, తెలుగు కళామతల్లి నుదుటి తిలకం
తెలుగుతెరకు నీవు అందించిన చిత్ర కళాఖండాలు
ఆంధ్ర ప్రేక్షకులు కలకాలం దాచుకునే తీపిగుర్తులు
నీవు లేక అయ్యింది, తెలుగు చిత్రసీమ, కళ్ళు లేని కబోది
ప్రేమలోని మాధుర్యం చూపిన రాజు, తెలుస్తుంది చూస్తే బాలరాజు
'కలిమిలేమికి, కావడి కుండలకు' ధైర్యం నేర్పిన బాసు,
ఆంధ్రుల కిచ్చిన మందే 'దేవదాసు'
'చేతిలో చెయ్యేసి చెప్పిన పిల్లడు'
మన తెలుగువాళ్ళ 'దసరాబుల్లోడు'
'టాటా వీడుకోలు గుడ్ బై ఇంక సెలవు' అంటూ వెళ్ళాడు
మన 'బుద్ధిమంతుడు'
ప్రపంచానికి నాస్తికుడు, కాని వేదాంత సారంలో అగస్త్యుడు
మనోనిబ్బరం, క్రమశిక్షణలలో, మేరు నగదీరుడు
చలనచిత్ర వినీలాకశములో, ధ్రువతారవయ్యావు అక్కినేని!!!
ఓ!!!!! బహుదూరపు బాటసారి!!!
రోదిస్తున్నాయి తెలుగు 'మూగ మనసులు'
మరవదొాయి నిన్ను, ఎన్నటికి మా వెన్నెల గోదారి!!!

పెద్దకొడుకు వెళ్లిపోయాడు!

నువ్వు వెళ్లావు... ఈలోకం ఏడ్చింది!
మర్చిపోవడానికి నువ్వు నిన్నొచ్చిన సినిమా కాదు..
మొన్న చూసిన సంగతి కాదు..!
చిన్న జ్ఞాపకం అసలే కాదు- తెలుగోడి జీవితం.
ఈ నిజం కంటికి తెలీడం లేదు..
కన్నీటి కెరటాలన్నీ నీ అన్వేషణకు బయల్దేరాయి
గుండెలకు అర్థం కావడం లేదు..
లయతప్పి నీ పేరే స్మరిస్తున్నాయి.
అప్పుడు దేవదాస్ ఏడిపించింది కాసేపే
ఈ విషాదం మాత్రం మాకు జీవితాంతం!
నీ కోసం ఏడ్చీ ఏడ్చీ ఎన్ని గుండెలు అలసిపోతున్నాయో
నీ కోసం ఇన్ని హృదయాలు తపిస్తుంటే
నీ పేరే మంత్రంలా జపిస్తుంటే
మాటైనా చెప్పకుండా మాయమైపోయావా!
అయినా...
చితిమంటల చీకటిలోనూ
నీ వెలుగుని చూస్తున్నాం!
ఇంతటి విషాదంలోనూ
నీ విజయాన్ని కీర్తిస్తున్నాం!
ఎందుకంటే నువ్వంటే ఎవరో కాదు... మేమే!!

నా గుండె కొట్టుకొంటుందో, ఆగిపోయిందో తెలియడంలేదు నాకు.

అయినా ఇంకా నీ గురించి ఆలోచిస్తున్నానేంటి? నీ పేరే తలచుకొంటున్నానేంటి?

నీ తల్లిని కదా, ఆ శక్తి నాకుందిలే.

'అక్కినేని అమర్ రహే... అక్కినేని అమర్ రహే...'

బాధతో వణుకుతున్న గళాలు వినిపిస్తున్నాయ్. ఆ మాట చెవిన పడినప్పుడల్లా ఉలిక్కిపడుతున్నా. 'నా బిడ్డడేడీ...' అంటూ నిన్ను గుండెల్లో దాచుకోవాలనుకొంటున్నా. కానీ ఏమీ చేయలేకపోతున్నా.

నీ గురించి ఎవరెవరో మాట్లాడుతున్నారు. నీ గొప్పదనం దేశమంతా కీర్తిస్తోంది. నాకూ పెదవి విప్పాలని ఉంది కన్నా...! కానీ కంటి ముందు మునుపెన్నడూ లేనంత చీకటేంటి? గుండెల్లో ఇంత బరువేంటి? నా ముందు ఈ కన్నీటి సంద్రమేంటి?

కడుపు కోతంటే ఇంత కటువుగా ఉంటుందా?

'ఎన్టీఆర్ ఏఎన్నార్ చిత్రసీమకు రెండు కళ్లు' అని అందరూ చెప్తుంటే ఎంత పొంగిపోయేదాన్నో.

ఒకడు నా మనసైతే.. రెండోవాడు నా ఆత్మ అని గర్వంగా చెప్పుకొనేదాన్ని. ఇప్పుడు ఆ గర్వమేది? నా ఆత్మ ఎక్కడికి వెళ్లిపోయింది?

అప్పుడు చిన్నోడు ఇద్దరినీ వదిలేసి అర్థాంతరంగా వెళ్లిపోయాడు. సగం చీకటిలో నువ్వున్నావన్న ధైర్యంతో బతుకుతుంటే ఇప్పుడు నువ్వు... ఇలా!

పెద్దకొడుకన్నమాటేగానీ మనం అలా ఏనాడైనా ఉన్నామా? నా వయసు 84... అందులో నీవే 74... అయినా సరే, నిన్ను పొగిడితే నా దిష్టే తగులుతుందని ఎన్ని మెచ్చుకోళ్లు మనస్సులో దాచుకొన్నానో.

నీ నటన... నీ నాట్యం...

నీ పలుకు... నీ గెలుపు...

కళ్ల నిండా చూసుకొని పొంగిపోవడం... మనసు నిండా నింపుకొని మురిసిపోవడం తప్ప. ఏనాడైనా నీ ముందు బయటపడ్డానా? ఇప్పుడైనా చెప్పుకోకపోతే ఏనాటికీ చెప్పలేనేమో...?

'ధర్మపత్ని'లో నిన్ను తొలిసారి చూసినప్పుడు కంటికి ఏమాత్రం ఆనలేదు. 'ఇందుగలడందులేడన్న సందేహంబు వలదు...' అని పద్యం పాడావంతే. తరవాత నువ్వెక్కడా అంటూ నీ జాడ వెదికా. కొన్నాళ్లు కనిపించలేదు. మళ్లీ ఓ మెరుపు... 'సీతారామ జననం'లో రాముడిలా. అప్పుడు మాత్రం గుండెల్లో నీ రూపం ముద్రించేసుకొన్నా. నువ్వొచ్చి పోయే మేఘం కాదని, నిశ్చలంగా నిర్మలంగా ఉండే ఆకాశమని ఆరోజే అర్థమైపోయింది. నిజం చెబుదునూ... నా కంటి దీపంలా కనిపించావ్. 'బాలరాజు'గా ముస్తాబై 'చాలురా వగలు' అంటూ యుగళ గీతాలు ఆలపిస్తున్నప్పుడు నా మనసుకి ఇంకాస్త దగ్గరయ్యావు. మళ్లీ 'కీలుగుర్రం' ఎక్కి 'ఎంత దయామయివే...' అంటూ పాడుకొంటున్నప్పుడు నీ వేషం, నీ నడక చూసి భలే ముచ్చటేసింది. జానపదం నీ పాదాక్రాంతమవుతుంది అని అప్పుడే అనుకొన్నా.

'దేవదాస్' పాత్ర కోసం నీ పేరు వినిపించినప్పుడు, 'విప్రనారాయణ'గా నీ రూపం కనిపించినప్పుడూ ఎన్ని సందేహాలో తెలుసా...?

అంత క్లిష్టమైన పాత్రల్లో చిట్టికన్న నెగ్గుకొస్తాడో లేడో అని ఎంత కంగారుపడిపోయేదాన్నో. కానీ నా భయాలన్నీ పటాపంచలు చేసేవాడివి.

పీక్కుపోయిన మొహం - లోతైన కళ్లు - చేతిలో మద్యం సీసా...

నమ్మవుగానీ... నిజంగా తాగావేమో అని ఎంత కంగారుపడిపోయేదాన్నో.

'ఖళ్ ఖళ్' అని దగ్గుతుంటే నా గుండెలు అదిరిపోయేవి. నీకేమైపో

యిందో అని హైరానా!

అదంతా ఒట్టి నటనే అని నాకే తెలియకుండా చేశావ్. నీ నటన లోతు, ఎత్తు, బరువు కొలవడానికి వీటికంటే పెద్ద సాధనాలున్నాయా.? 'ఇద్దరు మిత్రులు'లో ఇద్దరిలా ఒక్కడివే ఎలా మాయ చేశావ్. అంతా ఓ కలలా అనిపిస్తోంది. ఆనాటి నటన... ఈతరానికీ పాఠమే కదా...? 'నవరాత్రి'లో తొమ్మిది రూపాల్లో కనిపించినప్పుడు ఏ పాత్రలో నీ విజృంభణ బాగుందో తేల్చుకోవడానికి నేనే తిప్పలు పడ్డాను.

చిన్నోడు పౌరాణికం, నువ్వు సాంఘికం...

చెరో రాజ్యం పంచుకొని ఏలుతున్న చక్రవర్తుల్లా అనిపించారు. అందరి కళ్లూ మీమీదే. ఏనోట విన్నా మీ పేర్లే. సావిత్రి, జమున, వాణిశ్రీ, మంజుల... ఎవరి పక్కనైనా భలే బాగుండేవాడివి. ప్రేమకథలూ, నవలా చిత్రాలు, చారిత్రక గాథలూ ఎన్ని రూపాల్లో నిన్ను చూసుకొనే భాగ్యం దక్కిందో. నీకు సూటు భలే సూటైపోయేది. పంచె కడితే ఇంకెన్ని వన్నెలో. దసరాబుల్లోడు, ప్రేమనగర్ ఇదంతా ఓ స్టైల్. కాలేజీ కుర్రాళ్లంతా నిన్ను అనుకరిస్తుంటే ఎన్నిసార్లు మనసులోనే మెటికలు విరుచుకొన్నానో...? డాన్సులంటే ఇలా ఉంటాయి, ఇలా ఉండాలీ అని నాకే నేర్పావ్ చూడూ. అప్పుడు నాకంటికి హిమాలయంలా కనిపించావు.

అవార్డులన్నీ నీ పాదాక్రాంతమవుతున్నప్పుడు, బిరుదులు నీ పేరు ముందు చేరి పులకించిపోతున్నప్పుడు 'ఇవన్నీ ప్రేక్షకుల చప్పట్ల కన్నా గొప్పవి కావు..' అని నువ్వు అనగలిగావుగానీ- నేను మాత్రం కన్నతల్లిగా ఎంత సంబరపడిపోయానో నీకేం తెలుసు. కొడుకు, ప్రియుడు, భర్త, తాతయ్య, భక్తుడు, వేదాంతి... నేను వూహించుకోవాలంతే. ఇట్టే ఆ రూపంలోకి వెళ్లిపోయేవాడివి. ఇంత శక్తి నీకెలా వచ్చిందో నాకిప్పటికీ అర్థంకాదు.

నా గుండె నువ్వైపోయినప్పుడు... నీ గుండె నీ మాట వినలేదు.

ఆ క్షణం నాకేం తోచలేదు కన్నా.. అమెరికా వెళ్లావన్నమాటేగానీ మనసంతా కంగారే. ఆఖరికి దాన్నీ జయించావ్.

మొన్న క్యాన్సర్ అన్నప్పుడు నా వూపిరి ఆగినంత పనైంది. 'నాకేం కాదు.. అభిమానుల ఆశీస్సులే ఆయుష్షు పోస్తుంద'న్నావ్. వందేళ్ల పండుగ చేసుకొంటానని మాటిచ్చావ్.

ఆ మాటలు విని, నీ తెగింపు చూసి నాక్కూడా ధైర్యం వచ్చింది. నాకిప్పుడు తెలిసింది. నాకు ధైర్యం ఇవ్వడానికే నువ్వలా మాట్లాడావేమో అని. నిజంగా ఆశీస్సులకు అంత బలముంటే... నిన్ను తీసుకెళ్లే ధైర్యం ఆ భగవంతుడికైనా ఉండేదా? ఈ వయసులో ఈ కడుపుకోత తప్పేది కదరా.

కానీ ఒక్కటి మాత్రం బలంగా అనిపిస్తుంది. ఆగిపోయిన నా గుండెకు లయగా మారడానికి, కాంతిలేని నా చూపుకి జీవం పోయడానికి మళ్లీ ఎక్కడోచోట పుడతావ్. ఎందుకంటే నీ ఆశ.. శ్వాస అచ్చంగా నేనే అని నాకు తెలుసు. నీ ఆత్మ, నీ మనసూ అన్నీ నాకే అనీ తెలుసు. అందుకే నీ రాకకోసం... మరో నీ జన్మకోసం ఇలానే నాలోని కళని బతికించుకొంటూ, కన్నీళ్లను దిగమింగుకొంటూ, రాబోయే తరంలో నిన్ను వెతుక్కొంటూ బతికేస్తుంటా. త్వరగా పుట్టేయరా కన్నా...

- తెలుగు సినిమా తల్లి

సితార సౌజన్యంతో

అక్కినేని జీవిత విశేషాలు

- కృష్ణాజిల్లా వెంకటరాఘవాపురంలో 1924 సెప్టెంబర్ 20న జన్మించారు.
- తల్లిదండ్రులు వెంకటరత్నం-పున్నమ్మ.
- భార్య: స్వర్గీయ అన్నపూర్ణ
- సంతానం: సత్యవతి, నాగసుశీల, సరోజ, వెంకట్, నాగార్జున
- నాలుగో తరగతితోనే చదువుకు స్వస్తి.
- రాఘవాపురం పాఠశాల వార్షికోత్సవంలో చంద్రమతిగా ఆడవేషం.
- తొలినాళ్లలో ఎక్సెల్షియర్ నాటక సంస్థలో పని చేశారు.
- ఘంటసాల బలరామయ్య ద్వారా వెండితెరకు పరిచయం.
- 1944 మే 8న సినీనటుడిగా మద్రాసులో అక్కినేని ప్రస్థానం ప్రారంభం
- 'తల్లిప్రేమ' చిత్రంలో కుర్రాడిగా తొలివేషం.
- 17 ఏళ్ల వయస్సులోనే 'ధర్మపత్ని' చిత్రంతో తెరంగేట్రం.
- 'కీలుగుర్రం' బాలరాజు చిత్రాలతో జానపద కథానాయకుడిగా, మాస్ హీరోగా తన ముద్ర.
- సంసారం అక్కినేని నటించిన మొదటి సాంఘిక చిత్రం.
- తొలినాళ్లలో తన చిత్రాలకు తానే పాటలు పాడుకునేవారు.
- అక్కినేని సినీ జీవితాన్ని మలుపు తిప్పిన చిత్రం 'దేవదాసు'
- అక్కినేని, ఎన్టీఆర్ కలిసి నటించిన తొలి చిత్రం 'పల్లెటూరి పిల్ల'.
- సంసారం, మిస్సమ్మ, తెనాలి రామకృష్ణ చిత్రాల్లో కూడా ఎన్టీఆర్‌తో కలిసి నటించారు.
- మిసమ్మ, చక్రపాణి, ప్రేమించిచూడు చిత్రాల్లో హాస్యప్రధాన పాత్రల్లో మెప్పించారు.
- సుడిగుండాలు సినిమాకు మొదటి ఫిల్మ్‌ఫేర్ అవార్డు
- తమిళంలోకి అనువదించిన తొలి తెలుగు చిత్రం అక్కినేని 'కీలుగుర్రం'.
- ఓర్ ఇరువు, అన్బుమగళ్, అతిశయపెణ్, దైవమేతునై, ఎంగళ్ సెల్వి, పెణ్‌మనం మొదలైనవి అక్కినేని నటించిన తమిళ చిత్రాలు.
- 1957-నటసామ్రాట్
- 1968- పద్మశ్రీ
- 1977- కళాప్రపూర్ణ
- 1989- రఘుపతి వెంకయ్య అవార్డు
- 1991- దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు
- 1993- గౌరవ డాక్టరేట్
- 1995- అన్నా అవార్డు (తమిళనాడు ప్రభుత్వం)
- 1996- ఎన్టీఆర్ జాతీయ ఫిలిం అవార్డు
- 1998- పద్మభూషణ్
- 2011- పద్మవిభూణ్
- 2013లో తానా జీవిత సాఫల్య పురస్కారం (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా)
- నాలుగు సార్లు ఫిలింఫేర్ అవార్డులు: 1968 (సుడిగుండాలు), 1973 (మరపురాని మనిషి), 1991 (సీతారామయ్యగారి మనవరాలు), 1994 (బంగారు కుటుంబం)
- మేఘసందేశం, బంగారు కుటుంబం చిత్రాలకు నంది అవార్డులు.
- మధ్యప్రదేశ్ ప్రభుత్వం నుంచి కాళిదాసు కౌస్తుబా అవార్డు.

మార్గదర్శికి నివాళి...

"అక్కినేని నాగేశ్వరరావు ఎక్కలేని ఎత్తుల్లేవు, సాగలేని దూరాల్లేవు, మోయలేని భారాల్లేవు," అంటూ దాదాపు అరవయ్యేళ్ల క్రితమే బాపు రమణలు ఆంధ్రపత్రికలో అన్న మాటలు అభిమానంతో చెప్పిన అతిశయోక్తులు అనుకున్నా, చిత్రమైన మలుపులు తిరిగిన ఆయన జీవితపథాన్ని తరచి చూస్తే ఆ మాటలు మరీ సత్యదూరం కావనే అనుకోవాలి.

ఎక్కడో వెంకట్రాఘవపురంలో రైతు కుటుంబంలో పుట్టి, నాలుగోక్లాసుతో చదువాపేసిన పిల్లవాడు రెండు దశాబ్దాలు తిరిగేసరికి భారతదేశంలో అత్యంత ప్రతిభావంతులైన నటుల జాబితాలో చేరిపోయాడు. నాటకాల్లో ఆడపాత్రల్లో అద్భుతంగా రాణిస్తున్న కుర్రవాడు సినిమాల్లోకి వెళ్లగానే మాయలమరాఠీల జానపద సినిమాల్లో కీలుగుర్రమెక్కిన బాలరాజయ్యాడు. కత్తియుద్ధాలూ, కర్రసాములంటే నాగేశ్వర్రావే చేయాలి అనుకొంటుండగానే, మందు ముట్టని ఈ మంచిబాలుడు తాగుడికి బానిసైన దేవదాసు పాత్రలో జీవించి సాంఘిక సినిమాల్లో ప్రేమికుడి వేషాలు వెయ్యాలంటే నాగేశ్వర్రావే అనిపించుకుని కొన్ని తరాల యువతీ యువకులకు ఆరాధ్యనటుడయ్యాడు. తెలుగు సినిమా స్వర్ణయుగంలో పల్నాటి బాలచంద్రుడిగా, ప్రేమా, పిచ్చీ ఒకటే అయిన మజ్నూగా, మహాకవి కాళిదాసుగా, చెలియచూపులో చిక్కిన విప్రనారాయణుడిగా, రాజశేఖరుడు సలీంగా, మరువలేని బాటసారిగా, ఇంకా మరెన్నో మరపురాని పాత్రల్లో హృద్యంగా, మనోజ్ఞంగా జీవించి జయభేరి మోగించాడు. నవరసభరితమైన నవరాత్రితో నటజీవన రజతోత్సవం జరుపుకొన్న ఈ బుద్ధిమంతుడు, మారుతున్న తరాల అభిరుచులకి తగినట్టు గుండెనరాలు మార్పించుకొని మరీ దసరాబుల్లోడై స్టెప్పులెయ్యాలంటే నాగేశ్వర్రావే అనే ప్రేక్షకుల గుండెల్లో ప్రేమాభిషేకం చేయించుకొన్నాడు. ఇంకా ఎన్నాళ్లీ కుర్రవేషాలు అని కోప్పడేలోపే సీతారామయ్యగా వయసుకు తగ్గ పాత్రలో ప్రేక్షకులను మెప్పించి ఎంతైనా నాగేశ్వర్రావు నాగేశ్వర్రావే అనిపించాడు. టెలివిజన్‌లోనూ తనదైన ప్రజ్ఞ ప్రదర్శించిన అక్కినేని తొంభయ్యో ఏట కూడా నమ్ముకున్న నటనని వదలిపెట్టని నిత్య శ్రామికుడు.

తెలుగు సినిమా మద్రాసులో వేళ్లు పాతుకుపోయిన తరుణంలో, వ్యక్తిగత విశ్వాసాల కోసం హైదరాబాదు వచ్చేసిన నాగేశ్వర్రావు సందేశాత్మక సినిమాలు తీద్దామని మొదలుపెట్టిన ప్రయత్నాలు చివరికి సుడిగుండాల్లో ఇరుక్కున్నా, అదే సాహసాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించటంలోనూ చూపించాడు. తన రెండు తరాల వారసులను వెండితెరకు కానుకగా అందించాడు. ఆనాడు 'నూరామడనిపించిన హైదరాబాదు'లో ఈనాడు తెలుగు చిత్రరంగం పూర్తిగా స్థిరపడడానికి మార్గదర్శకుల్లో ఒక్కడయ్యాడు.

- జంపాల చౌదరి

తెలుగునాడి, అక్టోబర్ 2004

తెలుగువారి సీతమ్మ 'అంజలీదేవి'కి నివాళి...

అభినవ సీతమ్మగా ప్రసిద్ధి చెందిన అలనాటి సినీ నటి, నిర్మాత అంజలీదేవి చెన్నైలోని విజయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జనవరి 13న కన్నుమూశారు. తన నటనా జీవితాన్ని 8 సంవత్సరాల వయసులోనే రంగస్థలంపై ప్రారంభించిన అంజలి 1947లో గొల్లభామ సినిమాతో చిత్రపరిశ్రమలోకి ప్రవేశించారు. తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో 1927 ఆగస్ట్ 27న జన్మించిన అంజలీదేవి అసలు పేరు అంజనీకుమారి. మంచి నర్తకి కూడా అయిన అంజలీదేవి 28 హిందీ, 11 తమిళ సినిమాల్లో నటించారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషలలో దాదాపు 500 సినిమాలలో నటించారు. వాటిలో 400 వరకు హీరోయిన్‌గానే నటించారు. ప్రముఖ సంగీత దర్శకుడు పి. ఆదినారాయణరావును వివాహం చేసుకున్నారు. తెలుగు సినిమా ఉచ్ఛదశలో ఉండగా అంజలీదేవి హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగారు. లవకుశ చిత్రంలోని సీత పాత్ర ద్వారా మంచి గుర్తింపు పొందారు. ఈ సినిమాలో సీత పాత్రకు ఉత్తమ నటిగా రాష్ట్రపతి గోల్డ్‌మెడల్ అందుకున్నారు. ఇప్పటికీ శ్రీరాముడి భార్య సీత అంటే తెలుగు, తమిళ ప్రేక్షకులకు అంజలీదేవి గుర్తుకు వస్తారు. పౌరాణిక పాత్రలలో ముఖ్యంగా సీతగా, రుక్మిణిగా ఆమె నటన అద్భుతం.

నాటకం ఆరంభం కాబోతున్నది. హాలు నిండింది. నటులందరూ మేకప్‌లు వేసుకుని సిద్ధమై కూచున్నారు. ఆ నాటకంలో ముఖ్య పాత్రధారిణి పసిపిల్లవాడి గొంతు వినిపించగానే 'వస్తాను' అని పరుగెత్తింది. ఆమె పేరు అంజనీకుమారి. ఆ నాటకం పేరు 'విజయదుందుభి'. యుద్ధనిధి సహాయార్థం వూరూరా ప్రదర్శిస్తున్నారు. సదాశివబ్రహ్మంగారు నాటకం రాశారు. బ్రిటిష్ పాలనలో ఉన్న దేశం గనక, కలెక్టరు క్రాలీ (ఐ.సి.యస్.) దగ్గర్నుంచి అందరూ హడావుడిగా ఉన్నారు.

ఆ అంజనీకుమారే అంజలీదేవిగా గొల్లభామ (1947)లో దేవకన్య వేషం వేసింది. ఆ సినిమాలో ఆమె నాయిక కాదు. అదే తొలిచిత్రం గనక, 'వాంప్' వేషం లాంటిది వేసింది. గొల్లభామకీ, ఆ కొత్తనటి అంజలీదేవికీ పేరు వచ్చింది. కీలుగుర్రం (1949)లో మరీ భయంకరమైన పాత్ర; రాక్షసి. రాజుగారి కోటలో ఉన్న ఏనుగుల్నీ, గుర్రాల్నీ తినే పాత్ర! ఇలాంటి పాత్రలతో సినిమారంగంలో ప్రవేశించిన అంజలీదేవి- నాయికగా, వదినగా, తల్లిగా, అమ్మమ్మగా, బామ్మగా దశలవారిగా పాత్రలు ధరిస్తూ- గొప్ప నటిగానూ, మంచినటిగానూ, మహానటిగానూ ప్రసిద్ధి పొందింది.

శ్రీ లక్ష్మమ్మ కథలో పతివ్రతలాంటి పాత్రని అంజలిదేవికి ఇచ్చినప్పుడు అందరూ ముక్కున వేలు వేసుకున్నారు. ఆమె భయపడలేదు. దర్శక నిర్మాత బలరామయ్యగారూ భయపడలేదు. అంజలీదేవి- ఆ పాత్రధారణని ఒక సవాలుగా తీసుకుని నటించి, ఒప్పించారు. ఆమె కృషి ఫలించి, ఆమె నాయికగానే ముద్ర వేసుకున్నారు. అంతకుముందు వచ్చిన పల్లెటూరి పిల్లలోనూ ఆమె నాయికే. అది బాగా నడిచింది. నాటకరంగం మీద, విభిన్నమైన పాత్రలు ధరించి- పునాది వేసుకున్న ఆ నటి ఏ పాత్ర ధరించినా ఎందుకు రాణించదు?- సాంఘిక, పౌరాణిక, జానపద చిత్రాలెన్నో అంజలీదేవి నటనకు గీటురాళ్లుగా నిలబడ్డాయి.



పొన్నలూరి బ్రదర్స్ వారు శోభ (1958)లో ఆమె నాయిక, ఎన్.టి.ఆర్.- నాయకుడు. ఆ సమయంలో ఆమె క్షణం తీరిక లేని నటి. అటు తమిళం, ఇటు తెలుగూ కాక, చిత్ర నిర్మాణంలో కూడా పాలు పంచుకోడంతో రేయింబవళ్లూ శ్రమించేది. చక్కని కంఠం, చక్కని ఉచ్ఛారణ- ఆమె సొంతం. కష్టపడి తమిళం క్షుణ్ణంగా నేర్చుకోడం వల్ల- తమిళ చిత్రాల్లో పెద్ద పెద్ద గ్రాంథిక సంభాషణలు చెప్పడంలో ఇబ్బంది పడలేదు. శివాజీ గణేశన్, ఎమ్.జి. రామచంద్రన్ మొదలైన హీరోలతో నటించి, 'తెలుగు నటా? తమిళ నటా?' అనిపించింది. హిందీ చిత్రాలూ ఉన్నాయామెకు. దేవత (హిందీ)తో మంచి పేరు. శోకపాత్రలు చెయ్యడం అంటే అంజలీదేవే చెయ్యాలన్నంత పేరు. అందుకే లవకుశ సినిమాలో సీత పాత్రకి ఆమె అంతగా అమిరింది. సీతాదేవి అంటే- అంజలీదేవే- అని అభిమానులు ఆమెను విడిచిపెట్టేవారు కాదు. ఎక్కడికి వెళ్లినా పసుపుకుంకుమలతో, ఫలపుష్పాలతో, అభినందనలు! ఇంటికి చూడ్డానికి వచ్చినా- అదే భక్తి! "కొందరు నన్ను, నా పాదాల్ని పట్టుకుని... ఎన్ని కష్టాలు భరించావు తల్లీ... అని భోరున ఏడిచేవారు. వాళ్ళ శోకానికి నేను పులకరించి, కన్నీటిబొట్లు రాల్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి," అని చెప్పేవారు అంజలీదేవి.

ఆమె హీరోయిన్‌గా నటించిన *బాలరాజు, అనార్కలి, కీలుగుర్రం, లక్ష్మమ్మ కథ, స్వర్ణసుందరి, రక్షరేఖ* వంటి చిత్రాలు ఘనవిజయం సాధించాయి. సొంత నిర్మాణ సంస్థ 'అంజలీ పిక్చర్స్'ను స్థాపించి తెలుగు, తమిళం, హిందీ భాషలలో దాదాపు 28 సినిమాలను నిర్మించారు. *అనార్కలి, చండీప్రియ, సువర్ణసుందరి, స్వర్ణమంజరి, మహాకవి క్షేత్రయ్య, భక్త తుకారాం* వంటి చిత్రాలను నిర్మించారు. ఈ సంస్థ సినిమాలంటే సంగీత ప్రధానమైనవిగా గుర్తింపు పొందాయి. అక్కినేని నాగేశ్వరరావు, ఎన్టీ రామారావు, ఎమ్జీఆర్, శివాజీగణేషన్ వంటి అలనాటి మహామహులతో ఆమె నటించారు. మహాకవి క్షేత్రయ్య చిత్రం రాష్ట్ర ప్రభుత్వ బంగారు నంది అవార్డును గెలుచుకుంది. వయసు మీదపడిన తరువాత వదినగా, తల్లిగా అద్భుతంగా నటించి మెప్పించారు. అక్కినేని, ఎన్టీఆర్ సరసన హీరోయిన్‌గా నటించి అంజలీదేవి ఆ తరువాత కొన్ని చిత్రాలలో వారికి తల్లిగా, వదినగా కూడా నటించారు.

2005లో రాష్ట్ర ప్రభుత్వం రఘుపతి వెంకయ్యనాయుడు అవార్డు, 2006లో రామినేని ఫౌండేషన్ విశిష్ట పురస్కారం, 2008లో ఎన్టీఆర్ జాతీయ అవార్డు అందుకున్నారు. *అనార్కలి* (1955), *సువర్ణసుందరి* (1957), *చెంచులక్ష్మి* (1958), *జయభేరి* (1959) చిత్రాలకు ఉత్తమ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. తమిళనాడు ప్రభుత్వం నటనా శిరోమణి, కలైసెల్వి, అరిగ్నార్ అన్న అవార్డు, లైఫ్ టైమ్ అచ్చీవ్ మెంట్ అవార్డులతో సత్కరించింది. అంజలీదేవికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వారు ఇద్దరూ అమెరికాలో స్థిరపడ్డారు. ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొన్న అంజలీదేవి చనిపోయిన తరువాత కూడా శ్రీరామచంద్ర వైద్య కళాశాలకు అవయవదానం చేసి పలువురురికి కొత్తజీవితాన్ని ప్రసాదించారు. ఆదర్శంగా నిలిచారు. ✿

Exclusive range of Fancy Sarees, Embroidery Sarees, Banaras, Coimbatore, Kotas
Kanjivarams, Arnis, Uppadas, Dress Materials, Readymades, Menswear and Kids Wear

www.kalamandir.com | /kalamandir

Andhra Pradesh: Ameerpet 040 6656 2226 | Dilsukhnagar 040 6636 3636 | Kukatpally 040 6453 4567 | Patny center 040 6631 9339
AS Rao Nagar 040 2714 2233 | Hanumakonda: Asian Sridevi Mall 0870 2444466 | Vijayawada: Besant Road 0866 6666 766
Guntur: Arundelpet 0863 6636666 | Rajamundry: Kotagummam 0883 666 3666 | Kakinada: Main Road 0884 666 7666
Karnataka: Jayanagar 080 4277 9999 | Marathahalli 080 4297 9999 | Malleshwaram 080 4251 9999 | Chickpet 080 4351 9999

అత్యంత వైభవంగా...
తానా మహిళాదినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని మొదటిసారిగా 1914లో జరిగిందట. అంటే స్త్రీ శక్తికి జేజేలు పలికే ఈ ఉత్సవానికి ఈ 2014లో శతజయంతి అన్నమాట. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని అమెరికా తెలుగు వనితలలో వివిధ రంగాలలో అసాధారణ ప్రతిభ కనబరుస్తున్న వారిని గుర్తించి సత్కరించుకోవాలని తానా కార్యవర్గం ముందడుగు వేసింది.

మార్చి 8న ఎడిసన్, న్యూజెర్సీలో జరిగిన ఈ ఉత్సవం విశేషాలు తానాపత్రిక పాఠకుల కొరకు ప్రత్యేకం.

Photos: Sri Atluri, Mohan Nannapaneni & Anand Arts Photo

అమెరికా తెలుగు మహిళలు అనేక రంగాలలో సాధించిన విజయాలను గుర్తిస్తూ ఉత్తర అమెరికా తెలుగుసంఘం (తానా) మార్చ్ 8న ఎడిసన్ (న్యూజెర్సీ) లో తానా అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించింది. మిస్ అమెరికా కిరీటాన్ని గెలుచుకొన్న తెలుగుబిడ్డ నీనా దావులూరి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుండీ దాదాపు రెండు వేలమంది మహిళలు వారి కుటుంబసభ్యులతో కలసి పాల్గొని విజయవంతం గావించారు. మేరీలాండ్ రాష్ట్ర శాసనసభ్యురాలు అరుణ కాట్రగడ్డ మిల్లర్, అమెరికన్ ఐడల్ పోటీలలో సెమిఫైనల్స్‌కు చేరుకొన్న మొదటి భారతీయ మహిళ శుభా వేదుల కూడా ఈ సంబరాల్లో పాలుపంచుకొన్నారు.

ముఖ్య సమన్వయకర్త లక్ష్మి దేవినేని, తానా మిడ్ అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి రవి పొట్లూరి, తానా అధ్యక్షులు నన్నపనేని మోహన్ ప్రధాన అతిథులను, యువతారలుగా, మహిళాతారలుగా తానా గుర్తించిన విశిష్ట అతిథులను ప్రత్యేక జ్ఞాపికలతో సత్కరించారు. అందంగా అలంకరించిన రాయల్ ఆల్బర్ట్స్ ప్యాలెస్ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలకు ప్రముఖ యాంకర్ ఝాన్సీ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

ముఖ్యఅతిథి నీనా దావులూరి మాట్లాడుతూ తానా మహిళా దినోత్సవంలో తల్లితండ్రులతో కలసి పాల్గొనటం తెలుగు అమ్మాయిగా తనకెంతో ఆనందంగా ఉందన్నారు. మిస్ అమెరికా కిరీటాన్ని అందుకోటానికి తాను పడ్డ శ్రమను వివరిస్తూ, తనకు తగిన స్వేఛ్ఛనిచ్చి, అవకాశాలను కల్పించి, తనను వెన్నంటి నిలచిన తల్లితండ్రులు, తన సోదరి ఇచ్చిన ప్రోత్సాహం, సహకారాలే తనను విజయం వైపు నడిపించాయన్నారు. తనకు స్ఫూర్తిని కలిగించిన అమ్మమ్మ శ్రీమతి కోటేశ్వరమ్మను

(విజయవాడ మాంటిస్సోరి విద్యాసంస్థల వ్యవస్థాక ప్రిన్సిపాల్) గుర్తు తెచ్చుకున్నారు. మిస్ అమెరికా కేవలం అందాలపోటీ మాత్రమే కాదని, మహిళలకు విద్య, ఇతర అవకాశాలను కల్పించటం కోసం ప్రతి సంవత్సరం అనేక మిలియన్ల డాలర్లు స్కాలర్‌షిప్స్‌గా ఇస్తుందని, తన విద్యకై ఇప్పటికి 90 వేల డాలర్ల స్కాలర్‌షిప్ ఈ పోటీల ద్వారా లభించిందని తెలిపారు. తాను ఇప్పటివరకు 20,000 మైళ్ళకు మించి ప్రయాణం చేసి దేశమంతా పర్యటిస్తూ బాలికలలో, మహిళలలో చైతన్యం నింపటానికి శాయశక్తులా కృషి చేస్తున్నానని వివరించారు. దీక్షతో, ఓర్పుతో శ్రమిస్తే ఎలాంటి విజయాన్నయినా అందు కోవటం సాధ్యమే అని తన ప్రస్థానం నిరూపిస్తున్నదని చెప్పారు.

మేరీలాండ్ రాష్ట్ర శాసన సభ్యురాలు అరుణ మిల్లర్ ప్రసంగిస్తూ, చిన్న వయసులో, ఒక్క ముక్కైనా ఇంగ్లీషు రాకుండా, ఇండియా నుంచి అమెరికా వచ్చిన తాను ఈరోజున ఈ స్థానంలో ఉంటానని కలలో కూడా అనుకోలేదన్నారు. పదేళ్ళ క్రితం దేశప్రగతి కుంటుపడటం గమనించి, తన వంతు కృషి చేయటానికి స్వచ్ఛంద కార్యకర్తగా డెమోక్రటిక్ పార్టీలో చేరి, ఇప్పుడు ఈ స్థానానికి వచ్చానని చెప్పారు. రాజకీయాలలో పాల్గొనటం పౌరులందరి బాధ్యత అని గుర్తుచేశారు. ముఖ్యంగా యువత ప్రధాన స్రవంతి రాజకీయాల్లో భాగం కావాలని ఉద్బోధించారు.

ఆమెరికన్ ఐడల్ పోటీలో సెమిఫైనల్స్ వరకూ వచ్చిన మొదటి భారత మహిళ, శుభ వేదుల, అమెరికన్, తెలుగు పాటలు పాడి అందరినీ సమ్మోహితులని చేశారు. 2013 జాతీయ స్పెల్లింగ్ బీ ఛాంపియన్ అరవింద్ మహంకాళిని, అరవింద్ విజయం వెనుకనున్న అతని తల్లి శ్రీమతి భవానిని కూడా తానా సత్కరించింది.

అంతరిక్ష నౌకానిర్మాణంలో కృషిచేస్తున్న కావ్య మాన్యపు, శిరీష బండ్ల, న్యూయార్క్ రాష్ట్ర యువ ఆస్థాన కవయిత్రి రమ్యరమణ, సంక్షేమ కార్యక్రమాలతో సంఘసేవ చేస్తున్న అక్కచెల్లెళ్ళు ప్రణమ్య సూరి, ప్రణ్విూతి సూరి, అనేక అనారోగ్య ఇబ్బందులను ధైర్యంగా అధిగమించి అలబామా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ ఉపన్యాసకురాలుగా ఎన్నికయిన స్వప్న కాకానిలను తానా యువతారలుగా గుర్తిస్తూ తానా అధ్యక్షులు నన్నపనేని మోహన్ సత్కరించారు. ముఖ్య కార్యక్రమానికి ముందు యువత కోసం ప్రత్యేకంగా ఏర్పరిచిన సమావేశంలో నీనా దావులూరితోపాటు, వివిధ నైపుణ్యాలు కలిగిన మరికొందరు మహిళలు, తానా యువ తారలందరూ పాల్గొని, బాలికలు అడిగిన ప్రశ్నలకు జవాబులిచ్చి, వారిని ఉత్తేజపరిచారు.

తానా అధ్యక్షుడు నన్నపనేని మోహన్ మాట్లాడుతూ తల్లి కడుపులో నుండి బయటకు వచ్చాక తొలిశ్వాస తీసుకున్న దగ్గర నుండి, తుదిశ్వాస విడిచేవరకు ప్రతి వ్యక్తి జీవితంలో స్త్రీల పాత్ర అమూల్యమైనదని, అలాంటివారి విజయాలను స్మరిస్తూ, కీర్తిస్తూ ఈ విధంగా తానా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవటం తమకు చాలా గర్వకారణంగా ఉందని అన్నారు. అమెరికాలో భారతీయులు కూడా ఒక అంతర్భాగమయ్యారని, నీనాపై వచ్చిన పలు విమర్శలకు సౌమ్యంగా ఆమె జవాబిచ్చిన తీరు మహాత్ముని ఆశయాలను మరలా అమెరికాలో నిరూపించాయని ఆయన అన్నారు. ఈ ఉత్సవాల సమన్వయకర్త దేవినేని లక్ష్మి ప్రసంగిస్తూ మహిళలకు అంత ప్రాధాన్యత లభించటానికి పురుషులే కారణమని, తమ ప్రతి పనికి వారు అందించే సహకారం లేకపోతే ఇంతటి గుర్తింపు, ఇన్ని విజయాలు అందేవే కావని స్పష్టం చేశారు.

ప్రముఖ సంఘసేవకులు డా. తులసి పోలవరపు, డా. మీరా బొప్పన, డా. శాలిని పచ్చా, డా. జననీ కృష్ణ, డా. కనుమూరి సునీత, వల్లూరుపల్లి జయప్రద, జానకిరావు, శోభ తుమ్మల, సరోజాసాగరంలతో పాటు హ్యూలెట్-ప్యాకర్డ్ సంస్థలో ఉన్నత పదవిలో ఉన్న శాస్త్రవేత్త పావని

పోలినేని గద్దె- వార్లను తానా మహిళాతారలుగా గుర్తిస్తూ సత్కరించింది. ప్రముఖ నటి రోజారమణి, మాజీమంత్రి శైలజానాథ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్థానిక బాలబాలికలు సామూహిక నృత్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకొన్నారు. పదహారుమంది యువతులు ఫేషన్ షో, అందాల పోటీలలో కన్నులపండుగగా పాల్గొన్నారు. అందాలపోటీ విజేత కీర్తన అన్నపనేనికి ప్రముఖ గాయని సునీత బహుమతులు అందించారు. ఆ తరువాత ప్రఖ్యాత సంగీత శిక్షకులు శ్రీ రామాచారి ఆధ్వర్యంలో, హైదరాబాద్‌కు చెందిన లిటిల్ మ్యూజిషియన్స్ అకాడెమిలో శిక్షణ పొందిన ప్రముఖ గాయకులు గీతామాధురి, ప్రణవి, కృష్ణచైతన్య, సాకేత్‌లు సంగీతవిభావరి నిర్వహించారు. దాదాపు నలభైమంది స్థానిక బాలబాలికలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నటుడు నందు, మిమిక్రీ కళాకారుడు రాజు ఈ కార్యక్రమాన్ని రక్తి కట్టించారు.

ఈ కార్యక్రమంలో తానా కార్యవర్గ ఉపాధ్యక్షులు డా. జంపాల చౌదరి, కార్యదర్శి సతీష్ వేమన, కోశాధికారి మధు తాతా, పాలకమండలి ఛైర్మన్ డా. నరేన్ కొడాలి, ఫౌండేషన్ అధ్యక్షులు జయ్ తాళ్ళూరిలతో పాటు మంజులత కన్నెగంటి, హరీష్ కోయ, చిన్నా వాసుదేవరెడ్డి, వలివేటి బ్రహ్మాజీ, లావు అంజయ్యచౌదరి, కొల్లా సుబ్బారావు, రాజేష్ అడుసుమిల్లి, గౌతం గుర్రం, భక్త బల్ల, పెద్దిబోయిన జోగేశ్వరరావు, యలమంచిలి రావు, విజయ్ గుడిసేవ, నాదెళ్ళ గంగాధర్, ఇతర తానా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ వేడుకలు విజయవంతంగా జరగడానికి సాయం చేసిన స్పాన్సర్లు, దాతలు, కార్యకర్తలు, కళాకారులు, అతిథులు, తానా సభ్యులందరికీ మోహన్ నన్నపనేని, లక్ష్మి దేవినేని, రవి పొట్లూరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మహిళా దినోత్సవాలను ఇక పై ప్రతి ఏటా జరపటానికి తానా నిశ్చయించింది.

TANA STARs

TANA is extremely pleased to recognize the following STARs at 'Reaching for the Stars' TANA Women and Youth Day Celebrations on March 8th at Edison, New Jersey

Chief Guest

Nina Davuluri

Miss America, 2014

Guest of Honor

Aruna Miller

Delegate to Maryland State Assembly

Special Guests

Arvind Mahankali

National Spelling Bee Champion, 2013

Subha Vedula

Semifinalist, American Idol

YOUNG STARS

Sirisha Bandla

Asst Director for Commercial Space Flight Federation

Swapna Kakani

Commencement Speaker, University of Alabama, Birmingham

Kavya Manyapu

Flight Test Engineer for Boeing testing NASA commercial spacecraft; National Award winner of Indian Classical Dance

Ramya Ramana

New York City Youth Poet Laureate

Pranamya Suri

Community Services

Pranhuti Suri

Community Services

STAR WOMEN

Dr. Meera Boppana, *Community Service*

Pavana Polineni Gadde, *Engineering*

Dr. Sunita Kanumury, *Community Service*

Dr. Janani Krishna, *Community Service*

Dr. Shalini Patcha, *Community Service*

Dr. Tulasi Polavarapu, *Community Service*

Janaki Rao, *Community Service*

Saroja Sagaram, *Community Service*

Sobha Tummala, *Entrepreneurship, Community Service*

Jayaprada Valluripalli, *Community Service*

TANA Women's Day Sponsors

TANA thanks the following donors for their generous support to the TANA Women's Day Celebrations in Edison, NJ on March 8, 2014

Grand Sponsors

Kalamandir	5000
Laxmi Devineni	5000
3i Infotech	5000

Donors

Ram Chowdary Upputuri	2,000
Vedika Creations	1,250
Mohan Nannapaneni	1,116
Harish Kolasani	1,116
Ashok Baddi	1,116
Manjulatha Kanneganti	1,116
Harish Koya	1,016
Anjaiah Chowdary Lavu	1,000
Ashok Babu Kolla	1,000
Bhakta Balla	1,000
Chandini Duvvuri	1,000
Dr. Chowdary Jampala	1,000
Goutham K Gurram	1,000
Gangadhar Nadella	1,000
Dr. Hema Prasad Yadla	1,000
Jay Talluri	1,000
Jayaram Komati	1,000
Madhu Tata	1,000
Dr. Naren Kodali	1,000
Rajani Akurati	1,000
Ram Vedantham	1,000
Dr. Ramesh Vedula	1,000
Ravi Potluri	1,000
Sagar Malisetti	1,000
Satish Vemana	1,000
Sekhar Kolla	1,000
Srinivas Segireddy	1,000
Subba Rao Kolla	1,000
Vasudeva Reddy Chinna	1,000
Vijay Gudiseva	1,000
Kavi's School of Dance	1,000
Trupti Curries & Biryani, Iselin, NJ	1,000
Venkat Sana (Unify Solutions)	1,000
Sandeep Kukatla	500
Madhu Bellam	500
Ramesh Anumolu	500
Vasantha Gadamsetty	500
Vidyadhar Garlapati (movers.com)	500
Bobby Yerra	500
Prasad Kolli	500

TANA - Dallas Team	5000

- Dr. NavaneethaK. Gorrepati
- Rajesh Adusumilli
- Uma Yalamanchi
- Chala Kondrakunta
- Ram Yalamanchili
- Srikanth Polavarapu
- Murali Vennam
- Shiva Vankayalapati
- Lakshmikanth Gorrepati
- Anil Arepalli
- Paramesh Devineni
- Ramu Narne
- Sai Linga
- Samba Dodda

ఎర్రాప్రెగడ రామకృష్ణ

బడి-గుడి-ముడి

భారతీయమైన జీవనశైలిగానీ, దానికి సంబంధించిన ఆలోచనాధోరణిగాని ముఖ్యంగా మూడు అంశాల మీద కేంద్రీకృతమవుతూ వచ్చింది. ఆ మూడూ ఏమిటంటే బడి-గుడి-ముడి. భారతీయ సాంఘికజీవనాన్ని ఈ మూడూ చాలాకాలంగా చాలా లోతుగా ప్రభావితం చేస్తూ వచ్చాయి. మన వ్యవస్థ ఈ ముడింటి మీదే నిలబడింది. మన దేశ చరిత్రను గమనించినట్లయితే విచ్ఛిన్నకర విదేశీశక్తుల దాడులన్నీ ముఖ్యంగా ఈ మూడింటినే లక్ష్యంగా పెట్టుకుని దండెత్తాయి.

మొదటిది బడి. ఇహలోకానికి సంబంధించిన విద్య. మనిషి తన జీవికని సాగించడానికి అవసరమైన అర్హతలను బడి మనకు అందిస్తుంది. అంటే భౌతికమైన అవసరాలను తీర్చుకునేందుకు మనిషికి ఇది సహాయపడుతున్నది. సంపాదనకు కావలసిన విద్యార్హతలను సమకూరుస్తుంది.

రెండోది గుడి. ఇది మనిషికి ఆధ్యాత్మికమార్గానికి దారి చూపుతున్నది. దైవ చింతనతో, ఆధ్యాత్మిక వికాసానికి పునాది వేస్తుంది. గుడికి సంబంధించిన కార్యకలాపాలన్నీ మనిషిగా పుట్టినందుకు ఈ జన్మకి సార్థక్యం చేకూర్చే, ఆత్మను ఉన్నతీకరించేందుకు దోహదం చేసేవే.

ఇక ముడి అంటే భార్యాభర్తలుగా సమాజం స్త్రీపురుషులను గృహస్థ ధర్మానికి నియోగించే ప్రక్రియకు సంకేతం. భార్యాభర్తలు దంపతులుగా ఒకరితో ఒకరు ముడిపడటం అనేది భారతీయమైన షోడశ (పదహారు) సంస్కారాల్లో ముఖ్యమైన అంశం. మన వివాహ వ్యవస్థ భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలకు మూలాధారమైనది. బడి గుడి నేర్పించిన ఇహ పర సాధన రీతులను సామాజిక ధర్మ నిర్వహణకు అనువుగా తీర్చిదిద్దేది ముడి. ఇది లేకుండా బడికానీ గుడికానీ నేర్పిన విద్యలు సమాజ ఉన్నతికి పనికిరావు. ఇదొక సామాజిక బాధ్యత. అంటే బడీ గుడీ ఒక మనిషిని ఉన్నతంగా తీర్చి దిద్దాక ఆ మనిషి నుండి సమాజానికి అవసరమైనవీ, అందవలసినవీ గృహస్థ జీవితంలోనుంచి ఉత్పన్నమవుతాయి. అప్పుడే ఆ మనిషి సంఘానికి ఉపయోగపడే వ్యక్తి అవుతాడు.

ఈ రకంగా మనిషిని విద్యావంతునిగా తీర్చిదిద్ది, ఆధ్యాత్మిక వికాసాన్ని కలిగించి, సమాజానికి ఉపయోగపడే విధంగా తయారుచేయడంలో బడీ, గుడీ, ముడీ ప్రధానపాత్ర వహించాయి. అందుకే చరిత్రలో ముఖ్యమైన విదేశీ దాడులన్నీ ఈ మూడింటి మీదనే జరిగాయి. మన జాతి సంస్కృతిని రూపొందించేవి ఈ మూడే కనక విదేశీయులెప్పుడూ ఈ మూడు స్తంభాలనూ కూలదోయాలని ప్రయత్నిస్తూ వచ్చారు. వాటిని మనం సంస్కృతిమీద దాడులుగా చెప్పుకోవచ్చు. కొంతవరకూ ఆ దాడుల దుష్పరిణామమే ఇప్పుడు మన సమాజంలో విలయతాండవం చేస్తున్నది. కనక మనం మళ్ళీ మన సంస్కృతిని పునరుద్ధరించుకోవాలంటే ఈ మూడింటినీ జాగ్రత్తగా పరిరక్షించుకోవాలి. ఆ దిశగా కృషిచేయాలి.

స్నేహ వాసంతిక

భైరవభట్ల కామేశ్వరరావు

కాసేపు,
మాటల నట్టేపెట్టి
మౌనపుటత్తరు సీసా
మూత విప్పుదాం
ఆ పరిమళం
ఇద్దరి ముకుపుటాలనీ
ఒకేసారి తాకుతుంది
ఎన్నో ఏళ్ళుగా కట్టుకున్న
అడ్డుగోడలకి
ఎన్నెన్ని కన్నాలో!
అప్పుడర్థమవుతుంది
గుండెల్లో విషవాయువు
మెల్లగా కరిగిపోతుంది
గాల్లో తేలుతూ వచ్చి
మధుమాసం
మనలని చుట్టేసినట్టవుతుంది
నిజం! నన్ను నమ్ము
ఇద్దరి పెదాల పైనా
మల్లె విచ్చుకుంటుంది

రాజేష్ వీరపనేని

తానా గ్లోబల్ సైన్స్ ఫెయిర్ 2013

అవును, తెలుగువారికి నోబెల్ ప్రైజ్ వచ్చేది ఎప్పుడు? ఈ ప్రశ్నకు సమాధానం మన చేతుల్లోనే ఉంది. మనం మన పిల్లలకి శాస్త్రవిజ్ఞానాన్ని ఒక పద్ధతి ప్రకారం అలవరచుకోవడం అలవాటు చేయడంలో ఉంది. వారిని ఆ రంగాల్లో ఎదగనీయటంలో మనం చూపే ఆసక్తి పై ఆధారపడి ఉంది.

నిజానికి శాస్త్రవిజ్ఞానం అనేది మానవాళి తమ గురించి, పరిసరాల గురించి తెలుసుకోవడానికి తరతరాలుగా చేస్తున్న ప్రయత్నాల గాథ. ఇది పిల్లల దగ్గర నుంచే మొదలవుతుంది. పిల్లలు సహజ శాస్త్రవేత్తలు. తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం శోధించి సాధించడం వారు సహజంగా చేసే పని. కాని మారుతున్న ఈ పోటీ ప్రపంచంలో ర్యాంకుల, మార్కుల గందరగోళంలో పడి అలా సహజంగా చేసే పనిని మనం అనుక్షణం అడ్డుకుంటున్నాం. దీనివల్ల పిల్లల్లో శాస్త్రవిజ్ఞాన స్పృహ రానురానూ తగ్గిపోతోంది.

సైన్సు చదవడం అంటే వైజ్ఞానిక ఫలితాలను గుర్తుపెట్టుకోవడం మాత్రమే కాదు, ఫలితాలు అనేవి ఒక సుదీర్ఘ వైజ్ఞానిక ప్రక్రియలో చివర వచ్చేవే కాని ఆ ఫలితాల కన్నా వాటిని ఆవిష్కరించిన ప్రక్రియను సమూలంగా అధ్యయనం చెయ్యడం వలన ఉపయోగాలు అనేకం. ఇది దృష్టిలో పెట్టుకొనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారి సంతతికి చెందిన విద్యార్థుల్లో సృజనాత్మకశక్తిని వెలికితీసి, శాస్త్రవిజ్ఞానం పై వారికిగల ఆసక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో 'తానా గ్లోబల్ సైన్స్ ఫెయిర్'కి రూపకల్పన జరిగింది. తానా నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలలో మరో కొత్తకోణం ఇది. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. తానా మాజీ అధ్యక్షులు తోటకూర ప్రసాద్, ఫెయిర్ ఛైర్మన్ రాజేష్ వీరపనేనిగారి ఆధ్వర్యంలో అంతర్జాల వేదికపై ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఈనాడు, ఈటీవీ2 వారు మీడియా స్పాన్సర్స్‌గా వ్యవహరించారు. ఐ.ఎస్.సి. పూర్వ అధ్యక్షులు, గ్లోబల్ ఫెయిర్ గౌరవ సలహా మండలి అధ్యక్షులు అయిన ప్రొ॥ ఆర్. రామమూర్తిగారు ఈ తానా సైన్స్ ఫెయిర్‌ని ప్రారంభించారు. దాదాపు సంవత్సరం పాటు ఈ కార్యక్రమాలు కొనసాగాయి.

సైన్స్‌ఫెయిర్ ముఖ్య ఉద్దేశాలు

- తెలుగువారి సంతతికి ప్రపంచస్థాయి వేదిక కల్పించడం. తద్వారా వారిలోని సృజనాత్మకశక్తిని వెలికితీయడం.
- ప్రశ్నించి, సాధించి శోధించే ప్రవృత్తిని, నైపుణ్యాన్ని పెంపొందించడం.
- భావవ్యక్తీకరణ, సహచర విద్యార్థులతో కలిసి ఉమ్మడికృషి, నాయకత్వ లక్షణాల అభివృద్ధి.

కొన్ని విశేషాలు

- ఐదు దేశాల నుండి సుమారు వెయ్యికి పైగా విద్యార్థులు తమ ప్రాజెక్టులు ఈ ఫెయిర్‌కి నమోదు చేసుకున్నారు. వీటిలో 180 ప్రాజెక్టులు రెండవ దశకు ఉత్తీర్ణత సాధించాయి. వాటిలో మేలైన 40 ప్రాజెక్టులను మలి దశలో ఫైనల్స్‌కి ఎంపిక చేయడం జరిగింది.
- సుమారు 80 మంది న్యాయనిర్ణేతలు రెండు దశలలో అర్హులను ఎంపిక చేశారు.
- వందకు పైగా స్వచ్ఛంద సేవకులు ఈ ఫెయిర్ విజయానికి నిర్విరామ కృషి చేశారు.

- 250 మందికి పైగా ఉపాధ్యాయులు తానా సైన్స్ ఫెయిర్‌కు విద్యార్థులను ప్రోత్సహించారు.
- మారుమూల పల్లెల నుండి కూడా విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు.
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లలో పాల్గొని అక్కడ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తానా సైన్స్ ఫెయిర్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.
- భారత కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సైన్స్ రైలు ఆగిన ప్రతి ప్రదేశంలో తానా సైన్స్ ఫెయిర్ విధివిధానాలు చెప్పే ప్రదర్శన ఏర్పాటు.
- ఈనాడు, ఈటీవీ2 సమాచార, ప్రసార సాధనాల ద్వారా అనేక లక్షల మందికి ప్రపంచవ్యాప్తంగా తానా సైన్స్ ఫెయిర్ గురించి ఎప్పటికప్పుడు వివరాలు ప్రకటించడం జరిగింది.
- ఆంధ్రప్రదేశ్, యుఎస్ఎలలో మొత్తం 50,000కు పైగా తానా సైన్స్ ఫెయిర్ వివరాలతో విద్యార్థులకు కరపత్రాల పంపిణీ చెయ్యడం జరిగింది.

Winners in TANA Global Science Fair

Grand Prize Winner (Rs. 1,00,000/-): **Somayajulu Dhulipala** is from FIITJEE, Hyderabad. His project is "Determining the mass of Jupiter" in Earth and Planetary Science category.

First Place

Somayajulu Dhulipala, Vaibhav Vavilala, Nikhil Budama, A. Maithri Reddy, M. Srithi Reddy, G. Samhitha Reddy, G. Nirnaya Reddy, Venkat Jonnakuti, Anirudh Jagdish, Dhruhin Kurli, Saisriram Surapaneni, Harish Seenappa, Harish Kodeppa, Lakshmipriya Subramanyam, Swetha Venkatesh, Mahima Chillakanti.

Second Place

Saikrishna Bolla, Sai Sekhar Kovur, D. Shashank, Dheeraj Pammi, K.S.S. Aneesh, Abhilash Potluri, Snigdha Malladi, Meghana Nadella, Veenadhari Kollipara, Rajiv Nelakanti, Kirthi Chillakanti, Shravya Yermal, Ammar Zarief Azrai, Mohd Annuar, Vineeth Raghava Meka, Prasad RVMV, A. Vishwa Mohan, K. Srija Reddy, Sampath Duddu, Yeshaswi Nagam.

Best Mentor Award: Srinivas S.G., India
Best Teacher / Project Guide: Chaya Devi, Tirupathi
Best Volunteer: Praveen Kumar Gorakavi
Best Rural School with Science Fair Guidance: Kommareddy Talent High School, Bantumilli
Best Judge: Choppalli Venkata Krishna Rao
Grand Prize & Second Prize is sponsored by Challa Foundation (Dr. Sasala Challa)

Core Committee: Rajesh Veerapaneni, Chairman, TANA-GSF; Pratap Yalamanchili, Advisory / Promotion; Seshagiri Rao Sunikara, Advisory / Promotion; Srinivas Gunturi, Sponsorships / Publicity; Srinivas SG, Promotion / Publicity- India; Srinivas Pamidimukkala, Judges Co-ordination; Mr. Praveen Kumar Gorakavi, Scientists / Judges Coordination; Srinikesh Reddy, Sponsorships / Publicity; Vijaya Lanka, Communications / Publicity; Monisha Veerapaneni, International Student Co-ordination / Advisory; Dr. Sasala Challa, Publicity / Promotion.

Advisory Committee: Dr. R. Ramamurthy FNA, FNASc, FNAAS; Honble Advisory Board Chair; Vidyasagar Mathukumalli; Dr. Malireddy Srinivas Reddy; Mr. Prasad Thotakura, Ex President-TANA; Mr. Mohan Nannapaneni, President-TANA; Dr. Jampala Chowdary, Executive Vice President, TANA; Mr. Ram Yalamanchili, Dr. Pudur Jagadeeswaran, Dr. Srini P. Potluri, Dr. Viswanatham Puligandla, Dr. Sita Mulukutla, Dr. BG Sidharth, Dr. RK Chadha.

అనగా అనగా ఒక రాత్రి

పూర్ణిమా తమ్మిరెడ్డి

అన్నివైపుల నుండి చీకటి కమ్ముకొస్తుంది. సూర్యుడు ఎత్తైన మేడల వెనుక నుండి మెల్లిగా జారుకుంటున్నాడు. వదిలిపోతున్న సూర్యుణ్ణి తనలో దాచుకోవడానికి ప్రయత్నిస్తూ హడ్సన్ నది ఎర్రబడిపోయింది.

కనిపిస్తున్న ఆ దృశ్యం మొత్తం టచ్‌స్క్రీన్ డివైస్ మీద వాల్‌పేపర్ అయినట్టు కారు విండోపై చూపుడువేలు పెట్టి సూర్యుణ్ణి పైకి లాగబోయింది ఆమె.

"హలో! సన్‌సెట్ బాగుంది కదా అని చూడమన్నాను. సూర్యుణ్ణే మింగేసేట్టు చూడాలా?" అన్నాడతడు.

ఆమె నవ్వలేదు. మూతి బిగించలేదు. సూర్యుణ్ణే మింగేస్తే తనలో ఎంత వెలుగు నిండిపోతుందో ఊహించుకుంటోంది. వెలుగు. ఎంత వెలుగది? చీకటిని పూర్తిగా ముంచేసేంత వెలుగా? మనసు మూలల్లో దాగున్న దిగులుని పోగొట్టేంత వెలుగా? అంత వెలుగు తనలోనేగానీ నిండిపోతే?!

చీకటి చిక్కబడుతుంది. ఒక ఉదుటున మీద పడి గొంతు కొరికే రాకాసి కాదది. అతి మెల్లిగా నరనరాల్లోకి చొచ్చుకుని పోయి, ఆమెను బలహీనపరిచే విషవాయువు అది.

"అబ్బా! ఇక్కడగానీ ఇరుకున్నామా, చచ్చామే!" మళ్ళీ తనే.

ఆమె బయటకు చూసింది. విద్యుద్దీపాల వెలుతురులో ప్రయాణం సాఫీగానే సాగుతున్నా, ఆమె చూపంతా ఎక్కడో దూరాన, ఆకాశాన నిలిచి ఉండటంతో తననే చీకటి చుట్టుముట్టేస్తుందన్న భావన కలిగి సీటులో ముడుచుకొనిపోయింది.

"హలో! ఏంటా పరధ్యానం?" కారుతో పాటు ఆమె ఆలోచనలకూ బ్రేక్ వేశాడు.

ఒక చిరునవ్వు. ఆమె మొహమంత చీకటిలో రవ్వంత వెలుగు.

"సో... వాట్ బ్రింగ్స్ యు హియర్? ఇన్నేళ్ళ తర్వాత?"

"ఫేస్‌బుక్‌లో పొరపాటున లాగిన్ అయ్యాను." మళ్ళీ ఓ చిరురవ్వ వెలిగి ఆరిపోయింది. "ఫామిలీ ఫంక్షన్‌కని వచ్చాను. కొంచెం రిసర్చ్ పని కూడా..."

"రిసర్చ్?"

"హుఁ, ఫోక్‌లోర్ మీద చేస్తున్నాను."

"కూల్! ఇంకా? మీ ఆయన సంగతులేంటి? పిల్లలూ...?"

మొబైల్‌పై ఆడుతున్న ఆమె చేతివేళ్ళు ఆగిపోయాయి. ఇలాంటి ప్రశ్నలకు ఆమె దగ్గర సమాధానాలు సిద్ధంగా ఉంటాయిగానీ, ఆ క్షణాన ఎందుకో అబద్ధాలు బయటకు రాలేకపోయాయి. మొహం మీదకు తీక్షణంగా వెలుగు చిమ్ముతున్న ఆమె చేతిలోని మొబైల్ నిద్రావస్థకు జారుకుంటూ చీకటైపోయింది. అదే క్షణాన, ఆ చీకటిలో అతడి ఫోన్ వెలిగింది.

"హేయ్ లారెన్, ఆహా, హుఁ, లెట్స్ సీ, నౌ డోన్ట్ పానిక్, లెట్స్ వర్క్ ఇట్ అవుట్, ఆహా, యా, యప్." అతడి పొడిపొడి మాటల మధ్యలో ఆమె సర్దుకొని మామూలు మనిషి అయ్యింది.

"నా స్టూడెంట్. డాన్స్ అకాడమీలో. ఓ మంచి కథ కోసం వెతుకుతున్నాం. బాలే పర్ఫామెన్స్ కోసం. ఏదైనా మంచి కథ ఉంటే చెప్పు."

'ఎలాంటి కథ?"

"ఎలాంటిదైనా పర్లేదు. ఆ అమ్మాయి డాన్స్ చాలా గ్రేస్‌ఫుల్‌గా ఉంటుంది. ఆమె మీదే ఫోకస్ ఉండేలా, అమ్మాయి కథైతే బాగుంటుంది. మాయలూ, మంత్రాలూ ఉంటే ఇంకా బాగుంటుంది."

ఆమె ఆలోచనలో పడింది. మాటలు లేని ఓ రెండు నిముషాలు అతణ్ణి ఇబ్బంది పెట్టాయి.

"మళ్ళీ? హలో! లాస్ట్ అగైన్? ఇంతకీ నీ కథేంటి?"

"అనగనగా ఓ చిన్న రాజ్యం. దానికో రాజు, రాణి. వాళ్ళకో రాకుమారి." ఆమె కథ చెప్పటం మొదలెట్టిందని గ్రహించి ఆశ్చర్యపడి, శ్రద్ధగా వినడానికి ఓ క్షణం పట్టిందతడికి.

"రాకుమారి అందగత్తె. ఇరుగుపొరుగు రాజ్యాలలో కూడా ఆమె అందం గురించి కథలు కథలుగా చెప్పుకునేవారు. దానికి తోడు రాజుగారు ఆమెకు మంచి చదువు చెప్పించారు. ఆటపాటల్లోనూ ఆమె ముందుండేది. ఆమెకు పెళ్లీడు వచ్చింది. అర్హత ఉన్నా లేకున్నా ఆమెను మనువాడాలని ప్రతి యువకుడూ కలలు కనేవాడు. స్వయంవరం వరకూ రాకుండానే ఆమె తనకు నచ్చిన మరో రాజ్యపు రాకుమారుని వరునిగా ఎంచుకున్నానని రాజు, రాణిలతో చెప్పింది. ఆమె పెళ్ళి అతడితో అంగరంగ వైభవంగా జరిగింది.

"తొలిరేయి. ఊహలెన్నో కవ్విస్తుండగా ఆమెను రాకుమారుడు సమీపించాడు. 'ప్రియా,' అంటూ చేయి పట్టుకున్నాడు. మెల్లిమెల్లిగా ఆమె చేయి మొద్దుబారిపోయి, రాయిగా మారింది. అతడు కంగారుపడి ఆమె భుజంపై చేయి వేశాడు. భుజం కూడా రాయై పోయింది. ఏం చేయాలో తోచక ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. ఆమె అచ్చంగా శిలగా మారిపోయింది."

"ఓహ్! ఎందుకలా?"

"ఏమో...?"

అప్పుడే వాళ్ళు చేరాల్సిన చోటుకు చేరుకున్నారు. టైమ్స్ స్క్వేర్.

కారు ఒకచోట పార్క్ చేసి కొంచెం దూరం నడిచి వెళ్ళాలి. జనాన్ని తప్పించుకుంటూ వెళ్తున్నప్పుడు ఆమెను 'గార్డ్' చేయడానికి ఆమె చుట్టూ తన చేతితో కోట కట్టాడు, ఆమెను తాకకుండా. ఆమె భుజం దగ్గరిగా అతడి చేయి వస్తున్నప్పుడల్లా వేళ్ళు సన్నగా వణకటం ఆమె ఓరకంట గమనించింది. ఒకప్పుడు ఆ చేతుల్లో ఒదిగిపోయిన తనువు ఇప్పుడెంత అంటరానిదయ్యిందో గ్రహించింది.

అప్పటికే వాళ్ళు కలవాల్సిన వాళ్ళందరూ వచ్చి ఉన్నారు. మాట మాటల్లో వాళ్ళున్న ప్రదేశాన్ని, దేశాన్ని, కాలాన్ని వదిలి ఎన్నో వేల మైళ్ళ దూరంలో గడిచిన గతంలోకి ప్రయాణించారు. కాలేజిలో వాళ్ళ అడ్డాకు చేరుకున్నారు.

జ్ఞాపకాలతో వారి సల్సా మొదలయ్యింది. గడిచిన ఘడియల అడుగుల్లో అడుగులు వేశారు లయబద్ధంగా. ఎదుటకు వచ్చిన గతం మెడకు దండలా రెండు చేతులనూ వేసి, పెనవేసుకొని విడిపడి-విడిపడి పెనవేసుకున్నారు కాసేపు. నిటారుగా నిలుచున్న గతం వేలు పట్టుకొని కాస్తకాస్తగా మోకాలు వంచుతూ కిందకు ఒదిగిపోయి, బొంగరంలా తిరిగారు మరి కాసేపు. గతానికి దూరదూరంగా తిరుగుతూ, ఒక ఉదుటున దాన్ని ఆలింగనం చేసుకున్నారు మధ్యమధ్యలో. మధ్యలో ఉన్నట్టుండి ఒకరు-

"హేయ్, యు వోంట్ బిలీవ్ దిస్! మా టీమ్‌లో కొత్తగా ఒకతను వచ్చాడు. రీసెంట్ గ్రాడ్యుయేట్. అవర్ కాలేజ్. నన్నే బాచ్ అని అడిగాడు. చెప్పాను. యు నో వాట్ హి సెడ్? హాఁ?"

అందరి దృష్టీ అటువైపుకు...

"కార్తీక్-రోహిణీ బాచ్? అని అడిగాడు. నేను షాక్! ఏం చెప్పాడో తెలుసా? ఇప్పటికి ఫేర్వెల్ పార్టీలో మీరు చేసిన డాన్స్ గురించి జనాలు మాట్లాడుకుంటారట! బెస్ట్ డాన్సింగ్ పెయిర్ అని."

ఇంకా ఏవో మాటలు కురుస్తూనే ఉన్నాయి. 'కార్తీక్-రోహిణి' అని వినిపించగానే ఆమె అతడిని చూసింది. అదే క్షణాన అతడూ చూశాడు. చూసి, చూపు తిప్పుకున్నాడు. ఐస్ వల్ల గ్లాస్‌కి చెమటలు పడుతున్నాయి. ఆమె అతడిని గమనిస్తూనే ఉంది. ఒక్కో గుక్క తాగి, గ్లాస్ కిందపెట్టి, ఆమెను చూడబోయి, ఆమె గమనిస్తుందని గమనించి, రెప్పలనీడలో కళ్ళను అటూ ఇటూ పరిగెత్తిస్తూనే ఉన్నాడు. వాళ్ళిద్దరి డాన్స్ గురించే ఇప్పుడు అందరూ తలా ఒక మాట మాట్లాడుతున్నారు. అతణ్ణి ఆటపట్టించడానికన్నట్టు ఆమె అతడినే చూస్తూ ఉంది.

తన ప్రేమ మూగదనీ, తనంతట తాను చెప్తేగానీ అది ఎవరికీ తెలియదనీ అతడి పొగరు. ఆమె నడుం చుట్టూ చేతులు వేసేటప్పుడు వణికే అతడి వేళ్ళు, ఆమెను దగ్గరకు లాక్కున్నప్పుడు అతడి గుండె చప్పుడు, ఆమెను గాల్లోకి లేపి మళ్ళీ క్షేమంగా తీసుకొచ్చే వరకూ అతడి ఏకాగ్రత, కౌగిలింతల్లో అతడి ఊపిరిలోని వేడి, అతడిని ఎప్పటికప్పుడు రెడ్‌హాండెడ్‌గా ఆమెకు అప్పజెప్పేవని అతడికి తెలీదు.

వాళ్ళిద్దరూ చేసిన ఒక డాన్స్ బాలేని గుర్తుజేశారు ఇంకెవరో.

అందానికి అహంకారపు తొడుగు వేసుకొని విర్రవీగే ఆడదానిగా ఆమె. అందానికి మోకరిల్లే మగాడిగా అతడు.

'వలచాను ప్రియా! ఒడి చేరు,' అని మోకాళ్ళపై కూర్చొని అర్థిస్తున్న అతడి ఛాతీపై తన్ని, కాలి కొనగోటితో అతడి చెంపపై గీరి ఆమె వెళ్ళిపోబోతుండగా, ఆమె పాదాన్ని రెండు చేతుల్లోకీ తీసుకొని వాటిని అతడు ముద్దాడగానే, కలిగిన తన్మయత్వంలో ఆమె వేసుకున్న అహంకారపు కాస్ట్యూమ్ పటాపంచలై అందం అతడి సొంతమయ్యే సీన్.

దాని రిహార్సల్స్ అప్పుడు, ఆమెకు రెండు రోజులు బాగోలేకపోతే, వేరే

పుస్తకం.నెట్ నిర్వాహకులలో ఒకరైన పూర్ణిమ వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ నిపుణురాలు, ప్రవృత్తిరీత్యా నిపుణురాలైన చదువరి. హైదరాబాద్ నివాసి.

అమ్మాయి చేసింది. ఆ అమ్మాయి కాలు అతడి ఎదను తాకకముందే అతడు తూలిపోయేవాడు. ఆమె కాలుగోరు అతడి చెంపకు చేరక ముందే తల వాల్చేసేవాడు. ఆమె పాదాలు అతడి అరచేతుల్లో గాలిలో ఉంటాయి. వాటిని ముద్దాడేది అతడి పెదవులు కావు, వాటి నీడ.

ఆమెను పరధ్యాన్నంలో నుండి మళ్ళీ ఒకరు బయటకు లాగాల్సి వచ్చింది. కాసేపటికి డిన్నర్ ముగిసింది. ఇన్నాళ్ళకు మళ్ళీ అందరూ కల్సుకున్నందుకు తృప్తిగా నిట్టూర్చి ఎవరి గూటికి వాళ్ళు ఎగిరిపోయారు.

"కాసేపు టైమ్స్ స్క్వేర్‌లో తిరుగుదామా?" అప్పుడే విడిపోవడం ఇష్టం లేని రెండు మనసులూ అడిగిందదే, కొంచెం తటపటాయిస్తూనే.

కళ్ళు జిగేలుమనిపించే నియాన్. భారీగా ఉన్న డిజిటల్ ఎడ్వర్టయిజింగ్ బోర్డులు. మిరుమిట్లు గొలిపే కాంతులతో వీధులన్నీ దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. నల్లని ఆకాశం వెలివేయబడిన దానిలా ఎక్కడో సుదూరంగా ఉంది. కొత్తగా ఒక ఆకాశం ఏర్పడింది, విద్యుద్దీపాలతో. తల ఎటు తిప్పినా వెలుగే! ఆ కాంతుల్లో ఆమె మేను కొత్త ఛాయను సంతరించుకుంది.

దీపం చుట్టూ మూగే పురుగుల్లా మనుషులు ఆ వెలుగుల్లో, హడావుడిగా, తత్తరపాటుగా. చిన్నవి మొదలకుని అన్ని సైజుల కెమేరాలు క్లిక్ మంటూ, వాటి ఫ్లాష్‌లు నేలమీద నక్షత్రాల్లా...

కాసేపు షాపింగ్. కాసేపు నడక. కాసేపు కబుర్లు. కబుర్లలో దొర్లిన కథ ప్రస్తావన, ఆమెకు నచ్చని విధంగా.

"అవునూ! ఇందాకేదో కథ చెప్తూ ఉన్నావ్! ఇంతకీ, ఆమె సమస్యేంటి?"

"సమస్య ఆమెలోనే ఉందని ఎలా నిర్ణయిస్తావ్?"

"అరే! రాయిగా మారింది ఆమె కదా, సమస్య ఆమెదే కదా?"

"ఏం? ఆ స్పర్శలో సమస్యుండచ్చుగా?"

"వాదాలు వద్దుగానీ, పోనీ ఏదోటిలే, తర్వాత ఏమైంది?"

"ఏముంది? ఈ శిలను నేనేలుకోలేను అని వదిలివెళ్ళిపోయాడు."

"తర్వాత?"

"కథ అయిపోయింది. లేదా ఆగిపోయింది."

"ఆర్ యు క్రేజీ!? ఏంటీ కథ అసలు?"

"ఏం ఇది కథ ఎందుక్కాకూడదు?" ఆమె పైకి అనాలని అనుకోలేదు. ఆ ప్రశ్నకు ఎలా సమాధానం చెప్పాలో తెలీక అతడూ ఏం మాట్లాడలేదు. ఆమెలో ఆ ప్రశ్నతో కాస్త అణిగిమణిగి వున్న చీకటి నిద్ర లేచి ఒళ్ళు విరుచుకుంది. రాకాసిలా ఆమెను మింగేస్తుంది ఇంకాసేపట్లో. కానీ ఎదుట అతడున్నాడే? ఈపూట దానికి లొంగకూడదు. ఎలా? ఎలా?

అంతలో ఓ లైఫ్ సైజ్ మికీమౌస్ వచ్చి ఆమెకు షేక్‌హ్యాండ్ ఇచ్చాడు. అతడితో చేయి కలిపింది. అందిన చేయి వదలకుండా మికీ అడుగులు వేయడం మొదలెట్టాడు, ముందు మామూలుగా, తర్వాత లయబద్ధంగా. పక్కనే గిటార్లు మెళ్ళో వేసుకున్న ఓ జంట వాటిని వాయించటం మొదలెట్టారు. సంగీతం మొదలవ్వగానే గుమిగూడినవారంతా మికీ చేతిలో చేయుంచిన ఆమెనే చూస్తున్నారు. కంగారుపడి, జనంలో ఉన్న అతడిని చేయి పట్టుకొని లాగేసింది మధ్యలోకి. మికీ తప్పుకున్నాడు. సంగీతపు వేగంలో అంటీముట్టకుండా డాన్స్ మొదలెట్టినా రాను రాను జోరు పెరిగి ఒక్కప్పటి ఈజ్ వచ్చింది ఇద్దరి మధ్య.

ఊపిరి పీల్చుకోవటం కష్టమయ్యేంత వరకూ ఆ సంగీతం, ఆ నాట్యం ఆగలేదు. ఆగగానే, దూరం నుంచి ఎదురు చూస్తున్న ఇబ్బంది వారిద్దరి మధ్య చటుక్కున దూరింది. ఆలస్యం అవుతోందన్న వంక కూడా దొరికింది.

తిరిగి ఆమెను క్షేమంగా ఆమె ఉంటున్న హొటేల్ దగ్గర దింపి, అతడు వెళ్ళిపోయాడు. ఆ రాత్రీ ఆమెకు నిద్రపట్టలేదు. హొటేల్ గదికున్న కర్టెన్లు పక్కకు జరిపి, బయటకు చూసింది. వీధుల్లో వెలుగు. దూరంగా హడ్సన్ నది చీకటిలోనూ వెలుగుతోంది. ఆమె నదిని చూస్తూ అలానే చాలాసేపు ఉండిపోయింది.

ఓ నెల గడిచాక, అతడి ఇన్‌బాక్స్‌లో ఆమె నుండి ఒక మెయిల్.

డియర్ కార్తీక్,

న్యూయార్క్‌లో ఆ పూట నీకు చెప్పిన కథ అర్థాంతరంగా ముగిసిందన్నావ్ కదా! ఇదిగో, దాని ముగింపు ఇప్పుడు పంపిస్తున్నాను.

భర్త విడిచిన రాకుమారి పరిస్థితి దారుణంగా తయారయ్యింది. మొదట్లో పగలు బాగానే ఉండి, రాత్రి మాత్రమే రాయి అయ్యేది. రానురాను పగలు కూడా బండబారిపోయేది. రాజుగారు చూపించని వైద్యులు లేరు. ప్రయత్నించినా పరిష్కారం లేదు. అయినా గుణం కనిపించలేదు.

అప్పుడు దూరదూరాల నుండి వచ్చిన ఓ ఫకీరు, రాకుమారిని పరీక్షించి, ఏవో మందులిచ్చి ఆమె పగలు బాగుండేలా బాగుజేశాడు. ఆమెను పూర్తిగా మనిషిని చేస్తే కోరుకున్నది ఇస్తానని రాజుగారు ప్రకటించారు. కానీ ఆ ఫకీరు తనకు చేతనైనది మాత్రమే చేయగలననీ, చేయలేనిది ఎంత ప్రయత్నించినా చేయలేననీ విన్నవించుకున్నాడు. వెళ్తూ వెళ్తూ రాకుమారితో ఏకాంతంలో ఇలా చెప్పాడు:

"నిన్నో కాళరాత్రి కాటేసింది. దాని విషప్రభావాన్ని నేను కొంచెమే తగ్గించగలిగాను. తక్కినది తగ్గించాలంటే వైద్యం కోసం నువ్వే వెతుక్కోవాలి. ఎక్కడినుండో తెప్పించడం, ఎవరినో రప్పించడం కాదు. నువ్వు వెళ్ళాలి. ముల్లును ముల్లే తీసినట్టు, నిన్ను మరో రాత్రే కాపాడుతుంది."

ఫకీరు ఇచ్చిన సలహాను పాటిస్తూ ఆమె తన కోటను విడిచి దేశదేశాలు తిరగటం మొదలుపెట్టింది. అలా తిరుగుతూండగా అనుకోకుండా తనని ఒకప్పుడు ఆరాధించిన మనిషిని కల్సుకుంది, ఒక ఊరిలో.

అదొక విచిత్రమైన ఊరు. అక్కడ చీకటి పడగానే, దివ్యశక్తులున్న ఆ ఊరి ప్రజలు వెలుగును సృష్టిస్తారు. సృష్టించడమే కాదు, ఆ వెలుగుతో బోలెడన్ని ఆకారాలను చేస్తారు. చేసి వాటిని మేడలకూ, గోడలకూ వేలాడదీస్తారు. ఆ ఊర్లో రాత్రి కూడా తళుక్కుమంటుంది. అలా తళుక్కుమంటున్న రాత్రిని రాకుమారి రెప్పార్పకుండా సూటిగా చూసింది. అలా చూడ్డంలో ఏదో క్షణాన ఆమెలోని చీకటి ఆ ఊరిలో, ఆ వెలుగులో మాయమైపోయింది.

ఆపై ఆమె మనిషిగా మిగిలింది, పగలూ, రాత్రి కూడా!

రిగార్డ్స్,

రోహిణి.

ఈమాట సౌజన్యంతో

Telugu Doc in Hollywood

Go to any hospital in America and ask for an Indian doctor - sure thing, no problem, you will get one. Go to any Hollywood studio and ask for an actor to play the role of such an Indian Doctor - not so easy! Indian American diaspora has produced many success stories in various walks of life, but Hollywood did not figure very prominently in the Indian American dream. Beautiful and talented actress Sarayu Rao not only aspired to that dream, but made it a reality. Sarayu is the daughter of two prominent scholars of Telugu literature, Velcheru Narayanarao and Nidadavolu Malathi. She has been acting on stage, television and cinema since high school, playing Indian and not-so-Indian characters with élan. Most recently, Sarayu embodied the role of Dr. Sydney Napur on the medical drama series Monday Mornings on TNT cable channel to critical acclaim.

In the continuing tradition of celebrating exceptional achievements of young Telugu Americans, TANA Patrika is very happy to present this personal interview with Sarayu Rao.

***Sarayu Rao**, a native of Madison, WI began acting in high school, performing in musicals such as Pippin, Bye, Bye, Birdie and Oklahoma. She continued to perform in college, getting her BA in Theater Arts from the University of Iowa, while minoring in Spanish. She went on to earn her MFA from The American Conservatory Theater in San Francisco.*

Sarayu has performed at regional theaters throughout the country including playing Belle in ACT's A Christmas Carol, Livia in The Tamer Tamed, at Shakespeare Santa Cruz, and Varya in The Cherry Orchard at Yale Repertory Theatre.

Since arriving in Los Angeles, she has accumulated many TV credits, including recurring roles on the FOX comedy series Sons of Tucson, NBC's Outsourced, CBS's NCIS:LA and TNT's Monday Mornings.

Rao's guest-star credits include Grey's Anatomy, The Bridge, In Plain Sight, Franklin & Bash, Harry's Law, Hawthorne, Life and The Big Bang Theory. Additionally, she was in the feature film Lions for Lambs, directed by Robert Redford.

Welcome to TANA Patrika, Sarayu. Very happy to have you as our special guest for this issue.

Thank you for having me.

Let's get right down to it. Your most recent project- Monday Mornings- a medical drama series on TNT, and you played Dr. Sydney Nupur. Tell us about Dr. Napur. Is she of Indian heritage? Was it identified in the script?

Yes, Dr. Napur was written of Indian descent. The show was based on Dr. Sanjay Gupta's book, Monday Mornings. The character of Dr. Sydney Napur (Sydney Saxena in the book) was written as an Indian-American, who was petite and an Olympic multi-tasker, and was basically married to her career.

She is a ball of frenzied energy. What is your method to bring up that kind of energy?

(Laughs) Yes, she is a ball of frenzied energy! I think I actually have a similar amount of energy so it wasn't all that hard for me to bring up!

All the main people associated with this project are veterans of TV and film -David E. Kelley, Sanjay Gupta, Ving Rhames, Fred Molina to name a few. How was it to be part of this team? Was it intimidating? Tell us about the experience.

I was a little intimidated at first to be working with such heavy-hitters but it turned out to be a truly incredible experience in every way. Everyone we worked with- David E. Kelley, Sanjay Gupta, Alfred Molina and Ving Rhames, were all such experts in their craft and were also so generous and kind and fantastic. They raised the bar for everyone. David E. Kelley's writing is so brilliant, which is always a huge gift for an actor. When the writing is that strong, it makes it so much easier to breathe life into a character. Sanjay Gupta brought such truth to our show. With the combination of his medical expertise and the story lines he brought to the scripts, we were able to have a medical show that was actually believable! As for Alfred Molina and Ving Rhames, they were absolutely brilliant and it was a pleasure to watch such masters of their craft at work. Alfred is hilarious and was always making us all laugh, then the minute the cameras were on, he was a true professional, focused and on point every time. And Ving was always keeping us on our toes. Ving is absolutely fearless, which is what every artist needs. You never knew what he'd throw at you, which was truly thrilling. Ving and I had great chemistry on screen so we had a lot of fun when we had scenes together.

Expanding on the above - what was your experience like from shooting the first pilot episode to say 6th or 7th episode? Was there a major difference in the atmosphere in general? For you personally?

I think the fun part about shooting a full season vs. just an episode is you start getting into a groove. You really get to know the character and you get to dig deep and explore their relationships with the other characters. It's probably one of the most satisfying parts about doing a series.

Was there a particular plot point that you felt was difficult to handle? Most challenging?

No, not really. David's writing is un-

cannily intuitive so the storylines always felt like very natural paths for the character to take. That being said, Sydney's ability to rattle off medical stats and facts in rather long speeches was at times a challenge!

Was there romance in the game for Sydney? Isn't she too busy? Does she consider dating a distraction?

Yes, there was romance. My love interest on the show was Johnny Silverman and I absolutely loved working with him. We had a lot of fun when we'd get to shoot together and we've stayed close friends. It was certainly a challenge for Sydney, though, to be in a relationship. Her number one priority was her career and it was hard for her to learn how to let her relationship be a priority instead. I think if given the time, though she would have gotten there. Eventually.

Tell us a little bit more about your experience with Ving Rhames - any specific examples of this chemistry?

Ving is wonderful. He's engaging and unpredictable and an incredibly generous actor. We had a really fun chemistry and had a great time working together. One of my favorite scenes with him was in an episode where Sydney had dug herself into a hole by meddling in one of her boyfriend's (Dr. Lieberman, played by Jonathan Silverman) cases. There's a scene in Ving's office where his character was trying to help me make up with Lieberman. While we were shooting, Ving would throw something new and hilarious into each take. He had Jonathan and me working overtime to keep straight faces.

You personally have blazed a very non-traditional career track for a Telugu-American Indian young woman. However, as Sydney, you embody that ideal of every Telugu American parent - a daughter who's a successful doctor! Do you see some sweet irony in this? We now have an Indian American Miss America who plans to go to Med School soon. Anything you want to elaborate on Indian American career choices?

(Laughs) Oh yes! The irony did not escape me! Yes, I suppose I have gone quite far off the beaten path. When it comes to this topic, I truly have my parents to thank. I think whether you're passionate about medical school, like our bright and well-spoken new Miss America, or a career in acting, it's important you follow your heart, no matter what your heritage is. If you give it your 150%, you will do well.

What was your experience on Sons of Tucson? Angela was not of Indian heritage was she?

No, Angela was not written of Indian descent. She was just a no-nonsense, feisty woman and I had so much fun playing her. I had a great time on Sons of Tucson! It was one of my favorite shows to work on.

Growing up with parents both of whom are stalwarts in Telugu literature - did this inform your acting in any way?

Absolutely. Everything that surrounds you growing up informs you as a person and therefore as an actor. I can't say that it always directly applies to the characters I play, but certainly all that they are has informed who I am and what I do. I'll always be grateful for that.

What is happening since Monday Mornings - what are your current projects?

It's been a busy, busy year! Most recently I finished shooting a guest star spot on Grey's Anatomy and I've shot a couple other projects

that I'm not allowed to talk about yet. (Laughs)

Well, if you're sworn to secrecy, I guess we have to leave it at that. Thank you so much for taking time out from your busy schedule to chat with us. From TANA Patrika, we wish you all the best in your future projects. We hope to see you in ever more challenging and engaging roles.

Thank you. I appreciate the opportunity. ❀

SEASONS OF MY LIFE

Kamala Kanneganti

TV has been part of my life, part of my growing up, part of who I am. I've grown up with TV. As a child, as soon as I got home from school, the first thing I did was to turn the TV on. I used to know the time each cartoon played on Nickelodeon and Cartoon Network. I knew which channels were worth waking up early for on Saturday mornings. The only way my parents could entice me to finish my homework was to promise an episode of Pokémon afterwards.

In middle school I went through an embarrassing, and perhaps regrettable anime phase. I powered through over 200 episodes of Naruto and finished multiple shorter anime series (most of which were broadcasted only in Japan), while other middle-schoolers hung out at Ghesquiere Park or pestered their older siblings to drive them to The Village. My dad became concerned and banned me from watching anime. I then snuck around and continued watching streams of episodes after he had gone to bed. This was becoming more than just a hobby - it had crossed to an obsession. Luckily, I grew out of it soon.

As I grew up, so did my tastes. I threw aside the cartoons for live action TV shows. My dad eventually introduced me to his favorite series, which we watched together anytime he was at home (a rare occurrence those days, since he traveled for work). I nerded out at this point. I watched all of Star Trek TNG, Wolverine and the X-men, Firefly and The Twilight Zone. While he was away, I watched with my mom, shifting to older sitcoms like Frasier, Seinfeld and News Radio. We weren't into going outside, or sports at the Neighborhood Club, so the only thing we could do together was watch TV. Our obsession around our sitcoms rivaled that of most American families with sports. It was the one topic all of us could discuss, bridging across the generation gap.

Around sophomore year of high school, my tastes shifted again, away from my parents', preferring more contemporary shows. Netflix instant queue and the Internet helped me fin-

ish The Office, 30 Rock, Parks and Recreation, Chuck, Community, Better Off Ted and Futurama. I indulged in binge-watching before the phrase was coined.

TV shows are like reliable friends. They are there for me every week, and have been since I could remember. The characters in a movie have only two hours for growth while TV characters have years. I followed Michael Scott's growth from an inappropriate and selfish boss to a funny and caring friend in The Office. Kenneth from 30 Rock sums it up perfectly, "Nothing ever really changes; the people you care about never leave; and the bad guy always gets what she deserves." It's an idealized version of life, with problems being solved in half an hour, or at the most, in a season.

Even the actors on a TV show are like a family. Unlike having a movie "project," these actors devote a significant part of their lives to their shows. They usually have a lot of input for the show, which lets their own personalities shine through in the show. Even when a show is cancelled, like Firefly, the actors are still invested in the show. Nathan Fillion, the lead actor in Firefly, still replies to tweets about Firefly, a show canceled over a decade ago. He seems to miss the show as much as I do, and he shares the drive we Browncoats (the name for fans of Firefly) have to get the show back on the air.

Whatever series I watch, I end up identifying with the characters, taking their obstacles almost personally. I've more than once mourned the departure of a friend (like Michael Scott in The Office or Tasha Yar from Star Trek), just as I would with the departure of a friend in real life. These shows have lasted longer than many of my friendships. And with instant streaming, I can return to them any time I want! No matter how much I've changed over the years, no matter who is new in my life, no matter who has left, my shows are always there: same bat time, same bat channel.

TV sitcoms are looked upon as the lowest form of acting. They're the fast food alternative to the "real" five-course-meal art of the movies. Even Chevy Chase, who had his own sitcom at one point, quit the show Community stating that "TV sitcoms are the lowest form of acting."

I disagree.

Kamala is a freshman undergrad at the University of Michigan. She is going to be majoring in Neuroscience and is currently working in a lab. She is originally from Grosse Pointe Shores, Michigan.



అమెరికాలో తెలుగు సాహితీసంస్థలు

శ్రీనివాసులు బసాబత్తిన

Detroit Telugu Literary Club - DTLC
Maddipati Krishna Rao

Chicago Sahiti Mitrulu
Mettupalli Jayadev

Toronto Telugu Vahini
Potamsetty Satyam

North Texas Telugu Association Sahitya Vedika
Singireddy Sarada
Adibhatla Mahesh

Temple, Texas - Nela Nela Telugu Vennela
Pokala Suma

Austin, Texas - Nela Nela Telugu Vennela
Mandapati Satyam

Houston Sahitee Lokam
Vanguri Chitten Raju
Chilukuri Satyadev

San Antonio Telugu Sahitya Vedika
Govindaraju Madhava Rao

Telusuna
Kalasapudi Vasundhara
Basavaraju Raghuvarma

అవి 2003లో నేను క్రైస్లర్ నుండి ఫోర్డుకి వచ్చిన రోజులు. ఆఫీసు, అపార్టుమెంటులో కొత్త పరిచయాలు కలుగుతున్న రోజులు. అపుడు పరిచయమయిన స్నేహితుడు ఆళ్ళ గణేష్. నాకు తెలుగు పుస్తకాలు చదవడం ఇష్టమని తెలిసి గణేష్ "మనకి ఇక్కడ ఒక మంచి క్లబ్ ఉంది, ఇందులో మంచి సాహిత్యం చదువుతూ ఉంటాం. ఒకసారి వెళ్దాం పదండి" అని నాకు డెట్రాయిట్ తెలుగు లిటరేచర్ క్లబ్బుని పరిచయం చేసాడు. చిన్నపుడు మా ఇంట్లో ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి వారపత్రికలు బాగా చదివేవాళ్ళం. దాంట్లో వచ్చే మల్లాది వెంకట కృష్ణమూర్తి, యండమూరి వీరేంద్రనాథ్ నవలలు బాగా చదివేవాడిని. ఇదే తెలుగు సాహిత్యం అన్న భ్రమలో ఉన్న నాకు DTLC కొత్త పాఠాలు నేర్పింది.

DTLCలో ప్రతి నెలా చివరి ఆదివారం మధ్యాహ్నం అందరూ కలిసి ఫార్మింటన్ హిల్స్ గ్రంథాలయంలో కలుస్తారు. ఈమధ్యనే నోవైలో కొత్తగా కట్టిన గుడి ప్రాంగణంలో చేసుకుంటున్నారని తెలిసింది. అంతకు ముందే నిర్ణయించుకున్న కథ, కవిత, నవల, వ్యాసం, విమర్శ - ఇలా ఒక రచన మీద తమ అభిప్రాయాలు చర్చిస్తారు. ఆ నెలలో నిర్ణయించబడిన చదువరి తన అభిప్రాయాన్ని ముందుగా చెప్పిన తర్వాత మిగతా సభ్యులందరూ తమ తమ అభిప్రాయాలు చెప్పడం ఈ సభ ముఖ్యోద్దేశం. కథని ఎలా చదవాలో నాకు ఇక్కడే తెలిసింది. కొడవటిగంటి కుటుంబరావు, త్రిపురనేని గోపీచంద్, బుచ్చిబాబు, కాళీపట్నం రామారావు, రావిశాస్త్రి, కేశవరెడ్డి ఇలా ఎందరో అద్భుతమయిన సాహితీకారుల సాహిత్య పరిచయం కలిగింది. ఇక్కడ మద్దిపాటి కృష్ణారావు, ఆరి సీతారామయ్య, నారాయణస్వామి, కన్నెగంటి రామారావు, నందుల మురళీ, మారమరాజు వెంకట్, గోలి శ్రీనివాసరావు,ముప్పిరాల రవి గారి పరిచయం కలిగింది. అపుడపుడూ ఊరిలోకి ప్రముఖ వ్యక్తులు వచ్చినపుడు వారితో ముఖాముఖి కార్యక్రామాలు కూడా చాలా ఆసక్తికరంగా జరిగేవి. ప్రముఖ రచయిత్రి ఓల్గా, గరికపాటి నరసింహారావు, సినీనటులు రమణ మూర్తి, ఉమామహేశ్వరరావు, వాసిరెడ్డి నవీన్, వేల్చేరు నారాయణరావు, చంద్రలత, మేడసాని మోహన్ గారిలాంటి వారెందరో నాకు మధురమైన జ్ఞాపకాలని మిగిల్చారు. ఇటువంటి సభలకు డెట్రాయిట్ చుట్టుపక్కల నుండి సాహితీ అభిమానులు వచ్చేవారు. అలాంటి వారిలో షికాగో నుండి మెట్టుపల్లి జయదేవ్, జంపాల చౌదరిగారు ఉండేవారు.

మెట్టుపల్లి జయదేవ్‌గారు షికాగోలో గత పది సంవత్సరాలుగా షికాగో సాహితీ మిత్రులు సంస్థ తరపున సంవత్సరంలో కనీసం ఎనిమిది సార్లు కలిసి తమకు నచ్చిన సాహిత్యం గురించి చర్చిస్తూ ఉంటారు. ఇక షికాగోకి వచ్చిన ప్రముఖ రచయిత్రులతో ముఖాముఖి అసలుతో పాటు కొసరు లాంటిది అంటారు జయదేవ్ గారు.

2008లో DTLC దశమ వార్షికోత్సవంలో అమెరికా నలుమూలల నుండి డెట్రాయిటుకి సాహితీ ప్రియులు వచ్చారు. ఈ సందర్భంగా టొరంటోకి చెందిన టొరంటో తెలుగువాహిని (www.teluguvahini.com) వారి పరిచయం కలిగింది. మీరందరూ ఒకసారి మా టొరంటో తెలుగు వాహినికి రావాలి అని DTLCని పోతంశెట్టి సత్యంగారు ఆహ్వానించారు. అందరం కలిసి ఒక ఆదివారం డెట్రాయిట్ నుండి టొరంటో బయలుదేరి వారి కార్యక్రమాలను చూడడం జరిగింది. ఆ ఆదివారం శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారి అరికాళ్ళ కింద మంటలు కథాచర్చ జరిగింది. వీరి విశేషమేమిటంటే సభలో కథ చదువుకుని చర్చ ప్రారంభిస్తారు. DTLCలో ఇంట్లో ముందు చదివేసుకుని సభలో దాన్ని చీల్చి చెండాడుతుంటారు. ఇంకొక విశేషం ఏమిటంటే చర్చలు ముగిసాక షడ్రసోపేతమైన భోజనం కూడా ఉంటుంది. కొద్ది నెలల తర్వాత మేము మళ్ళీ ఇంకొకసారి టొరంటో తెలుగువాహినికి వెళ్ళడం జరిగింది. ఈసారి శంకరా భరణం చిత్రం మీద రసవత్తరమైన చర్చను జరిపారు అక్కడి యువబృందం. ఆ చిత్ర విశేషాలను వివరిస్తూ మధ్యలో చిన్న నాటకం ద్వారా సినిమా గురించి చెప్పారు. శ్రీకృష్ణదేవరాయలు రాసిన ఆముక్త మాల్యదను ఒక సంవత్సరం పాటు అందరూ కలిసి చదువుకున్నామని గర్వంగా మాతో చెప్పారు.

2012లో నేను డాలస్ వచ్చిన ఆరునెలల తర్వాత ఇక్కడి ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘానికి చెందిన జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, ఉరుమిండి నరసింహారెడ్డిగారి ద్వారా వారు చేసుకుంటున్న నెల నెలా తెలుగు వెన్నెల గురించి విన్నాను. అప్పటినుండి సింగిరెడ్డి శారదగారి సాహితీబృందంలో నేను కూడా ఒక సభ్యుడినై వారి కార్యక్రమాలలో పాలు పంచుకుంటూ ఉన్నాను. ఈ కార్యక్రమాలు కూడా ప్రతి నెలా ఒక ఆదివారం మధ్యాహ్నం స్థానిక రెస్టారెంటులో జరుగుతాయి. సభకి ఒక ముఖ్య అతిథి ఉంటారు, వారి ప్రసంగం ఒకటి ఉంటుందనమాట. డాలాసులోని సాహితీ ప్రియులు వారికి నచ్చిన అంశం మీద మాట్లాడుతారు లేదా ఒక మంచి పద్యం పాడుతారు. మాసానికో మహనీయుడు శీర్షికన ఆ నెలలో పుట్టిన, గిట్టిన సాహితీకారులని గుర్తు చేసుకోవడం ఒక ఆనవాయితీ. నెల నెలా తెలుగు

శ్రీనివాసులు బసాబత్తిన, వృత్తి సాఫ్టువేరు ఇంజినీరు. తెలుగు కథలు, నవలలు చదవడం బాగా ఇష్టం. చదివిన కథ, నవలల సమీక్షలు తన బ్లాగులో రాసుకుంటూ ఉంటారు. ప్రస్తుతం డాలస్‌లో నెలనెలా తెలుగువెన్నెల జరుపుకునే సాహితీ బృందంలో ఒక సభ్యుడు. కథలు రాయాలని బాగా కోరిక.

వెన్నెల కార్య క్రమాలు ఇప్పటి వరకు ఆగకుండా ప్రతి ఆదివారం గత ఎనభై నెలల నుండీ జరగడం నిజంగా ఒక అద్భుతం! ఈ సాహితీ వెన్నెల ఒక్క డాలసులోనే కాకుండా హ్యూస్టన్, ఆస్టిన్, సాన్ ఆంటోనియో, టెంపిలులో కూడా జరుగుతూ ఉంటాయి. ప్రతి ఆరు నెలలకొకసారి టెక్సాసు వారందరూ కలిసి సాహితీసభను జరుపుకోవడం కూడా ఇంకొక ఆనవాయితీ.

2013 మార్చిలో టెంపిలులో జరిగిన సాహితీసభలకు డాలసు నుండి మా సాహితీబృందం కలిసివెళ్ళడం జరిగింది. ఈ టెంపులుని మేము గుడివాడ అని సరదాగా పిలుచుకుంటాము. గుడివాడలో చక్కని గుడిని కట్టించారు ఆ ఊరు వాస్తవ్యులు. గుడి ప్రాంగణంలో ఉన్న హాలులో సభను చక్కగా జరిపించారు. ఈ చిన్న ఊరిలో వై.వీ.రావు, గిరిజాశంకర్, పోకల సుమగారు ఇంకా కొందరు మిత్రులు కలిసి సాహితీ చర్చలు చేసుకుంటూ ఉంటామని చెప్పారు. సభకొచ్చిన అందరికీ గిరిజాశంకర్‌గారు తన ఆత్మకథని ఉచితంగా పంచి పెట్టారు. ఈ పుస్తకాన్ని చదివేసి "చాలా బాగా రాశారురా, గిరిజాశంకర్ గారు!" అని మా అమ్మగారంటే నేను కూడా చదవడం జరిగింది. గుంటూరు మెడికల్ కాలేజీలో చదువుకున్న రోజులు గుర్తు చేస్తూ ఎండాకాలంలో స్వెట్టర్లు వేసుకుని క్రికెట్ ఆడిన రోజుల గురించి చాలా సరదాగా రాసారు. ఈ సభలో ఆస్టిన్‌కి చెందిన మందపాటి సత్యం, ఇర్షాద్‌గారిని కలవడం జరిగింది. అలాగే శాన్ ఆంటోనియోకి చెందిన తుర్లపాటి ప్రసాద్, గోవింద రాజు మాధవరావుగారిని కూడా కలవడం జరిగింది.

అదే సంవత్సరం అక్టోబరు చివరలో ఆస్టినులో జరిగిన సాహితీ సభకు నేను శాన్ ఆంటోనియో నుండి వెళ్లాను. ఈసారి కూడా టెక్సాసు నుండి అన్ని ప్రాంతాల నుండి సాహితీమిత్రులు వచ్చారు. ఈ సభలో చింతపల్లి గిరిజాశంకర్‌గారు స్వీయ కథల సంపుటి 'సూర్యకాంతం కథలు'ని ఆవిష్కరించారు. మందపాటి సత్యంగారు టెక్సాసులో రెండు సంస్థలను స్థాపించారు. అందులో ఆస్టిన్ తెలుగు సాహిత్య సదస్సు ఒకటి. టెక్సాస్ తెలుగుసాహిత్య సదస్సు రెండోది. ఆస్టిన్ తెలుగు సాహిత్య సదస్సు 1993లో ప్రారంభమయింది. అప్పటినుండి ఇరవై సంవత్సరాల వరకు ప్రతి నెల ఈ సదస్సులు జరుగుతూ వస్తున్నాయి. ఈమధ్య కాలం నుండి రెండు నెలలకొకసారి జరుగుతున్నాయి. సభ మొదటి గంట ఎవరైనా ఒక రచయిత/పుస్తకం/ తెలుగు భాష మీద ప్రత్యేక కార్యక్రమం ఉంటుంది. రెండవ గంట స్వీయ రచనలు కానీ నచ్చిన కవిత లేక కథని చదవడం జరుగుతుంది. ఈ సభలకు ఆస్టిన్ నుండే కాకుండా చుట్టుప్రక్కల ఉన్న డాలస్, టెంపిల్, హ్యూస్టన్, శాన్ ఆంటోనియో నుండి కూడా భాషాభిమానులు వస్తూ ఉంటారు. అపుడపుడూ భారతదేశం నుండి కూడా ప్రముఖ వ్యక్తులు ఈ సభలకు రావడం జరుగుతూ ఉంటుంది.

టెక్సాస్ తెలుగు సాహిత్య సదస్సులు 1998లో మొదలయ్యాయి. ఈ సభలకు కూడా డాలస్, టెంపిల్, హ్యూస్టన్ మరియు శాన్ ఆంటోనియో నుండి భాషాభిమానులు వస్తారు. అప్పటినుండి పై ఐదు ప్రదేశాలలో ఒకచోట, ప్రతి ఆరునెలలకు ఈ సభలు జరుగుతూ వస్తున్నాయి. మందపాటి సత్యంగారు ఆస్టిన్, టెక్సాస్ సభలకు సమన్వయ కర్తగా ఉంటున్నారు. హ్యూస్టనులో చిలుకూరి సత్యదేవ్‌గారు, డాలసులో ఆదిభట్ల మహేష్‌గారు, శాన్ ఆంటోనియోలో గోవిందరాజు మాధవరావుగారు, టెంపిలులో పోకల సుమ గారు సదస్సులు జరుపుకుంటూ వస్తున్నారు.

హ్యూస్టనులో వంగూరి చిట్టెన్‌రాజు, చిలుకూరి సత్యదేవ్‌గారి బృందం కలిసి నెలనెలా తెలుగు వెన్నెల సాహితీసభలు జరుపుకోవడం మనకు తెలిసిందే. గత సంవత్సరం చివరలో శాన్ ఆంటోనియోలో గోవిందరాజులు మాధవరావుగారు సాహితీమిత్రులకు విందు ఇచ్చారు. వీరు కూడా అపుడపుడూ కలుస్తూ తమకు నచ్చిన సాహిత్యం గురించి మాట్లాడి, చర్చిస్తూ ఉంటామని మాధవరావు గారన్నారు. ఈ సంవత్సరంలో జనవరిలో అందరూ కలిసి భాగవతంలోని పోతన పద్యాలు చదువుకోవడం జరిగింది. ఇకపై ప్రతి నెలా ఒకరోజు కలవాలని తీర్మానించారు. ఈ ఫిబ్రవరి నెలలో నన్నయ గురించి మాట్లాడుకుందామని అనుకోవడం జరిగింది.

బే ఏరియాలో ప్రతిభ ఉన్న రచయితలు, కవులు కలిసి వీక్షణం పేరిట ఒక వేదికను ఏర్పాటు చేసుకుని ప్రతి నెలా ఒకరోజు సాటి సభ్యుని ఇంటిలో గడచిన 17 నెలలపాటూ సాహితీసదస్సులు నిర్వహిస్తూ వస్తున్నారు. స్వీయ రచనలే కాకుండా ఇటీవల చదివిన సాహిత్యం గురించి ఈ సభలో మాట్లాడుకుంటూ ఉంటారు. కె.గీత, కిరణ్‌ప్రభ, తాటిపాముల మృత్యుంజయుడు, తల్లాప్రగడ రావు, ప్రఖ్యా వంశీ తదితరులు కలిసి ఈ సాహితీ సదస్సులు జరుపుకుంటూ ఉన్నారు.

న్యూజెర్సీలోని తెలుగు సాహితీసంఘంవారు ప్రతి సంవత్సరం ఉగాది నుండి తమ సమావేశాలు జరుపుకుంటారు. అప్పటి నుండి ప్రతి ఆరు, ఎనిమిది వారాల కొకసారి ఈ సమావేశాలు నవంబరులో వచ్చే థాంక్స్ గివింగ్ పండగ వరకు సాగుతాయి. ప్రతి సమావేశంలో ఇద్దరు లేక ముగ్గురు వక్తలు వారికి నచ్చిన పుస్తకం లేక రచయిత గురించి మాట్లాడడం జరుగుతుంది. కొన్ని సమయాలలో వక్తలను ఆహ్వానించడం జరుగుతుంది. ఇంచుమించు 2010 నుండి బ్రిడ్జివాటర్, న్యూజెర్సీలో ఉన్న శ్రీ బాలాజీ గుడిలో కాశీనాథుని రాధ, భారతి భావరాజు మరియు డా. వైదేహీ శ్రీధర్ గారు ఈ సభలను దిగ్విజయంగా జరుపుకుంటూ వస్తున్నారు.

తెలుగు సాహిత్యముపై మక్కువ, తెలుగుభాషపై అభిమానమూ గల కొందరు మిత్రులు కలిసి 'తెలుసునా' అనే సంస్థను స్థాపించుకున్నారు. నెల కొకసారి (చివరి శనివారమో, ఆదివారమో) ఎవరో ఒకరింట్లో కలిసి సాహిత్య చర్చలు, స్వీయరచనల పఠనాల వంటి ప్రక్రియలతో రెండుమూడు గంటలు గడపడమే వీరి ముఖ్యోద్దేశం. న్యూయార్క్ ప్రాంతంలో ఉన్న తెలుగువారందరినీ వీరు తమ సభలకు ఆహ్వానిస్తూ వారి సాహిత్యదాహాన్ని తీరుస్తున్నారు. వీరి వెబ్‌సైటులో (www.telusuna.org) చాలా స్వీయరచనలు అందుబాటులో ఉన్నాయి. స్వీయరచనలు వీరి వెబ్‌సైటులోకి పంపే సదుపాయం కూడా ఉండడం విశేషం. బసవరాజు రఘువర్మ మరియు కలశపూడి వసుంధర గారు ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు.

అలవోకగా చెక్కిన అపురూప శిల్పాలు
అమరావతి కథలు

జంపాల చౌదరి

ఒక గ్రామమో, ప్రాంతమో కేంద్రంగా వరుసగా కొన్ని కథలు వ్రాయడమనే ప్రక్రియ ఈమధ్యకాలంలో తరచుగా చూస్తున్నాము. ఈ ప్రక్రియకి ఒరవడి చుట్టింది, ప్రతిష్ఠ కల్పించింది, సత్యం శంకరమంచి అమరావతి కథలు. ఆ తర్వాత ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి (గౌతమీ గాథలు), రామకృష్ణారెడ్డి (పెన్నేటి కథలు), నామిని (పచ్చ నాకు సాక్షిగా, మిట్టూరోడి కథలు), ఖదీర్‌బాబు (దర్గామిట్ట, పోలేరమ్మ బండ కథలు), వంశీ (మా పసలపూడి కథలు, దిగువగోదావరి కథలు), తదితరులు ఈ ప్రక్రియకు మరింత ప్రాచుర్యం కలిగించారు.

సత్యం శంకరమంచి

1974-76ల మధ్య ఆంధ్రజ్యోతి వారపత్రికలో వారానికో కథగా వంద వారాలు వరుసగా ప్రచురింపబడిన అమరావతి కథలకు పాఠకుల నుంచి అనూహ్య స్పందన లభించింది. 1978లో ఈ కథలన్నిటినీ ఒక సంకలనంగా నవోదయ పబ్లిషర్స్ (విజయవాడ) ప్రచురించారు. కథలన్నిటినీ బాపు రేఖాచిత్రాలతో అలంకరించగా, ముళ్ళపూడి వెంకటరమణ 15 పేజీల ముందు మాటతో అభిషేకించగా, ఎమ్వీయల్ చివరిలో మారేడుదళం సమర్పించారు. 1979లో ఈ పుస్తకాన్ని కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు వరించింది. పలు ముద్రణలు పొందిన ఈ పుస్తకంలో కొన్ని కథలని ప్రముఖ దర్శకుడు శ్యాం బెనెగళ్ హిందీలో అమరావతి కీ కహానియా పేర దూర్‌దర్శన్‌లో లఘు చిత్రాలుగా అందించారు.

ఈ కథలకు కేంద్రస్థానమైన అమరావతి గుంటూరు జిల్లాలో కృష్ణా తీరాన ఉన్న గ్రామం. శాతవాహనుల రాజధానిగా, వజ్రాయన బౌద్ధానికి అధ్యయన పీఠంగా, చారిత్రకంగా ప్రముఖమైంది. ఈ ఊర్లో అశోకుడు కట్టించిన స్తూపంతో పాటు పంచారామాల్లో ఒకటైన అమరేశ్వరాలయం కూడా ఉంది. రచయిత బాల్యపు రోజుల్లో, అమరావతి వ్యవసాయ వృత్తి ప్రధానంగా ఉన్న ఒక మాదిరి పల్లెటూరు. అన్ని ఊళ్ళలాగే ఆ ఊళ్ళోనూ పలురకాల, వర్గాల, కులాల, మతాల మనుష్యులు, వివిధ మనస్తత్వాలు. పాత పద్ధతుల స్థానంలో కొత్త పోకడలు వస్తున్న సంధి కాలంలో తన మనసుపై ముద్ర వేసిన అనేక విశేషాలను వారానికో కథగా అందిస్తూ శ్రీ సత్యం శంకరమంచి పాఠకులలో చాలా ఆసక్తి రేకెత్తించారు.

కథలన్నీ నిడివిలో చిన్నవే. అచ్చులో మూడు నాలుగు పేజీలు దాటనివే. కొన్ని కథలను లాక్షణికులు కథలుగా గుర్తించకపోవచ్చు. అయితేనేం, ఇవి హృదయాన్ని హత్తుకునే కథలు. మెదడులో ఆలోచనలు రేపే కథలు. పదే పదే చదవాలనిపిస్తాయి. కలకాలం గుర్తుంటాయి. మనసును పిండేస్తాయి. మనసారా నవ్విస్తాయి. అందుకే ఇన్నాళ్ళ తర్వాత కూడా పాఠకులు ఆ కథలను గుర్తుకు తెచ్చుకుంటూ ఉంటారు. స్థల కాలాలకు అతీతమైన ఈ సార్వజనీనత వల్లనే ఈ కథలు అన్ని వర్గాల, ప్రాంతాల తెలుగు పాఠకులను ఆకర్షించాయి. పరభాషలో కూడా దేశవ్యాప్తంగా వీక్షకులను అలరించాయి.

రచయిత ఒక్కడే, కథాస్థలం ఒక్కటే. అయినా కథావస్తువులలోనూ, రచనాశైలిలోనూ విపరీతమైన వైవిధ్యం ఉన్నది. చెప్పిన తీరు, చెప్పిన విషయం ఒకో కథకు ఒకో రకంగా ఉండి, ఒక్క మనిషి ఇన్ని రకాల కథలు ఇన్ని రకాలుగా చెప్పగలడా అని అబ్బురపరుస్తాయి. కొన్ని కథల్లో రచయిత శైలి ఆ అమరేశ్వరుని శిరస్సు నుంచి జారిపడిన గంగలా పరవళ్ళు తొక్కుతూ ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. మరికొన్ని కథల్లో అది కృష్ణమ్మ గలగల. ఇంకొన్ని చోట్ల అది బద్ధకంగా కదులుతున్న నిండుచెరువు నీరు. వరద ఉధృతి, వానలో కృష్ణమ్మ అందం, శివరాత్రి వెచ్చటి చలి, గాలి స్తంభించిన వేసవి ఉక్క బాధ, అమ్మతల్లిలా వచ్చి ఆప్యాయంగా కౌగలించుకొని ఆ బాధని తొలిగించే పిల్లతెమ్మెర ఇచ్చే హాయి ఈ కథల్లో కనిపిస్తాయి.

ఈ కథల్లో కొన్ని స్థలపురాణాల వంటి చారిత్రకమైన కథలు (రాజహంస రెక్కలు విప్పింది, చెట్టు కొమ్మనున్న కథ, ఆఖరు వేంకటాద్రినాయుడు). కొన్ని ప్రాచుర్యంలో ఉన్న జానపద కథలు (అటు నుంచి కొట్టుకురండి). కొన్ని సరదా కథలు (ఎవరు పాడినా ఆ ఏడక్షరాలే, అప్పడాల అసెంబ్లీ). కొన్ని ప్రేమకథలు (వయసొచ్చింది, కాకితో కబురు). కొన్ని జీవనప్రవంతిలో కొద్ది క్షణాలను ఛాయాచిత్రంలా బంధించిన కథలు (స్తంభన, నేనూ మేల్కొనే ఉన్నాను). సమాజంలో వచ్చిన మార్పుల గురించిన కథలు కొన్నయితే (అద్దద్దో బస్సు, భోజనాంతే), సమాజంలో ఉన్న అసమానతలు, అన్యాయాల గురించినవి మరి కొన్ని (సుడిగుండంలో ముక్కు పుడక, అచ్చోసిన ఆంబోతులు, బాకీ సంతతి). కొన్ని కథలు విభిన్నమైన వ్యక్తులు, వ్యక్తిత్వాల గురించినవైతే (ధర్మపాలుడు), ఏ విశిష్టతాలేని వ్యక్తికథ ఒకటి (ఓ రోజెళ్ళిపోయింది). కొన్ని కథలకు అనుభూతి ముఖ్యమైతే (రెండు గంగలు, పున్నాగ వాన), మరికొన్ని తాత్విక ప్రధానమైన కథలు

(నాన్న-నది, *గుండె శివుడికిచ్చుకో*, మట్టి -ఒట్టి మట్టి). కొన్ని కథలు శివాలయం చుట్టూ, మరికొన్ని బుద్ధస్తూపంలో.

ఈ నూరు కథల్లో చెప్పుకోతగ్గ కథలు చాలానే ఉన్నాయి. నాకు బాగా నచ్చిన కొన్ని కథల గురించి స్థూలంగా చెప్తాను. కథ చెప్పమని బలవంతం చేస్తున్న మనవళ్ళకి ఒక తాతగారు చెప్పిన కథ రెండు *గంగలు*. ఇందులో వర్షం ఎలా ఉందో తెలుసా?

"ఇప్పుడు వర్షం నామీద కురుస్తోంది. నాలోంచి కురుస్తోంది. జల్లుజల్లుగా కురుస్తోంది. భళ్ళుభళ్ళుగా కురుస్తోంది. వర్షపు చల్లదనం శిరస్సు నుంచి పాదాల దాక పాకి శరీరంలోని సర్వాణువుల్ని కడిగేస్తోంది. ఆ చల్లదనం నరనరాల్లోకి పరుగులెత్తి వెచ్చగా ఉంది. అది ఎన్ని స్నానాల పెట్టు! ఎన్ని మునకలు దానికి దీటు! వర్షమంతా నామీదే పడాలనిపించింది. నన్ను ముంచెయ్యాలనిపించింది. ఆ సమయంలో నేను నడవటం మానేసి, వొరేయ్! ఆ డొంక మధ్యలో నిటారుగా నుంచున్నారా! కాసేపాగి అక్కడ నుండి బయలుదేరి... రంగా వర్ఘులవారి చేను దాటి అలా కృష్ణ వొడ్డుకి వస్తినిగదా- వరె వరె వరె! అదీ వర్షం.

అంత గొప్ప ప్రవాహంలో సంతత ధారగా వానపడిపోతోంది. నీళ్ళలో నీళ్ళు! ధారలో ధార! ప్రవాహంలో ప్రవాహం! వానచినుకులు కృష్ణలో పడుతుంటే పెద్దక్క ప్రేమగా హత్తుకుంటే వొళ్ళు జలదరించినట్టు, ఆ ప్రవాహం మీద ఓ జలదరింపు, ఓ పులకరింపు. సిగ్గుతో నవ్వినప్పుడు బుగ్గమీద సొట్టలా చినుకు పడ్డ చోట చిన్నగుంట. అంతలో ఆ గుంట మాయం. మళ్ళీ చినుకు. మళ్ళీ గుంట. మళ్ళీ మళ్ళీ చినుకులు. అంతలో మాయమయి మళ్ళీ మళ్ళీ గుంటలు. కృష్ణంతా చినుకులు. కృష్ణంతా పులకరింతలు. ఇసకమీద చినుకులు. కసకస చినుకులు. రేణురేణువుకీ చినుకులు. విసవిస, సరసర చినుకులు. రివ్వుమని, రయ్యిమని చినుకులు..." ఇలా అద్భుతమైన పదచిత్రాలతో సాగుతుంది.

శైలిలోనూ, వస్తువులోనూ ఈ కథకు పూర్తిగా విభిన్నమైన కథ వయసొచ్చింది. అనాథ పిల్లడు బాబిగాడు టైలర్ జోగారావు పంచనచేరి చిల్లర పనులు చేసిపెడుతుంటాడు. ఇంకో అనాథ పిల్ల పోలితో పరిచయమయ్యింది. బట్టలు సరిగాలేని పోలికి ఒక చోళీ కుట్టిపెడదామని వాడు పడ్డ కష్టం మనల్ని మురిపిస్తే, ఆ చోళీ ఆమెకు పనికిరాకపోవడం ఒక విధంగా విషాద మైనా, ఇంకోవిధంగా కాదు. శ్రీశ్రీ రసన అని చెప్పింది ఇటువంటి కథలు కలిగించే అనుభూతి గురించే.

ఓ రోజెళ్ళిపోయింది కథలో పిచ్చయ్యగారు, "...పరుగెత్తే ప్రవాహం అడుగున తెలియకుండా ఈదుకెళ్ళే చేపపిల్లలా, తొణకని సరస్సులో కదలని అలలా, ఆయన జీవితమంతా గడిపాడు. శబ్దాల సంగతి అటుంచి, నిశ్శబ్దంలో పరమ నిశ్శబ్దంగా జీవించాడు. ఆయన ఏవీ సాధించలేదు. తగాదాలు తీర్చలేదు. సమస్యలు చర్చించలేదు. కానీ కాలానికి తెలియకుండా కాలంలో కలిసిపోయి బతికాడు. అది చాలదా? చాలటంలేదు చాలామందికి," అంటాడు రచయిత. ఇలాంటి పిచ్చయ్యగారి గురించి గుర్తుండేలా కథ రాయటం తేలికైన విషయమా?

రాజా వాసిరెడ్డి నాయుడు గురించి వ్రాసినా, ఎలికల బాచిగాడి గురించి వ్రాసినా, రచయిత తన పాత్రలన్నిటినీ సమదృష్టితోనే చూశాడు. ఈ కథల్లోని మనుష్యులంటే రచయితకి ఉన్న గౌరవం, ప్రేమ, సానుభూతి స్పష్టంగా కనిపిస్తాయి. దారిద్ర్యాన్ని ధైర్యంగా పంచుకుని 'తులసి తాంబూలం'తో తృప్తిపడిన పేద దంపతులు, 'ముద్దేలనయ్యా మనసు నీదై యుండ' అని సంగడితో చెప్పలేని కనకాంగి, 'భోజన చక్రవర్తి' అప్పంభొట్లు, తనకేం మిగల్లేదనే బాధ లేకుండా, నలుగురూ హాయిగా తిన్నారని 'తృప్తి' పడే బావగాడు, 'పూలసుల్తాన్', 'ఏడాదికో రోజు పులి' వేషం కట్టే నబీసాయిబు, సోదెమ్మగారికి బొట్టు పెట్టిన పోస్టుమాస్టరు కిష్టప్ప, సామి పెసాదం సామికే పెట్టిన సాంబడు, 'ఏడుపెరగని' కాటికాపరి ఏసోబు వంటి మరపురాని, మరవలేని ఎన్నోపాత్రలు మనకు ఈ కథల్లో కనిపిస్తాయి.

ఇక ఈ కథలలో ఆఖరుది రచయిత ఆ అమరేశ్వరుడికి చేసిన మహా రుద్రాభిషేకం. 'లే తండ్రీ, లే! తలారా తనివితీర స్నానమాడు! స్నానమాడి శాంతించు నరుడా! దీవించు హరుడా! హరహర మహాదేవ! నరహర మహాదేవ!' అంటూ, 'అగాధాలు తవ్వి అంతరంగాలు తొలిచి ఆకాశగంగని పాతాళగంగని కలబోసి ఒకే జాలుగా మళ్ళించి స్వచ్ఛంగా,' తన గుండె పంటగా రచయిత ప్రవహింపచేయటం పాఠకుడికి ఒళ్ళు గగుర్పొడిచే గొప్ప అనుభవం.

అమరావతిలో పుట్టి, ఏలూర్లో బి.ఏ., ఉస్మానియాలో ఎల్.ఎల్.బి. పట్టాలు పొందిన సత్యం శంకరమంచి (1937-1987) చాలా కథలు, నాలుగు నవలలు, ఒక నాటకం వ్రాశారు. వివిధ పత్రికలలో మారుపేర్లతో వ్యంగ్య శీర్షికలు నిర్వహించారు. ఆకాశవాణిలో ఉద్యోగం మొదలుపెట్టాక రచనావ్యాసంగం తగ్గిన నేపథ్యంలో ఆంధ్రజ్యోతి వారపత్రిక సంపాదకుడు పురాణం సుబ్రహ్మణ్యశర్మగారు, 'మీరు అమరావతి కథలు అని ఎందుకు రాయగూడదు,' అని అడగ్గా ఆశువుగా నాలుగు కథలు చెప్పటంతో ఈ ధారావాహిక మొదలయిందట. అమరావతి కథల తరువాత మళ్ళీ పెద్దగా ఏమీ వ్రాసినట్టు లేరు.

తాను చేస్తున్న ఉద్యోగపు చాకిరీ నుంచి తీరిక దొరికినప్పుడు, పత్రిక డెడ్‌లైన్ ఒత్తిడుల మధ్య, వ్రాసినదాన్ని మళ్ళీ మళ్ళీ సానపెట్టే అవకాశం లేకుండా, నూరు వారాలపాటు విరామం లేకుండా, వారానికొకటి చొప్పున వ్రాసిన ఈ కథల్ని ఇంత అపురూప శిల్పాలుగా చెక్కడం సత్యం శంకరమంచి గారికి ఎలా సాధ్యమయిందో!

ఈ పుస్తకంలో ఇంకో విశేషం, ఈ కథలకు దీటుగా బాపు గీసిన బొమ్మలు. ప్రతి కథ సారాన్నీ తన గీతల్లో పట్టుకుని, కథ కలిగించిన అనుభూతికి తన ప్రతిభ తో బాపు మెరుగులు దిద్దడం మన అదృష్టం. ముళ్ళపూడి విశదంగా, వివశంగా వ్రాసిన ముందుమాట మొగమోటపు మెచ్చుకోలు కాదు- పట్టరాని ఆనందం కలిగించిన ఇద్దరు అద్వితీయ కళాకారుల ప్రతిభకు హృదయపూర్వక నీరాజనం. ఈ పుస్తకాన్ని నవోదయా పబ్లిషర్స్ వారు శ్రద్ధగా, అందంగా ముద్రించారు. గత శతాబ్దిలో వచ్చిన గొప్ప పుస్తకాలలో ఒకటిగా కీర్తించబడ్డ ఈ పుస్తకం తెలుగునీ, తెలుగుజాతి జీవనాన్నీ అభిమానించే వారందరూ తప్పక చదువవలసిన పుస్తకమిది.

తెలుగువెలుగు సౌజన్యంతో

ధూర్జటి కాళహస్తీశ్వర శతకం

డా॥ అక్కిరాజు సుందరరామకృష్ణ

ముందటి సంచికలో ధూర్జటి మహాకవి రచించిన శ్రీకాళహస్తి మహాత్మ్యం అనే ప్రబంధ కావ్యములో నుండి భక్త కన్నప్ప అని పేరొందిన తిన్నడి కథను పూర్తి చేసుకొన్నాము. ఈ ధూర్జటిగారే శ్రీ కాళహస్తీశ్వరా అని తన ఇష్టదైవాన్ని సంబోధిస్తూ ఒక గొప్ప శతకాన్ని కూడా వ్రాశాడు. ఆ మకుటాన్ని బట్టి ఇది శ్రీ కాళహస్తీశ్వర శతకమని పేరిట ప్రసిద్ధి చెందింది. అసలు తెలుగుభాష శతకాలకు పుట్టినిల్లు. అందులో మన శతకకారులు ఎన్నెన్నో చక్కటి విలువైన మాటలు చెప్పారు. చమత్కారాలు చేశారు. అయితే, ధూర్జటివారు వ్రాసిన ఈ శతకం బహు విలక్షణమైనది. భక్తి, శృంగారము, వైరాగ్యము - ఈ మూడు భావనలూ ముప్పేటలుగా, అతి లోతైన తాత్త్విక చింతనతో, గొప్ప ప్రౌఢిమతో చెప్పనదీ శతకం.

ఈ కాళహస్తీశ్వర శతకాన్ని ధూర్జటి అవసానదశలో వ్రాశాడా? లేక మహాత్మ్యం కన్నా ముందే వ్రాశాడా? అనే విషయంలో భిన్నాభిప్రాయాలు ఈనాటికీ వెళ్లబుచ్చుతున్నారు కొందరు సాహిత్యవిదులు. ముందు, వెనుకల మాట అవతలకు పెడితే, ఈ శతకానికున్నంత ప్రాచుర్యం (ముఖ్యంగా శివ భక్తిపరమైన వాటిల్లో) మరే ఇతర శతకాలకూ కనబడదు. ఈనాటికీ, ఎవడు పరమేశ్వరుణ్ణి శతకం వ్రాసినా, ఇతని ప్రభావం నుండి తప్పించుకోవడం దుర్లభం. శివస్తుతి (తెలుగులో) అనగానే ముందు మన కళ్లెదుట ధూర్జటే ప్రత్యక్షమవుతాడు. బాగా ప్రచారంలో ఉన్న పద్యాలను నేను విడిగా ఉటంకించాల్సిన పనిలేదు. అయితే ధూర్జటి మాత్రం ఆ భావాలన్నింటినీ స్వతంత్రంగానే వెలయించాడా? ఇదంతా అతని కల్పన మేనా? అంటే కానే కాదు. ప్రతి శతక కవీ సంస్కృత సాహిత్యంలోని మహాకవుల సంస్కృత మహాకవుల భావాలను, తమ స్వంతం చేసుకొన్న అద్భుతమైన భావప్రకటనలు చేసిన వాళ్లు తెలుగు సాహిత్యంలో కోకొల్లలు.

శంకర భగవత్పాదుల శివానందలహరికీ ఈ కాళహస్తీశ్వర శతాకానికీ చాలా దగ్గర పోలికలున్నాయి. జీవన్ముక్తికి పరమాత్మ చింతన, శరణాగతితో కూడిన భావన పరమావశ్యకంగా మన కవులందరూ చెప్పిన వాళ్లే. ఇక పరివ్రాజకులూ, పరమహంసల రచనల సంగతి సరేసరి.

> మార్గావర్తిత పాదుకా పశుపతే రంగస్యకూర్చాయితే
> గండూషాంబు నిషేచనం పురరిపోర్దివ్యాభి షేకాయతే
> కించద్భక్షిత మాంస శేషక బలం నవ్యోపహారాయతే
> భక్తిః కిం నకరోత్యహో వనచరో భక్తావతం సాయతే!

శివానందలహరి, 63 శ్లోకం

జీవన్ముక్తికి భక్తే మార్గం. ఈ పై శ్లోకానికి నూటికి నూరు శాతం సరిపోయే పద్యాలు మనకు ఈ కాళహస్తీశ్వర శతకంలో కనబడతాయి అని నేను విడిగా చెప్పాల్సిన పనిలేదు. ధూర్జటి నిస్సంశయంగా అగ్రేసరులైన తెలుగు మహాకవులలో ఒకడు. ఈ ధూర్జటి మనుమడు కుమార ధూర్జటి అని, అతని కొడుకు లింగరాజనీ ధ్రువీకరించారు మనవాళ్లు. ఈ లింగరాజు కొడుకు వేంకటరాజు. 'రత్నావళీ పరిణయ' కావ్యకర్త. ప్రతివాడి పేరుకీ చివర రాజు అని కనబడుతుందని, ధూర్జటి వంశీకుల్ని రాజులనో, లేక వేరే రాజులనో భ్రమపడకండి. నియోగి కుటుంబాలలో చాలామందికి ఇండ్ల పేర్లలోనూ, కవుల పేర్లలోను కూడా రాజ శబ్దం వినబడుతుంది, కనబడుతుంది. ఈ వేంకటరాజు (ధూర్జటి మహాకవి మునిమనుమడి పద్యం) ఉటంకించి తీరాలి.

పటుగంగాలహరీ తరంగ సమశుంభ(త్ప్రౌఢతాంచత్కళా
ఘటనుం బాద వినమ్రకృష్ణ వరరాడ్గం భీర కోటీరవి
స్ఫుటరత్నద్యుతి పాటలీకృత పదాంభోజాయ సర్వజ్ఞ ధూ
ర్జటినింగొల్చెద నస్మదీయకుల కర్తన్ భక్తిరంజిల్లగన్!

అష్ట దిగ్గజాలలో రాయల కొలువులో ఎవరున్నారో, ఎవరు లేరో మనకిప్పుడు అవసరం లేదు. కానీ ధూర్జటి మాత్రం ఉన్నాడు అని పై పద్యం వలన తెలుస్తున్నది. ధూర్జటి మహాకవి తన జీవితంలో సకల భోగాలు అనుభవించి విరక్తి చెంది, విశ్వేశ్వరుడైన శ్రీకాళహస్తీశ్వరుని శరణుజొచ్చి, సర్వం శివమయంగా భావించి, భక్తి వేదాంత మార్గంలో ఆ స్వామి సన్నిధిలోనే గడిపి ముక్తి పొంది ఉంటాడనేది నిర్వివాదాంశం. తన అనుభవాల నన్నింటినీ ఈ కాళహస్తీశ్వర శతకంలో రంగరించాడు. మొట్టమొదటి పద్యంలోనే వైరాగ్య వాసనా విలసితమైన పద్యంతో ప్రారంభించాడు. ఈశ్వరా! నీ కృపావేశ లబ్ధిచే జ్ఞానోదయ మైందంటున్నాడు. అంతేచాలు. నిన్ను తెలుసుకున్నాను. నాలో ఉన్న చీకట్లు తొలగి పోయేటట్లు చేశావు. నీకు చాలా ఋణపడి ఉంటానంటున్నాడు. ఏదో ఒక వెర్రి ఆనందం, ఆవేశం ఆవహించినప్పుడు మాట్లాడే వైనం మనకు ఈ మొట్టమొదటి పద్యంలోనే కనబడుతుంది.

శ్రీ విద్యుత్కవితాజవంజవ మహాజీమూత పాపాంబు ధా
రా వేగంబున మన్మనోబ్జ సముదీర్ణత్వంబు గోల్పోయితిన్
దేహీ! నీ కరుణా శరత్సమయమింతే చాలు, చిద్భావనా
సేవం దామరతంపరై మనియెదన్ శ్రీ కాళహస్తీశ్వరా!

తా॥ ఓ శ్రీకాళహస్తిలో వెలసిన స్వామీ! ఈశ్వరా! ఈ సంసారమొక మహా మేఘం. క్షణికాలైన సంపదలు దానియందలి మెరుపులు. ఆ మేఘం పాపాలను కుండపోతగా కురిపించింది. ఆ వర్షపు ఒత్తిడికి నా మనఃకమలం నలిగి శోభా విహీనమైపోయింది. ఈ స్థితిలో నామీద నీకు దయగలగడం నా పాలిట 'శరదాగమనం' వంటిదే.

ఎంత గొప్ప భావన. సంప్రదాయంగానే 'శ్రీ'కారంతో ప్రారంభం చేశాడు. శకార, రకార, ఈకార యుక్తమైన 'శ్రీకారం' సకల శుభప్రదం అనీ, సకలవాంఛా పరిపూర్తి హేతువనీ తెలుగు కవుల నమ్మిక.

ఈ పద్యంలో తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే జీవితం అనేది నిజంగానే వానరాకడ - ప్రాణంపోకడ! ఏనాటికైనా ఎవడైనా ఆ పరమేశ్వరుణ్ణి నమ్ముకోవాల్సిందే! ఆయనే కరుణించాలి. ఆ కరుణ లేశమైనా చాలు, అదే పదివేలు, అని నొక్కి చెబుతున్నాడు ధూర్జటి మహాకవి.

తెలుగు సాహిత్యంలో (ముఖ్యంగా శతక వాఙ్మయంలో) రాజదూషణ బాగా చేసిన వాళ్లల్లో కూడా ఇతనిదే ప్రథమస్థానం. ఇదే శతకంలో, రెండవ పద్యంలోనే ఎలా అంటున్నాడో గమనించండి. అంటే, జీవితం అంతా ఒకే భావనతో, ఒకే దశతో గడవదు. ఆ రాజుల కొలువులోనే ఉంటూ, ఆ రాజుల ఆశ్రయంలోనే సర్వభోగాలూ అనుభవిస్తూ, మళ్లీ ఆ రాజులనే ఇలా అనడంలో ఆంతర్యం ఏమిటో మరి? నిజానికి, మనస్సు స్వాస్థ్యం కోలుపోయినప్పుడు ఏదేదో మాట్లాడుతుంటాం, లేదా వ్రాస్తూ ఉంటాం.

వాణీవల్లభ దుర్లభంబగు భవద్ద్వారంబునన్ నిల్చి ని
ర్వాణ శ్రీ చెఱపట్ట జూచిన విచారద్రోహమో నిత్యక
ళ్యాణ క్రీడల బాసి దుర్దశల పాలై రాజలోకాధమ
శ్రేణీ ద్వారము దూరజేసితివి పో శ్రీ కాళహస్తీశ్వరా!

తనకున్న 'పేరాస'యే పూర్వాశ్రమంలో రాజాధముల్ని కొలవడానికి గల కారణం అంటున్నాడు ధూర్జటి. 'ఓ కాళహస్తీశ్వరా! బ్రహ్మకైనా పొందుటకు సుసాధ్యం కాని మోక్ష లక్ష్మిని వశం చేసుకోవాలనే దాని యొక్క అపరాధ ఫలితమే కాబోలు, నీవు నన్ను శుభాలకు దూరంజేసి, కష్టాలపాలొనర్చి, అనేకమంది రాజుల వాకిళ్ల మెట్టి, వారిని యాచించేటట్లు చేశావు,' అంటున్నాడు. ఆ పరమశివుడు తన ద్రోహ చింతనకు తగిన శిక్షే విధించా డన్నట్లు ఊరట చెందుతున్నాడు. 'రాజలోకాధమ' అంటు న్నాడంటే, కవి ధూర్జటి మనస్సుని, అందరూ గాదుగాని, ఎవడో బాగా కలత పెట్టేటట్లు ప్రవర్తించాడు. ముందు ముందు పద్యాలలో ఇంకా ఘోరంగా తిట్టడం కనిపిస్తుంది. రాజుల్ని 'దుర్భీజ శ్రేష్టులు' అనడం కూడా కనిపిస్తుంది. ఏది ఏమైనా, రాజదూషణకు దిగడం గమనిస్తాం! ఎన్నో దుర్దశల పాలయ్యానని స్వయంగా తానే చెప్పుకోవడం కూడా కని పిస్తున్నది. మొత్తానికి చాలా పరివర్తన కలిగిన తర్వాతనే, ఇటు వంటి పద్యాలను (శతకాన్ని) వ్రాసి ఉంటాడని అనిపిస్తున్నది. భక్తి-వేదాంత- వైరాగ్య-శృంగార భావాలన్నిటికీ ఈ శతకం నెలవు. జగన్మిథ్య అని తెలిసి కూడా మానవుడు మోహమనే భ్రాంతితో శివుడి యందు మనస్సును ఎలా లగ్నం చేయలేక పోతున్నాడో చాలా చక్కగా వివరిస్తున్నాడు తరువాతి పద్యం లో ధూర్జటి.

అంతా మిథ్య తలంచి చూచిన నరుండట్లౌటెరింగిన్
సకాంతల్ పుత్రులు నర్థముం తనువు నిక్కంబంచు
మోహార్ణవ
భ్రాంతింజెంది చరించుగాని పరమార్థంబైన నీ యందు, తా
చింతాకంతయు చింతనిల్పడు గదా శ్రీకాళహస్తీశ్వరా!

కంటికి కనిపించే ఈ జగత్తంతా అసత్యం. కనిపించని పరమార్థ స్వరూపం శివుడొక్కడే సత్యం. 'బ్రహ్మసత్యం, జగన్మిథ్యా'- ఇక్కడ అన్వయించుకోవాలి. మానవుడు ఈ సత్యాన్ని స్వానుభవం ద్వారా అనుదినం తన కండ్లెదుట చూస్తున్నా మాయకు లోనై ఆలు, బిడ్డలు, తనువు, ధనం- ఇవే శాశ్వతాలని భ్రమిస్తున్నాడు. మోహం అనే సముద్రంలో పడి కొట్టుకుపోతున్నాడు. ఒక్క క్షణకాలం అయినా శివుణ్ణి స్మరించలేకపోతున్నాడని వాపోతున్నాడు. ఈ తరుణంలో జగద్గురువుల శ్లోకం కూడా గుర్తుకు రావాలి.

కౌతే కాన్తా కస్తే పుత్ర స్సంసారో యమతీవ విచిత్రః
కస్యత్వం వాకుత ఆయాతః తత్త్వంచిన్తయ తదిహభ్రాతః

ఏది ఏమైనా, శతకారంభంలోనే ధూర్జటి మహాకవి భక్తితో పాటు వేదాంత ధోరణిని కూడా జోడించి, ఆలోచనా త్మకమైన ధోరణితో చదువరులకు ఒక వింత ఆనందాన్నీ, పరమార్థాన్నీ ప్రసాదించాడు.

అసలు జగత్తే 'శివమయం' అని భావించినవాడికి ఇటువంటి ఊహలు, ఆలోచనలూ రావడంలో అసంగత మేముంది? ఆశ్చర్యమేముంది? అంతా సవ్యమే!

గోదావరి పరిసరాల్లో...

దాసరి అమరేంద్ర

సుమారు నలభై ఏళ్ల క్రితం కాకినాడ ఒదిలి ఉద్యోగం కోసం ఢిల్లీ నగరం చేరినపుడు చేసిన మొట్టమొదటి పని- ఎర్రకోట, కుతుబ్ మీనార్ వంటి వాటిని ఒకటికి రెండుసార్లు చూడటం... అలా వెళ్లినపుడు తీసిన ఫోటోలను చూసి నాతోబాటు కొత్తగా ఉద్యోగంలో చేరిన సహచరుడు అడిగాడు.

"అరెఁ! ఇదెక్కడి ఫోటో? చాలా బావుందే!"

అతను ఢిల్లీలో పుట్టి పెరిగినవాడు. చాందినీ చౌక్ నివాసి. పక్కనున్న ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ చేసిన మనిషి.

"రెడ్ ఫోర్ట్. ఒకప్పుడు నెమలి సింహాసనం అలంకరించిన వేదిక ఇది," చెప్పాను. అక్కడ పుట్టి పెరిగి, పక్కనే ఉన్న చరిత్ర విషయంలో అంత నిర్లిప్తంగా ఎలా ఉండగలిగాడా అని ఇప్పటికీ ఆశ్చర్యపడుతూనే ఉంటాను!

★ ★ ★

అతన్ని అనడం ఎందుకూ! అలాంటి 'బ్లయిండ్ స్పాట్స్' నాలోనూ ఉన్నాయి.

"ఏవిటి? కాకినాడలో అయిదేళ్ల పై చిలుకు ఉన్నారు. దాక్షా రామం చూడలేదా? కోటిపల్లి గోదావరి? ఫ్రెంచితనపు యానాం? అన్యాయం! మళ్లా ప్రపంచమంతా తిరిగానంటారు," మందలించారో ఏడాది క్రితం మిత్రులు, రచయిత వాడ్రేవు వీరలక్ష్మీదేవి. నిజమే అవన్నీ చూద్దాం, చూద్దాం అనుకొంటూనే దశాబ్దాలకు దశాబ్దాలు గడిచి పోయాయి.

"కాకినాడ రండి, నేను తీసుకు వెళతాను. వాటితోబాటు మంచి మనుషుల్ని చూపిస్తాను. 'పల్లిపాలెం' అనే ముచ్చటైన పల్లెటూరు చూపిస్తాను. రండి," ఆహ్వాన అభయహస్తం ఇచ్చారు వీరలక్ష్మి- వరాలిచ్చే లక్ష్మిలా.

వెళ్లాం, 2013 ఫిబ్రవరిలో.

కాకినాడలో బయల్దేరి దాక్షారామం, అక్కడ్నించి కోటిపల్లి, పల్లి పాలెం, ఆపైన యానాం, తిరిగి కాకినాడ వస్తూ కోరంగి మడ అడవులూ- సాయంత్రానికి కాకినాడ చేరడం- స్థూలంగా ఇదీ మేం అనుకొన్న కార్యక్రమం. అంతా కలిసి సుమారు వంద కిలోమీటర్లు. నాలుగు గంటలు ప్రయాణానికీ, మరో తొమ్మిది, పదిగంటలు ఆయా ప్రదేశాల్లో గడపడానికీ ఉంటాయని మా అంచనా!


గాంధీనగర్ పార్క్‌లో ఉషోదయం

కాకినాడలో నేను ఇష్టపడే ప్రదేశాల్లో గాంధీనగరం పార్కు ఒకటి. అక్కడ గాంధీగారి విగ్రహం గంభీరంగా బావుంటుంది. ఆయన మీద నాకు నమ్మకమూ, భక్తీ లేకపోయినా గౌరవం ఉంది. మరికనే? ఆనాటి నా కార్యక్రమం గాంధీగారి విగ్రహం దగ్గర మొదలయింది. సూర్యోదయానికి మరో పావుగంటా ఇరవై నిమిషాలుంది. ఆకాశమంతా అరుణకాంతులు. ముత్యాలముగ్గు రావు గోపాలరావు ఆవహించే లోగానే నాలుగయిదు ఉషాచిత్రాలు తీసి వీరలక్ష్మిగారింటికి.

కొత్త స్విఫ్ట్ కారుతో ఆవిడ సిద్ధంగా ఉన్నారు. ఉదయం ఆరున్నరా, ఏడూ! నేనే తోలరిని.

మేవిద్దరమే గాకుండా మా టీంలో వీరలక్ష్మిగారి చిర కాలపు బెస్టు ఫ్రెండు నాగభట్ల సంధ్యగారు కూడా చేరారు. చింతలూరి ఆయుర్వేద నిలయం వారి మనుమరా లావిడ. ఇంగ్లీషు టీచరు. స్నేహశీలి. నేను కాకినాడ ఎప్పుడు వెళ్లినా వీరలక్ష్మిగారంత ఆప్యాయంగా ఈవిడా పలకరించి కాలం గడుపుతారు.

★ ★ ★

దాసరి అమరేంద్ర ప్రధానంగా ప్రకృతి ప్రేమికుడు. అందుకే యాత్రలంటే ఇష్టం. తను చేసిన యాత్రలన్నిటినీ యాత్రాస్మృతులుగా మలిచి, పుస్తకాలు ప్రచురించారు. కథలు రాశారు. 'శేఫాలిక' కథల సంపుటి ప్రచురించారు. నివాసం కొత్త ఢిల్లీ.

కాకినాడ నుంచి ద్రాక్షారామం సుమారు ముప్పై కిలో మీటర్లు. గంట ప్రయాణం.

ఊరు దాటి జగన్నాథపురం పక్కగా బయటపడినా మరో పది కిలోమీటర్ల దాకా రోడ్ల మీద నగరపు సందడి. ఉదయం కాబట్టి చికాకు కలిగించని ట్రాఫిక్కు. అడపా దడపా గడపబోయే చక్కటి దినాల ప్రివ్యూలా పచ్చని పొలాలు.

తంజావూరు, చిదంబరాల స్థాయిలో ఊహించుకున్నానేమో చూడగానే గుడి చిన్నగా అనిపించింది. వెంటనే సర్దుకొని అన్నవరం, తిరపతిలతో పోల్చాను. సరితూగింది. మనసు సమాధానపడింది.

సుమారు వెయ్యి సంవత్సరాల క్రితం కట్టిన గుడి. క్రీస్తు శకం 800లో ఆరంభమై పదకొండో శతాబ్దంలో నిర్మాణం ముగిసిందట. 'చోళచాళుక్య శిల్పరీతుల సమ్మేళనం' అంటారు అనుభవజ్ఞులు. భీమేశ్వరుని ఆలయం, మాణిక్యాంబ శక్తిపీఠం. పంచ ఆరామాలలో ఒకటి. 'దక్షిణ కాశి'గా ప్రసిద్ధి. ఎనిమిది అడుగుల స్ఫటిక లింగం అక్కడి విలక్షణత. 'ఒక్క రాత్రిలో దేవతలు కట్టారీ గుడి. తెల్లవారేసరికి అల్లదిగో ఆపక్కనున్న గోడ పూర్తవలేదు. దాన్ని అలాగే వదిలేసి వెళ్లిపోయారు దేవతలు. అప్పటికీ ఇప్పటికీ ఆ గోడ అసంపూర్ణంగానే ఉండిపోయింది. పూర్తి చేద్దామని ఎన్నిసార్లు ఎంతమంది ప్రయత్నించినా గోడ నిలవలేదు...' అన్నది స్థానిక పురాణం. చక్కని కథ!

కథలూ, చరిత్రా ఎలా ఉన్నా అక్కడ వాతావరణం మాత్రం 'అనిర్వచనీయ ఆనంద' హేతువు.

పరిసరాల్లో 'పారుతోన్నట్లున్న' సప్తగోదావరి తటాకం... విశాలమైన ఆలయ ఆవరణ. చక్కని శిల్పాలు... చల్లని గాలి... మంచి స్నేహితులు... గుడి అంతా చూసి పక్కనున్న మండపంలో కూర్చుని కబుర్లలో పడ్డాం.

''దేవదానవ యుద్ధంలో తారకాసురుడికీ కుమారస్వామికీ ముఖాముఖి అయింది. ఎన్నిసార్లు తారకుడిని ఖండఖండాలుగా చేసినా అవి తిరిగి జోడి పడటంతో కుమారస్వామి హతాశుడయ్యాడు. 'తారకుని మెడలోని శివలింగాన్ని ఛేదించే దాకా నువ్వు తారకుడిని సంహరించలేవు,' అని రహస్యం చెప్పాడు విష్ణుమూర్తి. ఆగ్నేయాస్త్రంతో శివలింగాన్ని ఛేధించి కార్యాన్ని సాధించాడు కుమారస్వామి. 'అలా ముక్కలైన శివలింగం తిరిగి పూర్ణరూపంలోకి రాకుండా అవి ఎక్కడెక్కడ పడ్డాయో అక్కడ ఆరామ ఆలయాలు నిర్మించాలి,' అని కూడా చెప్పాడట విష్ణువు. అలా వచ్చినవే పంచారామాలు. ద్రాక్షారామం (సూర్యుడు), అమరారామం (అమరావతి-ఇంద్రుడు), సోమారామం (భీమవరం-చంద్రుడు), క్షీరారామం (పాలకొల్లు-విష్ణువు), కుమారారామం (సామర్లకోట-కుమారస్వామి)- ఇవీ అలా వచ్చిన పంచారామాలు,'' కబుర్ల మధ్య వివరించారు సంధ్య.

* * *

గుడి చూడటం, చరిత్ర వినడం, వాతావరణాన్ని మనసులోకి ఇంకించు కోవడం- ఉదయం పది దాటింది.

ఈలోగా పల్లిపాలెం నుంచి మధునాపంతుల వెంకట

భీమేశ్వరాలయం, ద్రాక్షారామం

చలపతిగారు వచ్చి మాతో చేరారు.

మాతోబాటు ఉండి కోటిపల్లి మీదుగా పల్లిపాలెం తీసుకు వెళ్లడానికీ, ఆ పైన కూడా రోజంతా గడపడానికీ తనకుతానే డ్యూటీ వేసుకొన్నారాయన. పల్లిపాలెంలో ఆరెంపీ డాక్టరు. ప్రసిద్ధ కవి మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి గారి తమ్ముడి కొడుకు. సాహిత్యమూ, సంఘమూ, జీవితమూ అంటే నిబద్ధత ఉన్న మనిషి.

ద్రాక్షారామం నుంచి కోటిపల్లి పది కిలోమీటర్లు. గోదావరి తీరపు సుప్రసిద్ధ గ్రామం. సాంకేతిక దృష్టితో చూస్తే కోనసీమకు చెందకపోయినా ద్రాక్షారామం- కోటిపల్లి దారిపొడవునా కోనసీమ పరిమళాలు పుష్కలం. ట్రాఫిక్కులేని రహదారి. తోడుగా కాకినాడ- కోటిపల్లి రైలుమార్గం. అక్కడక్కడ చెరువులు, కొబ్బరులు, వంశీగారి కోటిపల్లి రైలు ప్రయాణం జ్ఞాపకాలు- బావుంది.

విశాలమైన గోదావరి పాయ. కోనసీమకు సరిహద్దు. ఆ పాయ సాగిసాగి మరో ఇరవై పాతిక కిలోమీటర్లు యానాం మీదుగా ముందుకు వెళ్లి భైరవలంక దగ్గర బంగాళాఖాతంలో కలుస్తుంది. కోటిపల్లి దగ్గర రేవు, రేవు దగ్గర సోమేశ్వరస్వామి గుడి, నది అవతల నదిలోకి చొచ్చుకు వచ్చినట్లు ఉన్న ఐనవల్లి లంక ఫెర్రీపాయింటు, ఆ పాయింటు నుంచి ధీమాగా సాగిపోయే ముక్తేశ్వరం రోడ్డు. కోటిపల్లి-ఐనవల్లిల మధ్య తిరుగాడుతోన్న బడాబడా పడవలు. ఓ అరగంట! గంట పదకొండు.

* * *

మరుసటి మజిలీ పల్లిపాలెం. 'పల్లికి పోదాం, ఊరును చూద్దాం ఛలో ఛలో...' అంటోంది మనసు.

అంతా కలిసి ఇరవై కిలోమీటర్లు... పన్నెండు లోపల ఊరు చేరాం.

చిన్న ఊరు. నాలుగువేల జనాభా. హైస్కూలు వరకూ ఉంది. రహదార్లకు పెడగా ఉన్నా బస్సు సౌకర్యముంది. డెల్టా పరిసర గ్రామం. సారవంతమైన నేల. ఎటు చూసినా పచ్చని పొలాలు. మురిపించే జీవకళ.

చలపతిగారే మా హోస్టు. వారి శ్రీమతి నళినిగారు ఆప్యాయంగా పలకరిం చారు. వెంటనే సొంత ఇంటి భావన.

యానాం నివాసి, సహృదయ రచయిత దాట్ల దేవదానంరాజు గారు వచ్చి మా బృందంతో కలిశారు.

అలాగే మిత్రులు జగన్నాధరావు, రవి కూడా వచ్చి చేరారు. ఒకరు జిల్లా పరిషత్ ఉద్యోగి. రవి పంచాయితీరాజ్‌లో. ఇలాంటి యాత్రల్లో ఇది సర్వ సాధారణంగా కూడిపడే మిత్రబృందమట. 'పది మందికోసం' ఈ బృందం జీవ లక్షణం.

''ఇదిగో ఈ మామిడిచెట్టు కిందకే మధునాపంతులవారు 'ఆంధ్ర పురాణం' రాశారు,'' మురిపెంగా చూపించారు చలపతి. ''ఆయన పనిచేసింది రాజమండ్రి

వీరేశలింగం పాఠశాలలోనే అయినా, సెలవులొచ్చాయంటే వెంటనే ఇక్కడ వాలి తన రచనా వ్యాసంగంలో మునిగిపోయేవారు," వివరించారాయన. ఆంధ్రచరిత్రను పురాణంగా చెప్పుకొచ్చిన గ్రంథం 'ఆంధ్ర పురాణం.' 'రాజతరంగిణి' అంటూ కాశ్మీర దేశ చరిత్రను అలనాడు రాసిన మహానుభావునితో ఈయనను పోల్చి అభిమానులు 'ఆంధ్ర కల్హణ' బిరుదు ఇచ్చారాయనకు. 'ఆంధ్రి' అన్న పత్రికను కూడా కొంత కాలం పాటు ఈ పల్లిపాలెం నుంచే నడిపారు ఆయన. డెబ్భైరెండేళ్ల వయసులో 1992లో పోయారట.

'మధునాపంతుల' కుదురులోని ఓ యువకుడు మధునాపంతుల కీర్తి రాజకిరణ్. నలభై ఏళ్లు. హైదరాబాద్‌లో ఓ చిన్న సాఫ్ట్‌వేర్ సంస్థకు అధిపతి. పల్లిపాలెం మనిషి. ఊరంటే ఆయనకు విపరీతమైన ప్రేమ. మధునా పంతుల వారంటే కొండంత గౌరవం. ప్రేమా గౌరవాల సంగమంతో 2006లో కిరణ్‌గారు 'మధునాపంతుల ఫౌండేషన్' స్థాపించారట.

ఫౌండేషన్ తరఫున 2006 నుంచి ఓ స్కూలు నడుపుతున్నారు. ఆ స్కూలుకు వెళ్లాం అందరం.

ఒకటో క్లాసు నుంచి ఐదు వరకూ- క్లాసుకు పాతిక మంది. అంతా కలిసి నూట పాతిక. పదిమంది టీచర్లు. బలహీనవర్గాల వారి పిల్లలను దృష్టిలో పెట్టుకొని నడుస్తోన్న స్కూలు. బలహీనత సంగతి గతం. ఇపుడు పిల్లల కళ్లల్లో పుష్కలంగా కాంతులు- ఓ అరగంట పిల్లలతోనూ, టీచర్లతోనూ.

రోజు మనదవ్వాలేగానీ అడుగడుగునా అందాలూ, అబ్బురాలూ అడ్డుపడవూ!

అదిగో అలాంటి అందమే ఊరికి కొంచెం చివరన ఉన్న అతిథి గృహం.

రెండు వందల గజాల స్థలం. అంతా పువ్వులూ, మొక్కలూ, చెట్లు, పచ్చదనం- పరిసరాల్లో పొలాలు సరేసరి.

మధ్యలో ఓ చూడముచ్చటయిన పెంకుటిల్లు.

ముందు పొడవాటి వసారా. దాటితే విశాలమైన హాలు. చివరన వంటిల్లు. పక్కన రెండు పడక గదులు.

అంతా కలిసి వెయ్యిచదరపుటడుగులు ఉంటుం దేమో. సౌకర్యాలు పుష్కలం. ఆడంబరం శూన్యం. అందం అపారం. ఆనందం అనంతం.

కిరణ్‌గారు ముచ్చటపడి కట్టించుకొన్నారట. తాటినిట్రాళ్లు, గూడ పెంకులు, ఆధునిక సదుపాయాలు. ఇంటి సామాగ్రి చాలావరకూ ఊళ్లోంచే సమకూర్చుకొన్నా రట. అంతా కలిసి 2010లో అయిదు లక్షలయిందట. కిరణ్ ఏడాదికి ఒకటి రెండుసార్లు వస్తారు. మిగిలిన మూడువందల ఏభైరోజులూ అది ప్రపంచపుటాస్థి! వారసత్వపు సంపద అనవచ్చునేమో!

అసూయ కలిగింది. ఆనందమూ కలిగింది. ఒక్కరోజైనా ఉండలేకపోతున్నానే అని విచారమూ కలిగింది. 'రసన' అన్నమాట కనిపెట్టిన శ్రీశ్రీ ఈ మూడు కలగటాలనూ అనుసంధానించి ఏవన్నా పదం సృష్టించగలిగితే బావుండును. బడుగు జీవులు కూడా పాతికా ముప్పై లక్షలు పెట్టి జనారణ్యాలలో గూళ్లు కొనుక్కొంటున్న రోజుల్లో- పచ్చని ప్రకృతి, చక్కని గాలి, ధారాళమైన వెలుతురు, అంతులేని ప్రశాంతం... వీటికి కావలసింది డబ్బులు కాదుగదా! అభిరుచి ఉండాలి. మనసుతో సాధించుకోవాలి.

అంతా కలిసి చలపతిగారు ఏర్పాటుచేసిన భోజనం ముగించాం. ఏం తిన్నాం అన్నది అస్సలు గుర్తులేదు కానీ, నలుగురితో కలిసి తిన్న ఆ భోజనం విందుభోజనంలాగా మనసును ఇంకా ఊరిస్తూనే ఉంది- ఈనాటికీ!

★ ★ ★

మా మరుసటి మజిలీ దేవదానం రాజుగారి యానాం.

కానీ కథలో మరో మలుపుంది!

'కోలంక' వెళదాం అన్నారు రాజుగారు. అంతా ఉత్సాహంగా 'వెళదాం, వెళదాం' అన్నారు.

కోలంక పల్లిపాలేనికి రెండు కిలోమీటర్లు. అక్కడ్నించి యానాం మరో మూడు నాలుగు.

కోలంకలో రాజుగారికి పొలాలున్నాయి. వాటి మధ్య తన 'డ్రీమ్ హౌస్' కట్టుకొన్నారాయన.

ఒంటిస్థంభం మేడ. రెండు అంతస్తులు. అంతా కలిసి ఒక్కో అంతస్తులో రెండు వందల చదరపుటడుగులు. పచ్చని ప్రకృతి మధ్య రాజహంసలా తెల్లని మేడ. మేడ మీదకు వెళితే చుట్టూ చూడ్డానికి రెండు కళ్లు చాలవు. లోపలేమో రాసుకోడానికీ, చదువుకోడానికీ చక్కని ఏర్పాట్లు. "మూడు కిలోమీటర్లలో ఇల్లూ ఇల్లాలూ పెట్టుకొని మళ్లా పొలాల మధ్య ఈ రెండు మూడు లక్షల ఇల్లు ఎందుకు, అని బంధువులూ, స్నేహితులూ వెనక్కి లాగారు. అయినా నా కోరిక ప్రకారం రిటైరైనపుడు వచ్చిన డబ్బుల సాయంతో కట్టుకొన్నా," అని ఆర్తితో వివరించారు దాట్లగారు. ఇలాంటి 'పిచ్చి' కోరికలు నాకూ పుష్కలం. కాబట్టి ఆయన తపన గ్రహించాను. పట్టుదలగా సాధించుకొన్నందుకు హర్షించాను. అక్కడో అరగంట... ఫోటోలు... మధ్యాన్నం మూడు దాటింది.

మా రంగస్థలం యానాంకు మారింది.

ఒకప్పటి ఫ్రెంచి కాలనీ. పాండిచ్చేరితో ఇప్పటికీ ముడిపడి ఉన్న కేంద్రపాలిత ప్రాంతం. భౌగోళికంగా మాత్రం ఆంధ్ర దేశపు నడిబొడ్డున, గోదావరీ తీరాన ఉంది. అంతా కలిసి ముప్పై చదరపు కిలోమీటర్లే. ముప్పై రెండు వేల జనాభా. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా ఓ ఏడేళ్లు ఫ్రెంచి పాలనలో ఉండి, తనదైన విడుదల పోరాటం జరుపుకొని, 1954లో విముక్తమైంది. పాలనాపరమైన కారణాల వల్ల 'సాంకేతికంగా' మాత్రమే 1963లో భారతదేశపు అంతర్భాగమయింది.

ఊళ్లో అడుగుపెట్టీపెట్టగానే సాంస్కృతిక విభిన్నత స్పష్టంగా తెలియవచ్చింది. ఏవిటీ ఆ విభిన్నతా! అంటే వివరించడం కష్టం. అందులోనూ రెండుగంటల పరామర్శ సాయంతో... తేడా మాత్రం సుస్పష్టం. రోడ్లు, ఇళ్లు, భవనాలు తీర్చిదిద్ది

నట్టున్నాయి. నిజం చెపితే నిష్ఠూరమేగానీ ఆ ప్రాంతం మిగిలిన ఆంధ్రప్రాంతంతో పోలిస్తే 'ఉన్నతంగా' ఉంది.

దాట్లగారి ఇల్లు ఓ సాహితీ చలివేంద్రం. "ఈ పరిసర ప్రాంతాలకు ఏ సాహితీకారుడు వచ్చినా వారికి మా ఇల్లే అతిథి గృహం," అని మురిపెంగా చెప్పుకొచ్చారు దాట్ల. అందుకు నిదర్శ నంగా హాల్లో ఎన్నో ఫోటోలు. ఆయనకు సరిజోడుగా అతిథులను దగ్గరి చుట్టాలన్నట్టు పలకరించి మాట్లాడే శ్రీమతి దాట్ల... గబగబా కబుర్లు... మర్యాదలు.

సూర్యాస్తమమయితే మా తదుపరి మజిలీ కోరింగ మడ అభయారణ్యంలో ప్రవేశం ఉండదట. అంచేత కాస్తంత హడావుడి. అయినా గోదారి ఒడ్డున సుందరంగా, కళాత్మకంగా యానాం వాసులు కట్టుకొన్న 'బీచ్‌రోడ్' చూడకుండా ఎలా వెళ్లగలం? వెళ్లాం.

అంతా కలిసి రెండు కిలోమీటర్ల గోదావరీ తీరపు ఆహ్లాదపు రహదారి. పక్కనే సముద్రాన్ని తలపించే ఒకటిన్నరా రెండు కిలోమీటర్లు వెడల్పున్న గోదావరి... (మరో అయిదారు కిలోమీటర్లు ముందుకు వెళితే సాగర సంగమమే) రోడ్డు మొదట్లో పడవల రేవు. రాజీవ్‌గాంధీ విగ్రహం. బ్రెజిల్‌లోని బృహత్తర రియో డిజెనెరోలో ఏసుక్రీస్తు విగ్రహం శైలిలో గోదావరిని అవలోకిస్తోన్న గంభీరపు క్రీస్తు విగ్రహం. ప్రపంచాన్ని తన కౌగిట్లోకి తీసుకోవాలనుకొంటున్నాడా అనిపించే చాచిన చేతులు... ఓ బృహత్తర శివలింగానికి అభిషేకం చేస్తోన్న భంగిమలో రెండు గజరాజాలున్న శిల్పమానిక. మధ్యలో ఓ యువతి శిల్పం (గ్రీకుదేవత డయానానా? ఏమో రాజుగారూ సందేహంగానే చెప్పారు!) ఆవిడ మీద 'అనామిక' అంటూ రాజుగారు రాసిన కవిత... అంతా కలిసి ఓ అరగంట!

అనామిక

★ ★ ★

మా ప్రయాణం చివరి ఘట్టం కోరింగ మడ అడవుల అభయారణ్యం.

యానాం-కాకినాడ మార్గంలో కాకినాడకు పన్నెండు కిలోమీటర్ల దూరాన ఉన్న ఈ మడ అడవులు కోరంగి గ్రామం దాటాక రహదారి వదిలి సముద్రం వేపుగా ఓ రెండు కిలోమీటర్లు కచ్చా రోడ్డున సాగితే అభయారణ్యపు ముఖద్వారం వస్తుంది. అక్కడ్నించి నడిచి మరో అర కిలోమీటరు వెళితే ఆ అడవి గర్భభాగం, మరబోట్ల రేవు, మడ అడవుల మీదుగా నాలుగయిదు అడుగుల ఎత్తున నిర్మించిన ఒక కిలోమీటరు పొడవునా విహారానికి అనుకూలమయిన చెక్కదారి.

ప్రకృతి ప్రకోపించినపుడు తీరప్రాంతాలను సముద్రుడి ఉగ్రరూపం నుంచి కాపాడడానికి ఆ ప్రకృతే ప్రసాదించిన అద్భుత రక్షణ కవచం ఈ మడ అడవులు. మన బొంబాయి క్రీక్స్‌లో విమాన మార్గంలో వెళుతోంటే కనిపిస్తాయి. అటు బెంగాల్ లోని 'సుందరవనాలు' ఈ మడ అడవులే. దక్షిణాన చిదంబరం పరిసరాల్లోని పిఛావరం మడ అడవులూ చూశాను నేను. కానీ మన ఇంటి వెనుకనే ఇంత చక్కని మడ అరణ్యం ఉందన్న స్పృహే లేక పోవడం- ఏం చెప్పనూ? సిగ్గే సిగ్గు!

కోరంగి ప్రాంతంలో 'ఇలాంటిదేదో ఉంద'ని చూచాయగా తెలుసుగాని అక్కడికి వెళితే ఆ అరణ్యం, ఆ సౌందర్యం, ఆ ఏర్పాట్లు- గొప్ప ఆశ్చర్యంలో ముంచెత్తాయి. అన్నట్టు మేం అయిదుగురం అక్కడికి చేరే సరికి కాకినాడ నుంచి నాకు తెలియని నా మిత్రులు మరో ముగ్గురు వచ్చి చేరారు. ఎల్ఐసి వక్కలంక రామకృష్ణ, లెక్చరర్ రామచంద్రారెడ్డి, పశువుల వైద్యులు సుధాకర్.

తుల్యభాగ అనుకుంటాను, అక్కడ ఓ నదీప్రవాహం ఉంది. మరబోటులో ఆ ప్రవాహంలో సాగి సముద్రం దిశలో వెళ్లే ఏర్పాటు ఉంది. ముందు అందరం ఆ పని చేశాం. నది, రెండువేపులా అడవి. నీటిపక్షులు, డ్యూటీ దిగిపోతోన్న సూరీడు, సమ హృదయులతో కేరింతలు, కబుర్లు- మధురస్మృతి. మరపురాని జ్ఞాపకం.

చెక్కమార్గం చూడగానే నాలోని ట్రెక్కర్‌కు పూనకం పూనింది. అందరూ తీరిగ్గా అడుగులు వేస్తోంటే నేను మాత్రం విడివడిపోయి, 'మళ్లా రాదు ఈ అవకాశం' అన్న బాణీలో పరుగులాంటి నడక. విభ్రమం, విస్మయం, ఆనందం. ఒకటికి రెండుసార్లు ఆ ఒకటిన్నర కిలోమీటర్ల మార్గాన్నీ అడుగులతో కొలిచానేగానీ తనవితీరదు గదా- తీరకూడదు! మళ్లా మళ్లా వెళ్లాలంటే తనివి తీరకపోవడమే క్షేమం. కాకినాడలో స్థిరనివాసం ఉండీ కోరంగి గురించి తెలియని వాళ్లకు దాని గురించి విప్పి చెప్పి నా స్నేహితులూ సన్నిహితులూ వెళ్లి చూసేలా చెయ్యాలని అక్కడికక్కడే కంకణం కట్టుకొన్నాను.

అలసిన శరీరాలూ, సంతోషంతో ఎగిసిపడే మనసులూ- అంతా తిరిగి కాకినాడ చేరేసరికి రాత్రి మొదలై గంట దాటేసింది. 'భలే మంచి రోజు...' అంటూ ఘంటసాల గుసగుసలు పోతున్నాడు. గువ్వలుగా ఎగిసిన గుండెలోని కోరికలు మాత్రం గూటిలోకి చేరం చేరం అంటున్నాయి.

మరి నా ఈ భ్రమణకాంక్షా విహంగం ఎప్పటికైనా నన్ను గూటికి చేరుస్తుందా! అనుమానమే!!

TANA MATRIMONIALS - FEBRUARY 2014

[[TMS F250] Telugu family seeks a US-born/raised professional groom for their 33 year old daughter. She is a US-born/raised physician in Pennsylvania and is 5'5", slim, smart, pretty, and friendly. Please contact us with details at tanaresponse2@gmail.com [0W060314]

[TMS F251] Both Physician Telugu parents seeking alliance for their slim, fair, 5'6" tall, US born Doctor bride, who will be finishing Internal Medicine Residency in June 2014 in California. We are seeking alliance from tall, US born, fair, handsome, Doctor Grooms preferably from California. Please reply to ramaprc@aol.com [0W080114]

[TMS F252] Looking for suitable grooms for our Physician daughters 36/5' and 33/5'4". Prefer Doctors, Lawyers and Dentists. Citizens only. Send bio-data with picture skorabathina@hotmail.com or call 727-937-1893 [0W061514]

[TMS F253] Family inviting alliance for their daughter: 27yr old Software Engineer, fair, Tall and good looking. Residing in US since 2007. Completed Masters in Computer Science from the University of Northern Illinois, Chicago. Currently working for a reputed company in Ohio. Looking for a Post Graduate Engineer/Doctor working in US. Correspondence: me.honey123me@rediffmail.com [0W070114]

[TMS F254] Andhra Brahmin, 26yrs, 5'6", grew up all around the world, graduated with honors from a prestigious university in US with a Bachelors in Industrial Engineering, and with JD cum laude from a prestigious university in US, licensed to practice in the state of NY, but she would consider taking another state's bar exam for the right match. She finished a year-long internship at the DC Superior Court. Interested in tall Brahmin grooms, 27-33, successful professionals (Med, Eng, Law or Finance. Contact lakskota@hotmail.com [0W071514]

[TMS F255] Telugu Kamma parents invite alliance for daughter, 28yrs, born, raised and educated in US, finishing Internal Medicine residency shortly, from parents of US born, raised and educated, preferably Physician between 28 and 32 yrs. Please contact svmcmd@gmail.com[0W071514]

[TMS F256] Seeking alliance for sister aged 39 years, working in Post-doctoral position in Stanford University. Never married. From professionals preferably working/settled in the US. Please contact ms_rekha@hotmail.com [0W0714]

[TMS F257] Kamma parents invite alliance for their slim, fair, attractive, athletic and Telugu speaking daughter, 25 yrs, 5'4", US born, raised and educated. Completed undergrad at one of the nation's best business schools and currently working for a reputed company in PA in Finance & IT. Planning to do MBA. Seeking suitable grooms from professionals working in US or Canada. Caste no bar. Contact phone# 949-237-2743 or email [1W081514]

[TMS F258] Parents invite alliance for their daughter, 23 yrs, 5'6", Telugu speaking, US born, raised and educated. Working towards her Master's in education. Currently in the DC area, originally from NJ. Seeking Kamma grooms raised in US between 25-28 years age, Telugu speaking/understanding teachdcnj@gmail.com [1W090114]

[TMS F259] Telugu Kamma parents invite alliance for their daughter, 5'3", 27 yrs., fair and good looking, born, raised and educated in US. Completed Masters at one of the top universities and currently working in NYC in Finance. Seeking alliance from a US born, raised and educated between 27 & 30 yrs. Caste no bar. Please send e-mail to pellilb@yahoo.com[1W091514]

[TMS M605] Well-settled Kamma Physician parents invite alliance for their 28 yrs old son, 5'11", fair, doing 2nd year Internal Medicine Residency. Born and raised in USA. Seeking USA raised Physician, fair 23 to 27 yrs. Caste no bar. Contact with info at nannapanenim@yahoo.com [0W033014]

[TMS M606] Telugu Naidu parents seek match for US Citizen, Doctor, 41/6'2" outgoing. Send Bio and photo. Contact 716-479-1865 or search4346@hotmail.com [0W070114]

[TMS M607] Brother is seeking alliance for his brother, 30yr old, graduated from IIT and pursued Masters from one of the top universities in US. He currently works as a vice president in Investment Banking at a prestigious financial company in New York. Looking for a smart, educated girl. Please send bio-data and pictures to hreddy9@outlook.com [1W090114]

[TMS M608] Telugu US Physician invite alliance for his 33yr old nephew, naturalized U.S. Citizen, well settled, IIT Madras and Columbia University, NY graduate working at an investment bank in New York, seeking professional, well-educated girl preferably in New York area. Cast is no bar. Contact jmailinani@gmail.com[2W090114]

To Advertise in the

MATRIMONIALS SECTION

on the TANA Website

Rates:

$100 for placement of a 500 character (including spaces) advertisement for 6 months on the web site; $50 renewal for the same period. There would be an additional charge of $1 for each additional word. We reserve the right to refuse the ad or make changes to suit the web site style. Please provide your name, mailing address and/or phone # for our communication. This information will be kept confidential. TANA will assign a TMS # to each advertisement. Confidentiality guaranteed.

To place the Advertisement:

Mail your advertisement along with a check (payable to **TANA**) to the following address:
TANA Patrika Matrimonials; P.O.Box # 627, Hines, IL 60141
Or (faster method)
Pay online through the link : www.tana.org/donate . Choose Patrika Matrimonial from the drop down menu. Please give the matrimonial ad you want us to post in Comments section or email to: Pellipandiri@tana.org

If you have any questions, please contact the Chairman of the TANA Matrimonials Committee:
Jagadish Kanuru, **Phone# 630-212-7792; Email: pellipandiri@tana.org**

Please note that TANA Patrika will not be sent to all advertisers automatically. It will be mailed to our members only. Please become a life member at www.tana.org/signup to receive TANA Patrika regularly.

TANA PATRIKA ADVERTISEMENT TARIFFS

	Single Insert	6 Months	1 Year	2 Years
Back Cover	N/A	N/A	N/A	N/A
Inside Front cover	N/A	N/A	N/A	N/A
Inside Back cover	750	2000	2500	3500
Single Page - Color	500	1500	1800	2500
1/2 Page color	300	900	1300	1600

Reach more than 12,000 Telugu families!
Advertise in TANA Patrika!

Welcome to New Life Members

The new members joined TANA between September 1, 2013 and February 28, 2014 are listed below. (The list is sorted by the last name)

Vijayakumar & Sridevi Akella	Bellevue, WA
Murthy & Vardhani Akkina	Morrisville, NC
Basavaiah & Nava Mani Alla	Mclean, VA
Prashant & Swaroopa Anand	Saint Peters, MO
Subba Rao & Hema Devi Arumilli	Edison, NJ
Rajesh Atluri	Plano, TX
Sudheer & Chaitanya Bachu	Farmington Hills, MI
Srinivas & Hima Bindu Bikki	Novi, MI
Srinivas & Rama Devi Bolla	Grand Rapids, MI
Jithendra & Usharani Bondada	Canton, MI
Chandra Sekhar & Indupriya Bontu	Austin, TX
Sreekanth Boppana	State College, PA
Sreedhar & Soujanya Chadalawada	Upper Chichester, PA
Ravi & Ajitha Challagondla	Plano, TX
Vamsi & Sumathi Chintapalli	Middletown, CT
Vishal & Srinija Chitturi	East Boston, MA
Jaya & Sridevi Donepudi	Ballwin, MO
Chandini & Prabhakar Duvvuri	Schaumburg, IL
Sriharsha & Sujatha Garikapati	Lincolnshire, IL
Vamsi Gummalla	Phoenix, AZ
Madhava Kumar Jaladi	Austin, TX
Ratna Kishore & Prashanthi Jetti	Waltham, MA
Ajay & Jyothi Kambhampati	Iselin, NJ
Shiva Anantha Mullapudi & Raghuveer Kamineni	Los Angeles, CA
Chandrasekhar & Sudha Kanagala	East Hampton, CT
Anjaneyulu & Manjula Kanaparthy	Jacksonville, FL
Pattabhi & Vijaya Kumari Kantamneni	Concord, NC
Venkatarao & Syamaladevi Kata	Greenville, SC
Ravi & Sudha Kavutarapu	Ellington, CT
Rajesh & Nalini Kesineni	Orlando, FL
Gokhul Kilaru	Rockville, MD
Venkata Naga Murali & Sukanya Konatam	Irving, TX
Venkata Subba Rao & Radhika Kota	Trumbull, CT
Kiran & Kavitha Kothapalli	Devon, PA
Kiran & Anuradha Koti	Washington, MO
Vishnu & Satya Manchikalapatii	Austin, TX
Srinivas & Sahitya Mandipudi	Piscataway, NJ
Suresh & Haritha Mittapalli	Jacksonville, FL
Ravindranath & Asha Moturi	Chalrotte, NC
NRC & Divya Naidu	Edison, NJ
Nirup & Sridevi Nakka	Canton, MI
Nagaraju & Suneetha Nalajula	North Arlington, NJ
Murthy & Meena Nannapaneni	West Bloomfield, MI
Pamulapati & Rupa Narendra	Harrisburg, PA
Innaiah & Komala Narisetti	Brookeville, MD

Surendra & Bobba Nimmagadda	Twinsburg, OH
Sai Krishna Nutalapati	Dublin, CA
Srinivasa & Vasantha Nuthalapati	Cypress, TX
Srinivas & Lalitha Oruganti	Edison, NJ
Leela Prasad Pamidimukkala	Ann Arbor, MI
Kiran Reddy Parvathala	Hicksville, NY
Ramesh & Sridevi Peddeti	Commerce Township, MI
Radha Krishna & Radhika Polavarapu	Iselin, NJ
Anil & Swaroopa Potluri	Nashua, NH
Chandra & Jaya Potluri	O'Fallon, MO
Rao & Nalini Prabhala	Needham, MA
Venkata & Anuradha Puttagunta	Suwanee, GA
Krishna & Aparna Pyneni	Farmington, CT
Praveen & Aswani Ravela	Suwanee, GA
Hari & Vijaya Regandla	Batavia, OH
Padmaja Naidu & Babu Satram	Norwalk, CT
Konasani & Aruna Sekharbabu	Mount Prospect, IL
Sasikanth& Monalisa Sunkara	Charlotte, NC
Chandrashekhar & Veena Talla	Tampa, FL
Ram & Rajani Talluri	Springfield, IL
Madhavi Tellakula	Santa Clara, CA
Satish & Naga Rani Tummala	North Wales, PA
Bhanu & Tejaswi Uppalapati	Jacksonville, FL
Lakshmana & Vijayasree Vallabhaneni	Hackensack, NJ
Ramesh & Vandana Vedula	Jacksonville, FL
Sreenivas & Sugnanasri Veerapaneni	San Ramon, CA
Rajesh Vege	Herndon, VA
Veeraiah & Sailaja Vege	Alpharetta, GA
Hema Vema	Plano, TX
Mallikarjuna & Haripriya Vemana	Concord, NC
Ram & Shyamala Vinjam	Montgomery Village, MD
Naga & Sirisha Yalamanchili	Newington, CT
Raghu & Shanthi Yeddulapalli	Bethlehem, PA
Venkata Rao Yeramati	Mount Sinai, NY
Bobby Yerra	King Of Prussia, PA

Join TANA as a Life Member Today

- Please join the most active Telugu expatriate organization
- Stay Connected to the Telugu Language and Culture!
- Join us in the Wonderful Service to Telugus worldwide!

You can become a Life Member with a one-time dues payment of only $125.

You can join on-line at https://www.tana.org/controls/signup.aspx
Or you can use the membership form in this issue and mail it to
Madhu Tata, Treasurer, 103 Brickstone Dr NW, Atlanta, GA 30339

తానా జీవిత సభ్యులుగా చేరండి! తెలుగుభాష, సంస్కృతులకు చేరువగా ఉండండి!
ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి చేస్తున్న సేవలో భాగస్వాములు కండి!
తానా జీవిత సభ్యత్వానికి ఒక్కసారి 125 డాలర్లు కడితే చాలు!

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

TANA DONATION FORM

As you are considering making your year-end charitable contributions, please think about the various TANA Projects. Contributions to TANA are tax deductible. Tax ID: 36-3060732.

(Donations of more than $5,000 in a calendar year will confer a Life-time status as a Donor Life Member)

Two ways to donate

1) to donate on-line using a credit card, please go to www. tana.org/donate

2) use this form to send your donation by mail.

Name (First, Last): ______________________________

Address: ______________________________

Email Address: ____________________ Phone: ____________________

I would like to sponsor the following:

- Team Square: US$__________
- TANA Patrika: US$__________
- TANA Publications: US$__________
- TANA Global Science Fair: US$__________
- TANA Backpacks: US$__________
- Telugu courses at Universities: US$__________
- Telugu On-line Projects: US$__________
- Other (Specify) ____________________: US$__________

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ______________________________

CV Code: ______________

Please mail it to:

Mr. Madhu Tata
Treasurer, TANA
2655 Cobb Parkway SE
Atlanta, GA 30339

For any questions or comments, please send an email to president@tana.org

THE BEST OF BHIMAS' FLAVORS
NOW IN EVERY HOME.
Thirupathi
BHIMAS®
MASALA
RED CHILLI POWDER
GULAB JAMUN MIX
RAVA DOSA MIX
RAVA KESARI MIX
BAJJI BONDA MIX
RASAM POWDER
Bring home the traditional flavour of Bhimas
Bhimas' has never failed to tickle the palate of its patrons with its distinct sambar, rasam, idli chilli and dhal powders. Legend has it that a trip to the temple town of Tirupati isn't complete until a meal at Bhimas Hotel is done with. Let these legendary flavours be a part of your home menu. Bhimas and none other.
THIRUPATHI
BHIMAS
Thirupathi Bhimas Spice & Foods Pvt Ltd, India.
For Trade Inquiries Please Contact: Sourish International Foods LLC.
Contact Person: GEETHANJALI DEVI
Ph: # 201 820 4198 | e-mail: githa_d@yahoo.com

TANA Patrika
C/O Mohan Nannapaneni
5 Glenwood Road
Southborough, MA 01772

MOVERS.Com
For All Your Moving Needs